మీడియాకు సంబంధించిన అన్ని విషయాల కోసం 9246213493
సహాయ
మీడియా సర్వీసు రి.
3-7-255,మన్సూరాబాద్,ఎల్బీనగర్,హైదరాబాద్-68

www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

అనుక్షణం
# నవభూమి
ANUKSHANAM
NAVABHOOMI TELUGU DAILY
నవతరం తెలుగు దినపత్రిక




Published from Hyderabad and Vijayawada
ఎడిటర్ : అజీద్
హైదరాబాద్ | 07 సోమవారం | అక్టోబర్ 2024 | పేజీలు 8-12 | వెల: రూ.6 | సంపుటి:3 సంచిక: 21
Navabhoomi daily fallows..

# కొలువుల పండుగ



- హైదరాబాద్ శిల్పకళా వేదికలో 'కొలువుల పండుగ'
- ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికైన 1,635 మందికి
- సీఎం రేవంత్ నియామక పత్రాలు అందజేత
- 9న 11,063 టీచర్ల ఉద్యోగ నియామక పత్రాలు అందిస్తాం
- తెలంగాణ పునర్నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలి
- మురికి కూపమైన మూసీని ప్రక్షాళన చేస్తాం: సీఎం

2

**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** గత ప్రభుత్వం ఉద్యోగాల భర్తీని సంవత్సరాల కొద్దీ సాగదీసిందని, నోటిఫికేషన్ల దశలోనే కొన్నేళ్ల పాటు ఉంచారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ శిల్పకళా వేదికలో ఏర్పాటు చేసిన 'కొలువుల పండుగ' కార్యక్రమంలో సీఎం పాల్గొని ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికైన 1,635 మందికి నియామక పత్రాలు అందజేశారు. వివిధశాఖల్లో ఉద్యోగాలు పొందిన వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ పునర్నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. "ఇంజనీర్ల కృషి గొప్పతనం ఈ సమాజానికి చాలా అవసరం. 360 కి.మీ రీజినల్ రింగ్ రోడ్డు, రేడియల్ రోడ్స్ మీ చేతుల మీదుగా నిర్మాణం కాబోతున్నాయి. ఎయిర్‌పోర్టుకు కూతవేటు దూరంలో ఫ్యూచర్ సిటీ, ఫార్మాసిటీ నిర్మాణం కాబోతున్నాయి. 55 కి.మీ మూసీ రివర్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు పూర్తి చేసి దేశానికి ఆదర్శంగా నిలబెడతాం.
మార్పు రావాలి, కాంగ్రెస్ గెలవాలన్న ఆలోచనతో ఆనాడు నేను చేపట్టిన 'విద్యార్థి నిరుద్యోగ జంగ్ సైరన్'కు మీరంతా మద్దతిచ్చారు. కేసీఆర్, ఆయన కుటుంబంలోని వారి ఉద్యోగాలు పోతేనే పేదలకు ఉద్యోగాలు

# ధనిక రాష్ట్రం మహారాష్ట్ర

- భారతదేశంలోని సంపన్న రాష్ట్రాల జాబితా విడుదల
- 2023-24లో స్థూల రాష్ట్ర దేశీయ ఉత్పత్తి,
- తలసరి స్థూల దేశీయోత్పత్తి ఆధారంగా జాబితా
- తర్వాతి స్థానాల్లో తమిళనాడు,కర్నాటక,గుజరాత్
- 8,9 స్థానాల్లో తెలంగాణ,ఏపీ రాష్ట్రాలు

2



**అమరావతి-నవభూమిబ్యూరో:** మన తెలుగు రాష్ట్రాలు ఏ స్థానంలో..? భారతదేశంలోని సంపన్న రాష్ట్రాల జాబితా విడుదలైంది. దేశంలో పది సంపన్న రాష్ట్రాల జాబితాను రిలీజ్ చేశారు. భారతదేశంలోని సంపన్న రాష్ట్రాల జాబితా విడుదలైంది. దేశంలో పది సంపన్న రాష్ట్రాల జాబితాను రిలీజ్ చేశారు. 2023-24లో స్థూల రాష్ట్ర దేశీయ ఉత్పత్తి, తలసరి స్థూల దేశీయోత్పత్తి ఆధారంగా ఈ జాబితాను రూపొందించారు. అందులో మహారాష్ట్ర మొదటి స్థానం కైవసం చేసుకుంది. తరువాతి స్థానాల్లో ఏయే రాష్ట్రాలు నిలిచాయి..? మన తెలుగు రాష్ట్రాలు ఏ స్థానాల్లో ఉన్నాయో..? ఒకసారి తెలుసుకుందాం. ప్రపంచంలోనే భారత ఆర్థిక వ్యవస్థ ఐదో స్థానంలో నిలిచింది. ఇందులో భాగంగా దేశంలోనూ అత్యధిక రిచెస్ట్ రాష్ట్రాలనూ ఎంపిక చేసింది. దేశంలో 28 రాష్ట్రాలుండగా.. 8 కేంద్ర పాలిత ప్రాంతాలు ఉన్నాయి. ధనిక రాష్ట్రాల్లో మహారాష్ట్ర (రూ.42.67 లక్షల కోట్లతో) మొదటి స్థానంలో నిలిచింది. ఏపీ బిజినెస్‌లోకి సాఫ్ట్ వేర్లు రెండో స్థానంలో తమిళనాడు (రూ.31.55 లక్షల కోట్లతో), మూడో స్థానంలో కర్ణాటక (రూ.28.09లక్షల కోట్లతో), నాలుగో స్థానంలో గుజరాత్ (రూ.27.09 లక్షల కోట్లతో), ఐదవ స్థానంలో

# ఢిల్లీకి సీఎం రేవంత్



- ఉగ్రవాద నియంత్రణ సదస్సులో పాల్గొననున్న ముఖ్యమంత్రి
- వరద, ఇతర సాయాలపై కేంద్ర మంత్రులను కలిసే అవకాశం

**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** ఉగ్రవాద నియంత్రణ అంశంపై కేంద్ర హోం శాఖ ఆధ్వర్యంలో సోమవారం జరిగే సదస్సులో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి న్యూ ఢిల్లీ వెళ్లారు. ఆదివారం సాయంత్రమే ఆయన దేశ రాజధాని చేరుకున్నారు. సీఎంతోపాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, హోం శాఖ ఉన్నతాధికారులు ఈ సదస్సులో పాల్గొంటారు. ఈ సదస్సు అనంతరం ముఖ్యమంత్రి పలువురు కేంద్ర మంత్రులను కలిసే అవకాశం ఉంది. భారీ వర్షాలు, వరదలు వల్ల రాష్ట్రంలో జరిగిన నష్టానికి అదనపు సాయం కోరడంతోపాటు, రాష్ట్రానికి సంబంధించిన వివిధ అంశాలపై కేంద్ర మంత్రులతో చర్చిస్తారు.కేంద్ర మంత్రుల అపాయింట్‌మెంట్ దొరికితే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, వివిధ శాఖల మంత్రులు కూడా సోమవారం ఢిల్లీ వెళతారని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. కేంద్ర మంత్రులు తమను కలిసేందుకు సమయం ఇవ్వకపోతే సీఎం రేవంత్ సోమవారం రాత్రే రాష్ట్రానికి తిరుగు ప్రయాణమవుతారు. కాగా, హరియాణా, జమ్మూకశ్మీర్ ఎన్నికల ఎగ్జిట్‌పోల్స్ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా వెల్లడైన నేపథ్యంలో.. పార్టీ పెద్దలను కలిసి సీఎం రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు చెబుతారని సమాచారం. అలాగే, మంత్రివర్గ విస్తరణ, నామినేటెడ్ పోస్టుల భర్తీ, హైడ్రా కార్యకలాపాలు, మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యల దుమారం తదితర అంశాలపై కూడా పార్టీ పెద్దలతో సీఎం చర్చించే అవకాశముంది.



## భారత్‌కు ముయిజ్జు

- 5 రోజుల పర్యటన..
- నేడు ప్రధానితో సమావేశం

**న్యూఢిల్లీ-నవభూమి:** మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు ద్వైపాక్షిక చర్చల కోసం తొలిసారి భారత్‌లోకి అడుగుపెట్టారు. సుమారు 12 మంది మంత్రులు, సీనియర్ అధికారులతో ఆదివారం న్యూఢిల్లీ చేరుకున్న ముయిజ్జును కేంద్ర విదేశీ -మిగతా 2లో

# మెరీనా బీచ్‌లో తొక్కిసలాట

- మెరీనా బీచ్‌లో ఎయిర్‌షోకు వేలాది హాజరు
- షో ముగిసిన తర్వాత ఇళ్లకు వెళ్తున్న సమయంలో తొక్కిసలాట
- డీహైడ్రేషన్ కారణంగా సొమ్మసిల్లిన 290 మంది
- వడదెబ్బతో సొమ్మసిల్లి పడిపోయిన 80 మందిని ఆసుపత్రికి
- తొక్కిసలాటలో వందలాది మంది ఊపిరాడక 5గురు మృతి

2



**చెన్నై-నవభూమిబ్యూరో:** తమిళనాడు చెన్నై ఎయిర్ షోలో విషాదం చోటు చేసుకుంది. ఆదివారం మెరీనా బీచ్‌లో ఎయిర్ షో అనంతరం తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో ఐదుగురు మృతి చెందగా.. పలువురికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఎయిర్ షో ముగిసిన తర్వాత జనాలు తిరిగి వెళ్తున్న సమయంలో రైల్వే స్టేషన్‌లోనూ తొక్కిసలాట జరిగింది.
డీహైడ్రేషన్ కారణంగా సొమ్మసిల్లి 290 మంది పడిపోవటంతో ఆస్పత్రిలో చేర్పించారు. వడదెబ్బతో సొమ్మసిల్లి పడిపోయిన 80 మందిని ఆసుపత్రి తరలించారు
ఎయిర్ షో చూసేందుకు లక్షాలాది మంది జనాలు తరలివచ్చారు. దీంతో ముందు జాగ్రత్తలు తీసుకోవటంలో పోలీసులు వైఫల్యం చెందారు. జనం భారీగా రావటంతో పోలీసులు చేతులెత్తేశారు. తొక్కిసలాటలో వందలాది మంది ఊపిరాడక సొమ్మసిల్లి పడిపోయారు.

# సీఎం ఢిల్లీ పర్యటన ఖరారు

- ప్రధానితో భేటీ కానున్న చంద్రబాబు



**అమరావతి-నవభూమిబ్యూరో:** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీలో రెండు రోజులపాటు పర్యటించనున్నారు. సోమవారం మధ్యాహ్నం ఢిల్లీ చేరుకొని, సాయంత్రం 4.30 గంటలకు ప్రధాని మోదీతో భేటీ కానున్నారుఅనంతరం రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో సమావేశమవుతారు. కేంద్ర మంత్రులు అమిత్ షా, గడ్కరీ, నిర్మలా సీతారామన్‌తో మంగళవారం భేటీ కానున్నారు.బుడమేరు వరదలపై కేంద్రానికి నివేదిక ఇచ్చిన తర్వాత చంద్రబాబు.. ప్రధానిని కలవడం ఇదే తొలిసారి. రైల్వే జోన్, సెయిల్‌లో విశాఖ ఉక్కు విలీనం, వరద నిధులపై చర్చించే అవకాశముంది. ప్రపంచ బ్యాంకు నుంచి అమరావతి నిర్మాణానికి నిధుల్లో ఆటంకం లేకుండా చూడాలని చంద్రబాబు కోరనున్నట్టు సమాచారం.

## డ్వాక్రా సంఘాల మహిళలకు
# అద్భుత స్కీమ్

- ఏపీ ప్రభుత్వం సూపర్ ప్లాన్..



**అమరావతి-నవభూమిబ్యూరో:** ఏపీలోని మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే మరో గుడ్ న్యూస్ వినిపించనుంది. డ్వాక్రా సంఘాల్లో ఉండే మహిళలకు లాభాన్ని చేకూర్చేలా ఓ కొత్త పథకాన్ని అమలు చేసే ఆలోచన చేస్తోంది.దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం ప్రారంభిస్తామని టీడీపీ కూటమి ప్రభుత్వం ఇప్పటికే మహిళలకు సూపర్ న్యూస్ చెప్పింది. ఇక త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆడబిడ్డ నిధి వంటి పథకాలను సైతం అమలు చేసేందుకు ప్రయత్నాలు మొదలెట్టింది. అయితే వీటికంటే ముందే కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఓ పథకాన్ని రాష్ట్రంలోని డ్వాక్రా సంఘాలకు అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటికే డ్వాక్రా సంఘాల్లోని 2లో

## అరికెపూడి గాంధీకి
# పువ్వాడతో చెక్?




ఫైల్

- శేరిలింగంపల్లిలో బీఆర్ఎస్ కొత్త డ్రామా
- అరికపూడి గాంధీకి చెక్‌పెట్టే వ్యూహం
- ఆంధ్ర సెటిలర్స్,సామాజిక వర్గ ఓట్లు
- ఆకర్షించేందుకే పువ్వాడను రంగంలోకి
- పార్టీ నిర్ణయానికి పువ్వాడ అజయ్ సిద్ధమే

**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** తెలంగాణ రాజకీయాలు ఆసక్తికరంగా మారు తున్నాయి. బీఆర్ఎస్ నుంచి గెలిచిన పలువురు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. వారి పైన అనర్హత వేటు వేయాలని గులాబీ పార్టీ నేతలు కోర్టును ఆశ్రయించారు.
ఇప్పటికే కోర్టు దీని పైన ఆదేశాలు ఇచ్చింది. అదే సమయంలో పార్టీ వీడిన వారి నియోజకవర్గాల్లో కొత్త నాయకత్వం సిద్ధం చేసేందుకు కేసీఆర్ సిద్ధమయ్యారు. అందులో భాగంగా అరికెపూడి గాంధీ నియోజకవర్గం లో పాగా వేసేందుకు బీఆర్ఎస్ మాజీ మంత్రి ప్రయత్నాలు ప్రారంభించారు.

**మారుతున్న లెక్కలు**

బీఆర్ఎస్ నుంచి గెలిచిన అరికెపూడి గాంధీ తాజాగా కాంగ్రెస్‌కు దగ్గరయ్యారు. కొద్ది రోజుల క్రితం కౌశిక్ రెడ్డి ఇంటి పైన దాడి వ్యవహారంలో రాష్ట్ర వ్యాప్తంగా చర్చకు కారణమయ్యారు. శేరిలింగంపల్లిలో సమీకరణాలు గాంధీకి ఎన్నికల్లో కలిసి వచ్చాయి. రాష్ట్రంలో అధికారం కోల్పోయిన బీఆర్ఎస్ గ్రేటర్‌లో మాత్రం పట్టు నిలబెట్టుకుంది. ఇక..గ్రేటర్‌లో తమకు ఉన్న బలం కొనసాగేలా బీఆర్ఎస్ కొత్త

# వాలంటీర్లకు గుడ్ న్యూస్..!

- వాలంటీర్లకు ఉద్యోగాల్లో కొనసాగింపు
- గౌరవవేతనం పెంచే అవకాశం
- టెక్నికల్ స్కిల్స్ అందించే దిశగా ప్రభుత్వం అడుగులు

2



**అమరావతి-నవభూమిబ్యూరో:** ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి నాలుగు నెలల్లోనే పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ప్రజా సంక్షేమం దిశగా అడుగులు వేస్తూ, ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలుచేస్తోంది.
తాజాగా ఎన్నికల సమయంలో ఇచ్చిన మరో వాగ్ధానాన్ని అమలు చేయడానికి ప్రణాళికలు రచిస్తోంది. ఈ నెల 10వ తేదీన ఏపీ కేబినెట్ సమావేశం కానుంది. ఈ మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. అందులో భాగంగా కూటమి సర్కార్ ఎన్నికల సమయంలో గత ప్రభుత్వం తీసుకువచ్చిన వాలంటీర్లకు కీలక హామీ ఇచ్చింది. వారికి గౌరవ వేతనం పెంచడమే కాకుండా వారిని విధుల్లో కొనసాగిస్తామని, ఎవ్వరూ రాజీనామా చేయవద్దని హామీ ఇచ్చింది. అయితే కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి నాలుగు నెలలు గడుస్తున్నా సరే వారికి జీతాలు పెరగలేదు. వారికి అందిచాల్సిన వేతనాలు కూడా అందలేదు.
సీఎం చంద్రబాబు ముందు ఎన్నిసార్లు వాలంటీర్ల ప్రస్తావన వచ్చినప్పటికీ వారికి త్వరలోనే మంచి అవకాశాలు కల్పిస్తామని చెప్తూ వస్తున్నారు. గత వైసీపీ సర్కార్ వాలంటీర్ల సాయంతోనే అన్ని పథకాలను ప్రజలకు చేరవేసేది. అయితే కూటమి ప్రభుత్వం

# కేసీఆర్ కనబడటం లేదు




**మాజీ సీఎం కేసీఆర్ కనిపించడం లేదంటూ గజ్వేల్ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు**
**కార్యకర్తలతో టీపీసీసీ అధికార ప్రతినిధి శ్రీకాంతారావు ఫిర్యాదు**

**సిద్దిపేట-నవభూమిప్రతినిధి:** మాజీ సీఎం కేసీఆర్ కనిపించడం లేదని, ఆయన ఎక్కడున్నారో వెతకాలంటూ టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంతారావు కార్యకర్తలతో కలిసి సిద్దిపేట జిల్లా గజ్వేల్ పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు.
ఈ సందర్భంగా శ్రీకాంతారావు మాట్లాడుతూ ప్రస్తుత గజ్వేల్ ఎమ్మెల్యే, పదేండ్లు సీఎంగా పని చేసిన కేసీఆర్.. కనిపించకపోవడం నియోజకవర్గ ప్రజలను ఆందోళన పరుస్తుంది. ఆయన గజ్వేల్ ఎమ్మెల్యేగా ప్రజలకు సేవలు అందించాలన్నారు. ప్రతిపక్ష నాయకుడిగా అసెంబ్లీలో జరిగే చర్చల్లో పాల్గొని సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. పోలీసులు పది రోజుల్లో కేసీఆర్ ఆచూకీ తెలపకపోతే.. తామే ఆయన కోసం గాలింపు చర్యలు చేపడతామని ఆయన తెలిపారు.


# డ్రగ్స్ కలకలం..?

**రూ. 1800 కోట్ల మాదకద్రవ్యాల స్వాధీనం..!**
**భోపాల్ సమీపంలో ఓ ఫ్యాక్టరీలో లభ్యం**
**ఇద్దరు నిందితుల అరెస్టు**



**భోపాల్-నవభూమిబ్యూరో:** మధ్యప్రదేశ్‌లో భారీగా డ్రగ్స్ పట్టివేత కలకలం సృష్టించింది. రాజధాని నగరం భోపాల్ సమీపంలోని ఓ ఫ్యాక్టరీలో రూ.1,800 కోట్లకుపైగా విలువైన మాదకద్రవ్యాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు.
ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. ఈ విషయాన్ని గుజరాత్ హోంశాఖ సహాయక మంత్రి హర్ష సంఘవి వెల్లడించారు. భోపాల్ సమీపంలోని ఓ ఫ్యాక్టరీలో మాదకద్రవ్యాలు తయారు చేస్తున్నట్లు అధికారులకు సమాచారం అందింది. దీంతో గుజరాత్ ఏటీఎస్, ఢిల్లీకి చెందిన ఎన్‌సీబీ సంయుక్తంగా ప్రత్యేక ఆపరేషన్‌ను నిర్వహించాయి. ఎండీ డ్రగ్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ దాదాపు రూ.1,800 కోట్లకు పైగా ఉంటుందని తెలుస్తోంది. ఫ్యాక్టరీలో మరింత ముడి సరకును స్వాధీనం చేసుకున్నారు.
దీంతో పాటు ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు సహాయక మంత్రి హర్ష సంఘవి 'ఎక్స్' (ట్విటర్) వేదికగా వెల్లడించారు. "ఏటీఎస్, ఎన్‌సీబీ సంయుక్తంగా చేపట్టిన ఈ ఆపరేషన్ విజయవంతమైంది. ఆరోగ్యకర సమాజం కోసం అధికారులు ఎంతో శ్రమిస్తున్నారు. భారత్‌ను సురక్షితంగా ఉంచేందుకు నిర్విరామంగా శ్రమిస్తాం" అని పేర్కొన్నారు.

# విజయదశమి నుంచే మద్యం అమ్మకాలు



2

**అమరావతి-నవభూమిబ్యూరో:** చాలా కాలంగా ఏపీలోని మందుబాబులు ఎదురుచూస్తున్న మంచిరోజులు దగ్గరపడ్డాయి. ఈ క్రమంలో కొత్త లిక్కర్ పాలసీకి సంబంధించి సీఎం చంద్రబాబు ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చేందుకు దరఖాస్తులను ఆహ్వానించింది.వీటికి ఇప్పటికే మంచి స్పందన లభిస్తోందని తెలుస్తోంది. ఇది ప్రభుత్వానికి సైతం అదనపు ఆదాయాన్ని తెచ్చిపెట్టనుంది.
అయితే ఇక్కడ లిక్కర్ ప్రియులకు శుభవార్త ఏమిటంటే కొత్త పాలసీ కింద షాపులు అక్టోబర్ 11న ఎక్సైజ్ శాఖ షాపుల కేటాయింపులను పూర్తి చేయనుంది. దీంతో చంద్రబాబు సర్కార్ ప్రకటించిన విధంగా రూ.99కే లిక్కర్ అందుబాటులోకి రానుంది. దీంతో మద్యం ప్రియులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. విదయదశమి అంటే అక్టోబర్ 12న కొత్త మద్యం దుకాణాలు తెరచుకోనున్నాయి. దీంతో కొత్తగా ఏపీలో 3736 రిటైల్ మద్యం షాపులు తెరచుకోనున్నాయి. అలాగే ఇది రాష్ట్ర ఖజానాకు దాదాపు రూ.5,500 కోట్ల ఆదాయాన్ని తెచ్చిపెట్టనుందని తెలుస్తోంది. దీంతో గతంలో ప్రభుత్వమే నిర్వహించిన మద్యం వ్యాపారం తాజాగా ప్రైవేటు వ్యక్తుల చేతికి తిరిగి వెళ్లిపోనుంది.
గతంలో తెలంగాణలో మాదిరిగానే ఆశావహులు తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు ఏపీలో ముందుకు సాగుతున్నారు. ఈ క్రమంలో వస్తున్న దరఖాస్తులను చూస్తే అవాక్

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
2 | హైదరాబాద్ | సోమవారం | 07 । అక్టోబర్ । 2024

# హైదరాబాదీలకు శుభవార్త.. మళ్లీ ఓటీఎస్

**హైదరాబాద్-నవభూమి:** తాగునీటి బకాయిలు చెల్లింపునకు వాటర్ బోర్డు చక్కటి అవకాశం కల్పించింది. దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న బకాయిలపై విధించిన ఆలస్య రుసుము, వడ్డీని మాఫీ చేస్తూ వన్టైం సెటిల్మెంట్ స్కీమ్ (ఓటీ ఎస్)ను ప్రకటించింది. బకాయిలు పూర్తిగా చెల్లిస్తేనే ఈ పథకం వర్తిస్తుందని స్పష్టం చేసింది. ఈ మేరకు పురపాలకశాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్ ఉత్తర్వులు జారీచేశారు. దసరా పురస్కరించుకొని ఈ పథకాన్ని అందుబాటులోకి తీసుకురాగా... ఈనెల 1 నుంచి 31 వరకు అమల్లో ఉంటుందని పేర్కొన్నారు. వాటర్ బోర్డులో నీటి బకాయిలు అంతకంతకూ పెరిగిపోతుండటంతో వాటిని తగ్గించేందుకు ఓటీఎస్ ను అమలు చేయాలని వాటర్ బోర్డు గతనెల 19న ప్రభుత్వానికి లేఖ రాయగా, అందుకు అనుమతులిస్తూ తాజాగా ఉత్తర్వులు వెలువరిం చింది. ఓటీఎస్ కింద వినియోగదా రులు తమ బకాయిలను ఎలాంటిఆలస్య రుసుం, వడ్డీ లేకుండా చెల్లిం చవచ్చు. ఈ పథకాన్ని గతంలో 2016లో, మళ్లీ 2020లో అమలుచేశారు. ఒక్కో విడతలో రూ.400 కోట్లకుపైగా బకాయిలు వసూలు య్యాయి. అయితే నీటి బిల్లుల బకా యిలపై వడ్డీ మాఫీ కోసం అధికా రుల స్థాయిని బట్టి పరిమితి నిర్ణయించారు. మేనేజర్ స్థాయిలో రూ.2000 వరకు, డిప్యూటీ జనరల్ మేనేజర్ స్థాయిలో రూ.2001 నుంచి రూ.10,000 వరకు, జనరల్ మేనే జర్ స్థాయిలో రూ.10,001 నుంచి రూ.1,00,000 వరకు, చీఫ్ జనరల్ మేనేజర్ స్థాయిలో రూ.1,00,001 నుంచి అంతకంటే ఎక్కువ మాఫీ చేసే అధికారం ఉంది. ఈ అవకా శాన్ని సద్వినియోగం చేసుకోవాలని వాటర్ బోర్డు ఎండీ ఆశోక్ రెడ్డి వినియోగదారులకు సూచించారు.

## ఓవైపు సాగునీటి సంక్షోభం.. మరోవైపు రుణమాఫీ ద్రోహం..



**హైదరాబాద్-నవభూమి:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్మాజీ మంత్రి కేటీఆర్ ఎక్స్ వేదికగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. పొలం ఉన్న రైతులనూ పొట్టుబెట్టుకుంటున్నారని, కౌలు తీసుకున్న కర్షకులనూ కబళిస్తున్నారని, ఒకే రోజు ముగ్గురు అన్నదాతలు బలికావడానికి ముమ్మాటికీ రైతు వ్యతిరేక రేవంత్ రెడ్డి సర్కారే కారణమని అన్నారు. “ఓవైపు సాగునీటి సంక్షోభం.. మరోవైపు రుణమాఫీ ద్రోహం.. ఇంకోవైపు రైతు భరోసా మోసం.. కౌలు రైతులకూ అందని సాయం” అంటూ విమర్శించారు. రైతుకు రక్షణ వలయంగా ఉన్న పథకాలను ఒక్కొక్కటిగా ఎగ్గొట్టడంతోనే వ్యవసాయంలో ఈ విలయం నెలకొందన్నారు.

వందలాది మంది రైతులు పిట్టల్లా రాలిపోతున్నా ఈ ప్రభుత్వంలో చలనం లేదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సోయి లేదని.. ప్రభుత్వానికి బాధ్యత లేదని కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దసరా పండుగ వేళ.. వ్యవసాయాన్ని దండగలా మార్చిందని.. సీఎం రేవంత్ రెడ్డికి రైతన్నల చేతిలో దండన తప్పదని అన్నారు. ‘అన్నదాతలారా ఆత్మస్థైర్యం కోల్పోకండి..! ముంచే రోజులు పోతాయ్..!! మళ్లీ మంచి రోజులొస్తాయ్’..!!! జై కిసాన్ అంటూ కేటీఆర్ వ్యాఖ్యానించారు.

కాగా రైతు రుణమాఫీ ఎగ్గొట్టి, మూసీలో మురికి రాజకీయాలు చేస్తున్న మురికి దొంగ ఎవరు? ... రైతు బంధు ఎగ్గొట్టి, మూసీ పేదల ఉసురు పోసుకుంటున్న దుర్మార్గుడు ఎవరు? అని కేటీఆర్ ప్రశ్నిస్తూ ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. మహిళలకు వంద రోజుల్లోనే నెలకు రూ.2500, అవ్వ, తాతలకు నెలకు రూ. 4000 ఇస్తా అని చెప్పి ఎగ్గొట్టిన నయవంచకుడు ఎవరు? అని ప్రభుత్వంపై కేటీఆర్ ప్రశ్నల వర్షం కురిపించారు.మూసీ సుందరీకరణ పేరిట రూ. లక్షన్నర కోట్లు లూటీకి తెరతీసిన ఘనుడు ఎవరు? అని ధ్వజమెత్తారు. ఆడబిడ్డల వేడుకకు ఏర్పాట్లు చేయడానికి మనసురాట్లేదా? పండుగపూట కూడా పల్లెలను పరిశుభ్రంగా ఉంచలేరా? చెత్తా చెదారం మధ్య మురికి కంపులో మన ఆడబిడ్డలు బతుకమ్మ ఆడుకోవాల్నా? అని ప్రభుత్వాన్ని నిలదీశారు. తెలంగాణ అస్తిత్వ సంబురంపై ఎందుకింత నిర్లక్ష్యం..? అంటూ ప్రభుత్వాన్ని నిలదీశారు. బతుకమ్మ అంటే గిట్టదా..పట్టదా ఈ ముఖ్యమంత్రికి? అంటూ కేటీఆర్ ప్రశ్నించారు.

## కరోనాను జయించిన ‘టిమ్స్’ కనుమరుగు



**హైదరాబాద్-నవభూమి:** కరోనా సమయంలో వైద్య సేవలు అందించేందుకు గచ్చిబౌలిలో ఏర్పాటు చేసిన టీమ్స్ ఆస్పత్రి మూన్నాళ్ల ముచ్చటగా మారింది. గచ్చిబౌలి స్టేడియంలో స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాల్సిందిగా సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. దీంతో మళ్లీ అక్కడ స్పోర్ట్ అథారిటీ కార్యక్రమాలు చేపట్టనున్నారు. ఇక్కడ కరోనా బాధితులకు చికిత్సలు తప్ప పూర్తి స్థాయిలో అన్ని విభాగాల వైద్య సేవలు అందించే విధంగా ఏర్పాటు చేయకపోవడంతో రోగులకు మెరుగైన చికిత్సలు అందించలేకపోయారు. కొవిడ్ రోగుల ప్రాణాల మీదకు వస్తే స్పెషాల్టీ విభాగాలకు చెందిన వైద్యులు లేకపోవడంతో వారిని గాంధీ ఆస్పత్రికి తరలించారు. మెడికల్ ఆఫీసర్ స్థాయి వైద్యులు మాత్రమే ఉండటం, ఇతర విభాగాలకు చెందిన వైద్యులు అందుబాటులో లేకపోవడంతో రోగులు రావడం తగ్గిపోయారు. కేవలం జలుబు, దగ్గు వంటి వాటికి మాత్రమే వైద్యం అందిస్తుండటంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థాయికి చేరుకుంది టిమ్స్ పరిస్థితి. దీంతో దీనిని ఆరోగ్యశాఖ నుంచి మళ్లీ స్పోర్ట్స్ అథారిటీకి బదిలీ చేయనున్నారు.

**దృష్టి సారించని బీఆర్ఎస్ ప్రభుత్వం**

నగరానికి నలువైపులా మల్టీ సూపర్ స్పెషాల్టీ ఆస్పత్రులను నిర్మిస్తున్నామని బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటించింది. ఇందులో భాగంగా అల్వాల్, ఎర్రగడ్డ, కొత్తపేట సూపర్ స్పెషాల్టీ ఆస్పత్రులకు భూమిపూజ చేసి నిర్మాణ పనులు చేపట్టినప్పటికీ టిమ్స్పై దృష్టి సారించలేదు. దీంతో రెండేళ్ల నుంచి ఇక్కడ వైద్య సేవలు దాదాపుగా నిలిచిపోయాయి. క్రమేణా ఇక్కడి వైద్యులు, నర్సులు, సిబ్బందిని నిలోఫర్, గాంధీ, ఉస్మానియా, చెస్ట్, సుల్తాన్ బజార్లోని ప్రసూతి ఆస్పత్రులకు తరలించారు.

యుద్ధ ప్రాతిపాదికన సౌకర్యాలు..బీఆర్ఎస్ ప్రభుత్వం కొవిడ్ మొదటి వేవ్లో అత్యవసర వైద్య సేవలు అందించడానికి యుద్ధ ప్రాతిపదికన వైద్య సిబ్బంది, ఆధునిక వైద్య పరికరాలను ఏర్పాటు చేసి 2020 ఏప్రిల్ 20న టిమ్స్ను ప్రారంభించింది. 3వ అంతస్తులో 1500 పడకలు, ఐసీయూలో 50 పడకలు ఏర్పాటు చేశారు. ప్రత్యేక వార్డులు, వైద్య పరికరాలు, వెంటిలేటర్ సదుపాయాలు కల్పించారు. కాంట్రాక్ట్ పద్ధతిలో మెడికల్ ఆఫీసర్లు, ప్రొఫెసర్లు, నర్సులు, ఇతర సిబ్బందిని నియమించారు. కరోనా రెండో వేవ్లోనూ ఈ ఆస్పత్రిలో వైద్య సేవలందించారు.

## బుల్డోజర్ రాకముందే దందా బంద్

**హైదరాబాద్-నవభూమి:** మూసీ పరిరక్షణ కోసం ప్రభుత్వం ప్రారంభించిన హైడ్రా కూల్చివేతలు అక్రమార్కుల్లో వణుకు పుట్టిస్తున్నాయి. బుల్డోజర్ రాకముందే ఆక్రమిత స్థలాలు, గోదాములు, షెడ్లను ఖాళీ చేస్తున్నారు. ఆర్బీఎక్స్ మార్కింగ్ చేసిన భవనాల్లో పరికరాలు, సామగ్రిని స్వచ్ఛందంగా తరలిస్తున్నారు. ధ్వంసం కాకముందే నిర్వాహకులు వేగంగా సర్దుకుంటున్నారు. మట్టిపోసి ఇన్నాళ్లు ఆయా స్థలాలను తమ ఆధీనంలో ఉంచు కాని లీజు పేరుతో ఆదాయం పొందుతున్న అక్రమార్కుల దందాకు క్రమేణా తెరపడుతోంది. ఏ క్షణమైనా బుల్డోజర్ రావచ్చనే భయం ఆక్రమణదారులకు పట్టుకుంది. లీజుకు తీసుకున్న స్థలాల్లో లక్షలు వెచ్చించి ప్రముఖ ఆటోమోబైల్ సంస్థల డీలర్లు సర్వీసింగ్ సెంటర్లను ఏర్పాటు చేశారు. ఎంతో ఆధునీకరించిన సర్వీసు సెంట ర్లపై బుల్డోజర్ వస్తే ఏమి మిగలదని భావించి ముందే ఖాళీ చేస్తున్నారు. మూసారాంబాగ్ బ్రిడ్జి దాటగానే దిల్సుఖ్నగర్ వైపు మొదటి ఎడమ భాగంలో షెడ్లన్నీ ఖాళీ అవుతున్నాయి. చైతన్యపురి ఫణిగిరికాలనీలో బాక్స్ క్రికెట్ స్టేడియాన్ని కూడా పూర్తిగా తొలగించారు. అక్కడ ఎలాంటి ఆనవాళ్లు లేకుండా జాగ్రత్త పడుతున్నారు.

# సీఎం రేవంత్కి ఎంపీ ఈటల ఘాటు లేఖ



**హైదరాబాద్-నవభూమి:** తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొలువు తీరింది. అనంతరం హైడ్రాను ఏర్పాటు చేసింది. దీని ద్వారా అక్రమ నిర్మాణాలు.. నదీ గర్భంలో అక్రమంగా నిర్మించిన నిర్మిణాలు కూల్చివేతలో దూకుడుగా వ్యవహరిస్తుంది. దీంతో ఇళ్లు కోల్పోయిన బాధితుల ఆవేదనను రేవంత్ రెడ్డి సర్కార్ పట్టించుకోవడం లేదంటూ విపక్షాలు ఆరోపిస్తున్నాయి. అలాంటి వేళ సీఎం రేవంత్ రెడ్డికి మల్కాజ్గిరి ఎంపీ, బీజేపీ నేత ఈటల రాజేందర్ ఆదివారం బహిరంగంగా లేఖాస్త్రం సంధించారు.

తాను అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా పేదల అభ్యున్నతే లక్ష్యంగా కొట్లాడే వ్యక్తినని ఆయన స్పష్టం చేశారు. హైడ్రా సంస్థకు, హైదరాబాద్ ముంపు గురికాకుండా చూసేందుకు, మూసీ ప్రక్షాళనకు, మూసీను కొబ్బరినీళ్లలా చేసేందుకు, ఎకలాజికల్ బాలన్స్ కాపాడడానికి, విదేశీ పక్షులు రావడానికి, చేపలు పెంచడానికి, పిల్లలు ఈతకొట్టేల చెరువులు తయారు చేయడానికి నేను వ్యతిరేకం కాదని ఆయన తన లేఖలో పేర్కొన్నారు. చెరువు కన్నతల్లి లాంటిదని ఆయన అభివర్ణించారు. కానీ హైదరాబాద్లో ఉన్న ఏ చెరువు కూడా పక్షులకు, చేపలకు నిలయంలాగా లేవని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కన్నతల్లి లాంటి ప్రేమను పంచి పాలలాంటి నీళ్లను ఇచ్చి జీవం పోసిన చెరువు ప్రస్తుతం భూగర్భంలో విషాన్ని నింపుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇవి దుర్వాసననిస్తుందని చెప్పారు. ఆయా పరిసర ప్రాంతాల్లో ప్రజల రోగాలకు నిలయంగా మారిందన్నారు.ముందు ఈ చెరువుల్లో దుర్గంధాన్ని తొలగించాలని సీఎం రేవంత్ రెడ్డికి ఈ సందర్భంగా ఆయన సూచించారు. అలా చేయకుండా.. 4 దశాబ్దాల క్రితం ప్రభుత్వం ఇచ్చిన పట్టా భూముల్లో, ప్రభుత్వం అనుమతించిన లే అవుట్లలో ఇల్లు నిర్మించుకున్న నిరుపేద ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ మీరు చేస్తున్న అడ్డగోలు కూల్చివేతలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నానని ఎంపీ ఈటల కుండ బద్దలు కొట్టారు. వారు గొల్లున ఏడుస్తునా, కాళ్ళమీద పడ్డా వదిలిపెట్టడం లేదన్నారు. వారు కడుపు కాలి మాట్లాడుతున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. డబ్బులు ఇస్తే కాదు.. పేదల చిరకాల స్వప్నం ఇళ్లు.. దొంగలలాగా దాడి చేసి మీరు చేస్తున్న కూల్చివేతలు.. ఇస్తున్న నోటీసులు ప్రజల కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయని ఎంపీ ఈటల రాజేందర్ రాసిన లేఖలో ఆవేదన వ్యక్తం చేశారు.చట్టప్రకారం, రాజ్యాంగబద్ధంగా వ్యవహరించాలంటూ సీఎం రేవంత్కు ఈ సందర్భంగా ఈటల రాజేందర్ సూచించారు. ముఖ్యమంత్రిగా మీకేమీ అపరిమిత అధికారాలు లేవని గుర్తు చేశారు. పేదలను ఇబ్బంది పెట్టడానికి కాదు మీకు అధికారం ఇచ్చిందన్నారు. పేదల పక్షాన కొట్లడడం తన కర్తవ్యమని స్పష్టం చేశారు. పదేళ్ళున్న కేసీఆర్ మూసీ ప్రక్షాళన చేస్తానని చేయలేదని గుర్తు చేశారు. మీరు మూసీ ప్రక్షాళన చేస్తానంటే అడ్డుకోమన్నారు. పట్టా భూములను కొనుక్కొని ఇల్లు కట్టుకొని ఉంటున్న వారిని బఫర్ జోన్ పేరుతో అక్రమంగా కట్టుకొని ఉంటున్నారని చిత్రీకరించడం దుర్మార్గమని ఆయన వ్యాఖ్యానించారు. పిడికెడు అక్రమ ఇళ్లను బూచిగా చూపి కోట్ల విలువ చేసే ఇళ్లను కూలగొడుతున్నారు. నివాసాలపై %=దీ-శ% అని రాస్తున్నారన్నారు. ఫణిగిరి కాలనీ, మారుతినగర్, చైతన్య పురి, ప్రజయ్ ఇంజనీరింగ్ సిండికేట్ లాంటి అపార్ట్మెంట్స్ అన్నీ పరిశీలించినట్లు వివరించారు. తాము ప్రజల మధ్య ఉన్నామన్నారు. మీకు తిరిగి చూసే టైం లేదన్నారు. తిరిగి చూసి.. వారి ఆక్రందనాలను ఆవిష్కరించే మమ్మల్ని కాలకేయులుగా పోలుస్తున్నారని... ఇదేనా మీ భాష మీ సంస్కారం అంటూ సీఎం రేవంత్ రెడ్డిపై ఎంపీ ఈటల మండిపడ్డారు.బ్యూటిఫికేషన్ పేరిట మాల్స్ కట్టి పెద్దలకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తావా? మూసీ ప్రక్షాళనకి మీ యాక్షన్ ప్లాన్ ఏమిటీ? డీపీఆర్ ఉందా? ఇళ్ళు కోల్పోతున్న వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ఏంటి ? కోట్ల విలువ చేసే ఇల్లు తీసుకొని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇస్తా అంటే ఎలా? సబర్మతి నది ప్రక్షాళనకి రూ. 2 వేల కోట్లు, నమో గంగ ప్రాజెక్ట్కి 12 ఏళ్లలో రూ. 22 వేల కోట్లు ఖర్చు పెడితే మూసీ ప్రక్షాళనకు మాత్రం రూ. లక్షా 50 వేల కోట్లు ఎందుకు ఖర్చు అవుతున్నాయి? ఇంతకీ ఈ ప్రాజెక్ట్ కాంట్రాక్ట్ ఎవరికి ఇచ్చారు ? ఈ ప్రశ్నలన్నిటికీ సమాధానం చెప్పాలని సీఎం రేవంత్ రెడ్డికి ఎంపీ ఈటల రాజేందర్ సవాల్ విసిరారు.

## ప్రపంచంతో పోటీ పడే విధంగా తెలంగాణ విద్యార్థులను సిద్ధం చేస్తాం



**హైదరాబాద్-నవభూమి:** ప్రభుత్వ పాఠశాలలపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. పాఠశాలల్లో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ కాన్సెప్ట్ను ప్రారంభిస్తున్నామని చెప్పారు. సచివాలయంలో రెసిడెన్షియల్ స్కూల్స్ డిజైన్లను ఇవాళ(ఆదవారం) విడుదల చేశారు. సచివాలయంలో భట్టి విక్రమార్క మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ... ప్రపంచంతో పోటీ పడే విధంగా తెలంగాణ విద్యార్థులను సిద్ధం చేయబోతున్నామని తెలిపారు.

ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్తో 20-25 ఎకరాల్లో రెసిడెన్షియల్ స్కిల్స్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఒక్కో పాఠశాలకు రూ. 25 నుంచి 26 కోట్ల ఖర్చు అవుతుందని చెప్పారు. ఇప్పటి వరకు చాలా రెసిడెన్షియల్ స్కూళ్లకు పక్కా భవనాలు లేక అద్దె భవనాలు ఉన్నాయని చెప్పారు. ఒకటోతరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ఒకే దగ్గర బోధన చేస్తున్నారని అన్నారు. గత మూడు నెలలుగా రెసిడెన్షియల్ స్కూళ్లపై కసరత్తు చేశామన్నారు.ప్రస్తుత రెసిడెన్షియల్ స్కూలల్లో మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు ఇబ్బందిపడుతున్నారని చెప్పారు. 662 స్కూళ్లకు పక్కా భవనాలు లేవని అన్ని అద్దె భవనాలేనని చెప్పారు. ఈ ఏడాది 5 వేల కోట్ల రూపాయలు రెసిడెన్షియల్ స్కూళ్లకు ఖర్చు చేస్తామని అన్నారు. కులమత, లింగ భేదం లేకుండా రెసిడెన్షియల్ పాఠశాలల్లో అడ్మిషన్లు ఉంటాయని స్పష్టం చేశారు. పేద పిల్లలు తాము ఏదో మిస్సవుతున్నామని అనుకోకూడదని అన్నారు. అవసరమైతే ప్రతీ రెసిడెన్షియల్ పాఠశాలలో స్మాల్ థియేటర్ కడుతామని అన్నారు.

ఈనెల 11న సాధ్యమైనన్ని పాఠశాలలకు శంకుస్థాపన చేస్తామని తెలిపారు. ఇప్పటికే 24 నియోజకవర్గాల్లో స్థలాలు ఎంపిక పూర్తయిందని అన్నారు. వీలైనంత త్వరగా ప్రతీ నియోజకవర్గంలో ఒక రెసిడెన్షియల్ పాఠశాలను ప్రారంభిస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. 7 నెలల్లో రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం పూర్తి చేయాలని టార్గెట్ పెట్టుకున్నామని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాల నియామకం సొసైటీ ద్వారా జరుగుతుందని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# కొలువుల పండుగ

**(1వపేజీ తరువాయి)**వస్తాయని ఆనాడు చెప్పాను. నేను చెప్పినట్టే కేసీఆర్ ఉద్యోగం పోయింది.. ఇప్పుడు పేదలకు ఉద్యోగాలు వస్తున్నాయి. కొన్ని సంవత్సరాల నుంచి నియామకాలు జరగక, ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక, లక్షలాది మంది నిరుద్యోగ యువకులు నిరాశచెందారు. మా మంత్రి వర్గం ఆలోచన చేసి సంవత్సరాల కొద్దీ వాయిదా పడుతున్న ప్రభుత్వ ఉద్యోగాలకు పరిష్కారం చూపించింది. 90 రోజుల్లోనే 30వేల ఉద్యోగాలు ఇచ్చి వారి తల్లిదండ్రుల కళ్లల్లో ఆనందం చూసే విధంగా చేశాం. ఈనెల 9న సాయంత్రం 4గంటలకు ఎల్బీస్టేడియంలో 11,063 టీచర్ల ఉద్యోగ నియామక పత్రాలు అందించబోతున్నాం. వందేళ్ల అనుభవం ఒకవైపు ఉంటే.. పదేళ్ల దుర్మార్గం ఒకవైపు ఉంది. విశ్వాసంతో ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని అందరం నిలబెట్టుకుందాం. తెలంగాణ ఉద్యమం అనే ముసుగు వల్ల కేసీఆర్ ఎన్నో ఏళ్లు గౌరవం పొందారు. మొన్నటి వరకు ఆయన పొందిన గౌరవం తెలంగాణ ఉద్యమం ఘనతే తప్ప ఆయన గొప్పతనం కాదు” అని రేవంత్రెడ్డి విమర్శించారు.

**మురికి కూపమైన మూసీని ప్రక్షాళన చేస్తాం**

“నదుల పేర్లను ఎంతోమంది తమ పిల్లలకు పెట్టారు. చాలా మందికి గంగ, యమున, కావేరి పేర్లు ఉంటాయి. మూసీ పేరును ఏ తండ్రి అయినా తమ కుమార్తెకు పెట్టుకున్నారా? మూసీ అంటే మురికి కూపమనే పేరు స్థిరపడింది. ప్రజలు నిరాశ్రయులు అవుతారని ప్రాజెక్టులు కట్టకుండా ఉంటారా? మల్లన్న సాగర్, కొండపోచమ్మ, గంధమల్లు రిజర్వాయర్ల నిర్మాణం వల్ల ఎవరి భూములూ పోలేదా? మల్లన్నసాగర్ పేరుతో రైతులను బలవంతంగా ఖాళీ చేయించారు. మూసీ నిర్వాసితులకు మంచి స్థలంలో ఆశ్రయం కల్పిస్తాం. మూసీ పరివాహక ప్రజలు దశాబ్దాలుగా మురికిలోనే ఉండాలా? నిర్వాసితులను ఎలా ఆదుకోవాలో సలహాలు ఇవ్వండి. భారాస పార్టీ నిధులు రూ.1500 కోట్లు దాటాయి. 2014కు ముందు భారాస ఖాతాలో ఉన్నదెంత.. ఇప్పుడెంత? పదేళ్లలో భారాస ఖాతాలోకి రూ.వందల కోట్లు ఎలా వచ్చాయి?” అని సీఎం ప్రశ్నించారు.

# అరికెపూడి గాంధీకి పువ్వాడతో చెక్?

**(1వపేజీ తరువాయి)**వ్యూహాలు సిద్ధం చేస్తోంది. అందులో భాగంగా గాంధీ పార్టీని వీడటంతో శేరిలింగంపల్లి నుంచి రంగంలోకి దిగేందుకు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ ప్రయత్నాలు చేస్తున్నట్లు పార్టీలో ప్రచారం సాగుతోంది.

**గాంధీ స్థానంలో..**గత ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పువ్వాడ అజయ్ ఖమ్మం నుంచి పోటీ చేసి ఓడిపోయారు. మంత్రి తుమ్మల అక్కడ విజయం సాధించారు. సామాజిక సమీకరణాలు...ఓటింగ్ అంశాలను పరిగణలోకి తీసుకుంటే శేరిలింగంపల్లి తనకు కలిసి వస్తుందని అజయ్ అంచనా వేస్తున్నట్లు చర్చ జరుగుతోంది. అక్కడ పెద్ద సంఖ్యలో సెటిలర్ల ఓట్లు ఉన్నాయి. నియోజకవర్గంలో కమ్మ వర్గం ఓటింగ్ సైతం ఎక్కువగా ఉంది. అరికెపూడి గాంధీ పార్టీ మారడంతో ఆయనపై తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందని పువ్వాడ భావిస్తున్నారని సమాచారం. బీఆర్ఎస్ నుంచి పోటీ చేస్తే వచ్చే ఎన్నికల్లో గెలుపు ఖాయమని పువ్వాడ భావిస్తున్నారు.

**ఖమ్మం వీడుతారా** దీంతో..వచ్చే ఎన్నికల నాటికి శేరిలింగంపల్లిలో బలపడేలా తాను అక్కడ పని చేసుకునేందుకు అనుమతి ఇవ్వాలని అజయ్ పార్టీ నాయకత్వాన్ని కోరినట్లు తెలుస్తోంది. కానీ, ఖమ్మంలో పువ్వాడ అజయ్ బలమైన నాయకుడు కావటం..ఖమ్మం జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో కాంగ్రెస్ గెలవటంతో గ్రేటర్ కంటే ఖమ్మంలో అజయ్ అవసరం ఎక్కువ అవసరమని బీఆర్ఎస్ నేతలు భావిస్తున్నారు. ఇదే సమయంలో అజయ్ ఖమ్మం కాదని..మరో నియోజకవర్గానికి వెళ్లే అవకాశం లేదని ఆయన అనుచర వర్గం చెబుతోంది. దీంతో, ఇప్పుడు శేరిలింగంపల్లి విషయంలో కేసీఆర్ తుది నిర్ణయం ఏంటనేది స్పష్టత రావాల్సి ఉంది.

## డ్వాక్రా సంఘాల మహిళలకు

**(1వపేజీ తరువాయి)**మహిళలకు వడ్డీ లేని రుణాలు అందిస్తోంది ప్రభుత్వం. వీటికి తోడుగా కేంద్ర ప్రభుత్వ పథకమైన స్ఫూర్తి పథకాన్ని రాష్ట్రంలోని మహిళలకు అమలు చేయాలని ప్లాన్ చేస్తోంది.

# భారత్కు ముయిజ్జు

**(1వపేజీ తరువాయి)**వ్యవహారాల శాఖ సహాయ మంత్రి కీర్తివర్ధన్ సింగ్ స్వాగతించారు. ఇంతకు ముందు జూన్లో ప్రధాని నరేంద్ర మోదీ ప్రమాణ స్వీకారోత్సవానికి ముయిజ్జు హాజరయ్యారు. ఈసారి భారత్లో ఐదు రోజులు పర్యటించనున్న ముయిజ్జు.. రాష్ట్రపతి ద్రౌపదిముర్ము, ప్రధాని మోదీతో సమావేశంకానున్నారు.ముంబై, బెంగళూరులో జరిగే పలు కార్యక్రమాల్లోనూ పాల్గొంటారు. ప్రధానిమోదీతో ముయిజ్జు సోమవారం సమావేశంకానున్నారు. గతేడాది నవంబరులో ముయిజ్జు మాల్దీవుల అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి భారత్తో ఆ దేశ సంబంధాలు దెబ్బతిన్నాయి. చైనా మద్దతుదారుగా పేరొందిన ముయిజ్జు.. తమ దేశంలోని భారత సైనికులను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాగా న్యూఢిల్లీ బయలుదేరే ముందు బీబీసీతో మాట్లాడిన ముయిజ్జు.. ఆర్థిక సంక్షోభంలో ఉన్న మాల్దీవులకు భారత్ అండగా ఉంటుందన్న ఆశాభావం వ్యక్తంచేశారు.

## ధనిక రాష్ట్రం మహారాష్ట్ర

**(1వపేజీ తరువాయి)** ఉత్తరప్రదేశ్ (రూ.24.99 లక్షల కోట్లతో) నిలిచాయి. ఇక.. ఆరో స్థానంలో పశ్చిమ°ంగాల్ (రూ.18.08 లక్షల కోట్లతో), ఏడో స్థానంలో రాజస్థాన్ (రూ.17.08లక్షల కోట్లతో) నిలిచాయి. తెలుగు రాష్ట్రాలకు వచ్చేసరికి తెలంగాణ 8వ స్థానంలో (రూ.16.05 లక్షల కోట్లతో), ఆంధ్రప్రదేశ్ 9వ స్థానంలో (రూ.15.89 లక్షల కోట్లతో), మధ్యప్రదేశ్ (రూ.15.22 లక్షల కోట్లతో) పదో స్థానంలో నిలిచాయి. మహారాష్ట్ర మొదటి నుంచి బాలీవుడ్కు కేంద్రంగా ఉండడం.. బలమైన పారిశ్రామిక వేత్తలకు కేరాఫ్గా ఉండడంతో టాప్ ప్లేస్లో నిలిచింది. మరోవైపు.. 2030-37 ఆర్థిక సంవత్సరం నాటికి దేశ జీడీపీ దాదాపు రెండింతలు అవుతుందని ఎస్ అండ్ పి గ్లోబల్ మార్కెట్ ఇంటెలిజెన్స్ అంచనా వేసింది. 7 ట్రిలియన్ డాలర్లకు పైగా పెరుగుతుందని చెప్పింది. వార్షిక వృద్ధి రేటు 6.7 శాతంగా కొనసాగుతుందని అంచనా వేసింది.

## మెరీనా బీచ్లో తొక్కిసలాట

**(1వపేజీ తరువాయి)**వెంటనే అప్రమత్తమైన పోలీసులు, రెస్క్యూ టీమ్స్ ఘటన స్థలంలో సహాయక చర్యలు చేపట్టారు. గాయపడినవారిని సమీపంలోని ఆస్పత్రులకు తరలించారు. ఈ తొక్కిసలాట ఘటనలో మృతుల సంఖ్యలో మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

సాయంత్రం 4.30 గంటల వరకు దాదాపు మూడు లక్షలమందిపైగా లోకల్ ట్రైన్లలో ప్రయాణించనట్లు రైల్వే శాఖ ప్రకటించింది. రైల్వే, మెట్రో స్టేషన్లు జనాలతో కిక్కిరిసిపోయాయి. ఎయిర్ షోను తిలకించడానికి మెరీనా బీచ్కు సుమారు 15 లక్షలకుపైగా ప్రజలు వచ్చినట్లు అంచనా.లిమ్కా బుక్ ఆఫ్ రికార్డులో మెరీనా బీచ్ ఎయిర్ షో నమోదుకు విస్తృత ప్రచారం. 21 ఏళ్ల తర్వాత చెన్నైలో ఎయిర్ షో ఏర్పాటు చేశారు.

## వాలంటీర్లకు గుడ్ న్యూస్..!

**(1వపేజీ తరువాయి)**అధికారం చేపట్టిన తర్వాత పరిస్థితి పూర్తిగా తారుమారు అయిపోయింది. ప్రభుత్వ పథకాల అమలు, లబ్ధిదారుల గుర్తింపు, వాలంటీర్లు కీలకంగా వ్యవహరించిన పెన్షన్ల పంపిణీలో కూడా వారికి పాత్ర శూన్యంగా మారింది.

**ఈ కేబినేట్ భేటీలోనే...**ఇటీవలే నిర్వహించిన ఓ సమావేశంలో మాట్లాడిన సీఎం చంద్రబాబు త్వరలోనే వాలంటీర్లకు సంబంధించి గుడ్ న్యూస్ చెప్తామని అన్నారు. దీంతో ఈ వారంలో నిర్వహించే కేబినేట్ సమావేశంలో వాలంటీర్లకు సంబంధించి ప్రస్తావన వచ్చే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. దీంతో వారికి సంబంధించి మంత్రి వర్గం గుడ్ న్యూస్ చెప్పే అవకాశం ఉంది. కేబినెట్ సమావేశంలో వాలంటీర్లకు ఏ విభాగంలో విధులకు కేటాయించాలనే దానిపై ఓ స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గౌరవం వేతనం రూ.10వేలపైన కూడా సీఎం చంద్రబాబు సర్కార్ నిర్ణయం తీసుకోనుంది. వారికి దీంతో పాటుగా టెక్నికల్ స్కిల్స్ కూడా అందించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది.


**టీడీపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం..**ఏపీలో వాలంటీర్ల కొనసాగింపుపై సందిగ్ధత కొనసాగుతున్న నేపథ్యంలో.. టీడీపీ కూటమి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. పేపర్ కొనుగోలు కోసం వాలంటీర్లకు ప్రతి నెలా ఇచ్చే రూ.200ల భత్యం నిలిపివేయనున్నట్లు తెలిసింది. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ కార్యక్రమాలపై అవగాహన పెంచుకునేందుకు, ప్రజలకు వివరించేందుకు ఉపయోగపడుతుందనే ఉద్దేశంతో వాలంటీర్లకు పేపర్ భత్యం అందించేవారు. సర్క్యులేషన్ ఎక్కువగా ఉన్న పేపర్ కొనుగోలు చేసేందుకు గానూ ప్రతి నెలా రూ.200 భత్యాన్ని 2.60 లక్షల మంది వాలంటీర్లకు చెల్లిస్తూ వచ్చారు. అయితే టీడీపీ కూటమి ప్రభుత్వం ఈ రూ.200 భత్యాన్ని నిలిపివేయనున్నట్లు సమాచారం.

## విజయదశమి నుంచే మద్యం

**(1వపేజీ తరువాయి)**అవ్వాల్సిందే. ఎందుకంటే ఒక్కో షాపుకు అంచనాలను మించి దరఖాస్తులు అందుతున్న ట్లు అధికారులు చెబుతున్నారు. అంతేకాదు మద్యం దుకాణాలు నిర్వహించినవారు రెస్టారెంట్లు నడిపిన సాధారణంగా దరఖాస్తులు చేస్తుంటారు. అయితే దీనికి పూర్తి విభిన్నంగా అనేక వర్గాల ప్రజలు మద్యం షాపుల కోసం దరఖాస్తులు వేస్తున్నారు. అధిక ఆదాయాలను అందుకునే కేటగిరీకి చెందిన కాంట్రాక్టర్లు, వైద్యులు, సాఫ్ట్ వేర్ ఇంజనీర్లు, ఆడిటర్లు వంటి వారు ప్రస్తుతం దరఖాస్తులు జోరుగా వేస్తున్నారు. ఒకవేళ వారికి అదృష్టంలో వస్తే నేరుగా నిర్వహించపోయినా సబ్ లీజులకు ఇచ్చి మంచి ఆదాయాన్ని అందుకోవచ్చని ప్లాన్ చేస్తున్నారు.

గతంలో మద్యం షాపుల వేలంలో పాల్గొనే వ్యక్తులు డిపాజిట్ చేసిన సొమ్ము రీఫండ్ ఇచ్చేవారు కానీ ఇప్పుడు ఏపీ సర్కార్ తెలంగాణ మాదిరిగా కొత్త లైసెన్సింగ్ పాలసీని తీసుకురావటంతో డబ్బులు ఉన్నోళ్లు తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. మరోవైపు మద్యం షాపులకు జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం లైసెన్సు పొందాలంటే రూ.55 లక్షల నుంచి 85 లక్షల వరకూ ఫీజులు నిర్ణయించారు. అయినా వీటికి భారీ స్పందన వస్తోంది. నోటిఫికేషన్ జారీ చేసిన తొలి రోజు 200 దరఖాస్తులు రాగా, గత రెండు రోజుల్లో 2,800కు పైగా

భూమి అమ్మకం
షాద్నగర్ సమీపంలో 110 ఎకరాల భూమి అమ్మకానికి కలదు. క్లియర్ టైటిల్. ఆసక్తి ఉన్న వారు వెంటనే సంప్రదించండి
9 2 4 6 2 1 3 4 9 3





## బహిరంగంగా మూత్ర విసర్జన చేయవద్దన్నందుకు.. దారుణంగా కొట్టిన వ్యక్తి



**న్యూఢిల్లీ-నవభూమి:** బహిరంగంగా మూత్ర విసర్జన చేయవద్దన్న వ్యక్తిని మరో వ్యక్తి దారుణంగా కొట్టాడు. ఫుట్‌పాత్‌పై నిద్రించిన ఆ వ్యక్తిని గుర్తించిన తర్వాత కర్రతో దాడి చేశాడు.ఆ ప్రాంతంలోని సీసీటీవీలో రికార్డైన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దేశ రాజధాని ఢిల్లీలో ఈ సంఘటన జరిగింది. గురువారం మోడల్ టౌన్ ప్రాంతంలోని పార్క్ వద్ద ఆర్యన్ అనే వ్యక్తి బహిరంగంగా మూత్ర విసర్జన చేయడంపై రాంఫాల్ అభ్యంతరం వ్యక్తం చేశాడు. ఈ సందర్భంగా వారిద్దరి మధ్య వాగ్వాదం జరిగింది.కాగా, ఆ తర్వాత ఆర్యన్ తన స్నేహితులతో కలిసి బైక్‌పై ఆ ప్రాంతానికి వచ్చాడు. ఫుట్‌పాత్‌పై నిద్రిస్తున్న రాంఫాల్ దుప్పటి తొలగించి అతడ్ని గుర్తించాడు. అనంతరం చేతిలో ఉన్న కర్రతో దారుణంగా కొట్టాడు. అక్కడి నుంచి వెళ్తూ మళ్లీ వెనక్కి వచ్చాడు. నిల్చొని బాధతో అల్లాడిపోయిన రాంఫాల్‌ను మళ్లీ చితకబాదాడు. ఆ వీధిలోకి ఒక కారు రావడం చూసిన ఆర్యన్ తన ఫ్రెండ్స్ బైక్‌పై అక్కడి నుంచి వెళ్లిపోయాడు.మరోవైపు ఆ ప్రాంతంలోని సీసీటీవీలో రికార్డైన ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో పోలీసులు స్పందించారు. రాంఫాల్‌ను కర్రతో దారుణంగా కొట్టిన ఆర్యన్‌ను అరెస్ట్ చేశారు. నిందితుడ్ని కోర్టులో ప్రవేశపెట్టగా బెయిల్‌పై విడుదలైనట్లు తెలుస్తున్నది.

## డబుల్ ఇంజిన్ ప్రభుత్వమంటే.. డబుల్ లూటీ.. బీజేపీపై కేజ్రీవాల్ విమర్శలు



**న్యూఢిల్లీ-నవభూమి:** డబుల్ ఇంజిన్ ప్రభుత్వమంటే.. డబుల్ లూటీ అంటూ ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అధికార బీజేపీపై విమర్శలు గుప్పించారు. ఢిల్లీలోని ఛత్రసాల్ స్టేడియంలో ఆమ్ ఆద్మీ పార్టీ ఆదివారం జనతా కీ అదాలత్ కార్యక్రమం నిర్వహించింది. ఈ సందర్భంగా మాజీ సీఎం మాట్లాడుతూ ఢిల్లీ ప్రజల ప్రేమ, మద్దతు, నమ్మకమే నా నిజాయితీకి నిదర్శనమన్నారు. యూపీలో గత ఏడేళ్లుగా డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఉందని.. అక్కడ విఫలమయ్యారన్నారు. 22 రాష్ట్రాల్లో బీజేపీ ప్రభుత్వాలు ఉన్నాయని.. ఉచిత విద్యుత్ అందిస్తున్న రాష్ట్రం పేరు చెప్పమని వారిని అడగాలన్నారు. గుజరాత్‌లో 30 సంవత్సరాలుగా అధికారంలో ఉన్నారని.. అక్కడ ఒక్క బడిని కూడా బాగు చేయలేదంటూ విమర్శించారు. అధికారంలో ఉన్న 22 రాష్ట్రాల్లో ప్రభుత్వాలు ఉన్నాయని.. అక్కడ చేసిన మంచి పని ఒక్కటి చెప్పాలన్నారు.
వచ్చే ఏడాది సెప్టెంబర్ 17న ప్రధాని నరేంద్ర మోదీ రిటైర్ అవుతారన్నారు. ఢిల్లీలో చేసిన ఏ ఒక్క పనైనా 22 రాష్ట్రాల్లో ఒక్క ఏడాదిలో చేయాలన్నారు. పదేళ్లలో చేసింది ఏమీ లేదని.. 11వ సంవత్సరంలోనైనా ఏదో చేశారనుకుంటారన్నారు. ఢిల్లీ ఎన్నికలు ఫిబ్రవరిలో జరుగుతాయని తాను ప్రధానికి చెబుతున్నానని.. ఫిబ్రవరిలో 22 రాష్ట్రాల్లో ఒక్కడో ఒక చోట ఉచిత విద్యుత్ ఇవ్వాలన్నారు. అలా చేస్తే తానే ఎన్నికల్లో మోదీకి ప్రచారం చేస్తానన్నారు. ఢిల్లీ సీఎం అతిషీ మాట్లాడుతూ అత్యంత వేడిలోనూ 24 గంటలు కరెంటు అందుబాటులో ఉన్న ఏకైక ప్రదేశం ఢిల్లీ మాత్రమేనన్నారు. అయినా బిల్లులు జీరో వచ్చాయన్నారు. ఇది అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీ అని.. బీజేపీ వ్యతిరేక పార్టీ అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా బీజేపీ కేంద్ర ప్రభుత్వం ఢిల్లీలోని మురికివాడలను ఒక్కొక్కటిగా కూల్చివేస్తోందన్నారు. ఆరు నెలల కిందట వృద్ధాప్య పింఛను నిలిపివేసిందని విమర్శించారు.

## షిర్డీ సాయిబాబాకు రూ.కోటి విలువైన బంగారు పంచారతి కానుక



**న్యూఢిల్లీ-నవభూమి:** మహారాష్ట్ర షిర్డీ సాయిబాబా ఆలయాన్ని నిత్యం వేలాది మంది భక్తులు దర్శిస్తుంటారు. దేశం నలుమూలలతో పాటు విదేశాల నుంచి భక్తులు బాబా దర్శనం కోసం వస్తుంటారు. ఈ క్రమంలో విలువైన కానుకలను సైతం సమర్పిస్తుంటారు. ఇప్పటికే ఎంతో మంది సాయిబాబాకు కానుకలను సమర్పించారు. తాజాగా ముంబయికి చెందిన భక్తుడు కిలో 400 గ్రాములకుపైగా బంగారంతో చేసిన పంచారతిని కానుకగా సమర్పించారు. ఈ విషయాన్ని షిర్డీ సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ సీఆర్‌వో గోరక్ష్ గాడిల్కర్ పేర్కొన్నారు. ఈ పంచారతి విలువ రూ.కోటి వరకు ఉంటుందని తెలిపారు. భక్తుడు సమర్పించిన పంచారతిని మొదట బాబా పాదాల వద్ద ఉంచి.. ఆ తర్వాత సీఆర్వోకు అప్పగించారు. ఈ సందర్భంగా దాతను సంస్థాన్ ట్రస్ట్ ఘనంగా సన్మానించి.. జ్ఞాపికను అందజేశారు. జార?ండ్ మాజీ ముఖ్యమంత్రి చంపాయ్ సోరెన్‌కు అస్వస్థత జార?ండ్ మాజీ ముఖ్యమంత్రి చంపాయ్ సోరెన్ అస్వస్థతకు గురయ్యారు. దాంతో కుటుంబసభ్యులు ఆయనను ఆస్పత్రిలో చేర్చారు. సోరెన్‌కు రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గడంతో జంషెడ్‌పూర్‌లోని టాటా మెయిన్ హాస్పిటల్‌లో చేర్చారు.

## జార్కండ్ మాజీ ముఖ్యమంత్రి చంపాయ్ సోరెన్‌కు అస్వస్థత



**న్యూఢిల్లీ-నవభూమి:** జార్కండ్ మాజీ ముఖ్య మంత్రి చంపాయ్ సోరెన్ అస్వస్థతకు గురయ్యారు. దాంతో కుటుంబసభ్యులు ఆయనను ఆస్పత్రిలో చేర్చారు. సోరెన్‌కు రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గడంతో జంషెడ్‌పూర్‌లోని టాటా మెయిన్ హాస్పిటల్‌లో చేర్చారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, కోలుకుంటున్నారని ఆసుపత్రి జీఎం డాక్టర్ సుధీర్ రాయ్ తెలిపారు.కాగా, ఆసుపత్రిలో చేరిన కారణంగా 'మాంఝి పరగణ మహాసమ్మేళన్'కు నేరుగా వెళ్లలేనని, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరవుతానని తన అధికారిక 'ఎక్స్' ఖాతాలో చంపాయ్ సోరెన్ పేర్కొన్నారు. జేఎంఎం చీఫ్, అప్పటి సీఎం హేమంత్ సోరెన్‌ను మనీలాండరింగ్ కేసులో ఈడీ అరెస్టు చేయడంతో ఫిబ్రవరి 2న ఆయన జార?ండ్ ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టారు. ఐదు నెలల తర్వాత హేమంత్ సోరెన్ బెయిలుపై విడుదల కావడంతో చంపాయ్‌తో సీఎం పదవికి రాజీనామా చేయించారు.ఈ పరిణామలతో అసంతృప్తి చెందిన చంపాయ్ సోరెన్ గత ఆగస్టు 30న కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, అసోం సీఎం హిమంత బిశ్వ శర్మ, జార్కండ్ బీజేపీ అధ్యక్షుడు బాబూలాల్ మరాండీ సమక్షంలో బీజేపీలో చేరారు. 67 ఏళ్ల గిరిజన నేత అయిన చంపయి సోరెన్‌కు 'జార్కండ్ టైగర్'గా పేరుంది. 1990లో జార్కండ్ ప్రత్యేక రాష్ట్రం కోసం ఆయన పోరాటం చేశారు.

### గోవాలో ఉద్రిక్తత.. మతపరమైన వ్యాఖ్యలు చేసిన ఆర్ఎస్ఎస్ నేతను అరెస్టు చేయాలని క్రైస్తవులు డిమాండ్

**పనాజీ:నవభూమి:** బీజేపీ పాలిత రాష్ట్రమైన గోవాలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి.రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) నేత సుభాష్ వెలింగ్‌కర్, క్యాథలిక్ మిషనరీ సెయింట్ ఫ్రాన్సిస్‌పై చేసిన వివాదస్పద వ్యాఖ్యలపై క్రైస్తవులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం పలు ప్రాంతాల్లో ఆందోళనలు చేపట్టారు. ఆర్ఎస్ఎస్ నేతను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఓల్డ్ గోవాలో కూడా స్థానికులు, రాజకీయ నేతలు నిరసనకు దిగారు. దక్షిణ గోవాలోని మార్గోవ్ నగరంలో ర్యాలీ నిర్వహించారు. శనివారం అర్ధరాత్రి వేళ మార్గోవ్‌లోని జాతీయ రహదారిని ఆందోళనకారులు దిగ్బంధించారు. అలాగే పోలీసులతో ఘర్షణకు దిగారు. ఈ నేపథ్యంలో ఐదుగురు ఆందోళనకారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే ప్రజలు శాంతి వహించాలని, సంయమనం పాటించాలని గోవా చర్చి అధికారులు పిలుపునిచ్చారు.కాగా, ఓల్డ్ గోవాలోని చర్చికి సంబంధించిన సెయింట్ ఫ్రాన్సిస్ జేవియర్‌ను విమర్శించిన ఆర్ఎస్ఎస్ గోవా మాజీ చీఫ్ సుభాష్ వెలింగ్‌కర్‌పై 12కుపైగా కేసులు నమోదయ్యాయి. అయితే పోలీసులు ఆయనను ఇంకా అరెస్ట్ చేయలేదు.

# ఏడాది యుద్ధం.. అర లక్ష ప్రాణాలు..



**న్యూఢిల్లీ-నవభూమి:** ఓవైపు రెండున్నరేళ్లుగా జరుగుతోంది ఓ యుద్ధం.. మరో యుద్ధం ఏడాది పూర్తి చేసుకుంది.. మొదటిది రెండు దేశాల మధ్య పోరాటం.. రెండోది కేవలం ఓ ఉగ్ర సంస్థ.. ఓ చిన్న దేశం మధ్యన అస్తిత్వ సమరం.. వెనక్కు తిరిగి చూస్తే.. అర లక్ష ప్రాణాలు.. అంతులేని విధ్వంసం.. చివరకు ఓ ప్రాంతీయ యుద్ధంగా మారే ప్రమాదం.. ఎంతకాలం కొనసాగుతుందో చెప్పలేని పరిస్థితి.. ఇంకా ఎంతమంది ప్రాణాలు తీస్తుందో చెప్పలేని దుస్థితి.. 2023 అక్టోబరు 7.. ఇజ్రాయెల్.. ఓ చిన్న దేశం.. మన తెలుగు రాష్ట్రాల్లోని ఓ ఉమ్మడి జిల్లా అంతటి వైశాల్యం. కానీ.. చుట్టూ శత్రువులే. ఓ యూదు దేశంగా ముస్లిం దేశాలతో దశాబ్దాలుగా పోరాటమే.. అయితే, కొన్నేళ్లుగా కాస్త ప్రశాంతంగా ఉన్న సమయంలో నిరుడు అక్టోబరు 7న గాజా హమాస్ ఉగ్రవాదులు విరుచుకుపడ్డారు. అప్పటినుంచి మొదలైన యుద్ధం ఏడాది పూర్తి చేసుకుంది. దీనికి ఏడాదిన్నర ముందే మొదలైంది రష్యా-ఉక్రెయిన్ యుద్ధం. ఇంకా కొనసాగుతోంది. ఇందులోనే కొన్ని వేలమంది ప్రాణాలు కోల్పోయారు. మరోవైపు ఇజ్రాయెల్-హమాస్ ఏడాది యుద్ధంలో బందీలలో బతికున్నది ఎందరో? చరిత్రలో ఎన్నడూ లేనంత దాడి ఇది. దాదాపు 1200 మందిని చంపేసి 250 మందికిపైగా ఇజ్రాయెలీలను బందీగా పట్టుకెళ్లారు. వీరిలో ఇంకా 100 మంది ఉగ్రవాదుల చెరలోనే ఉన్నారు. ఎంతమంది బతికి ఉన్నారన్నది తెలియరాలేదు. 70 మందే జీవించి ఉన్నారని అంటున్నారు. కాగా, గత ఏడాది అక్టోబరు 8 నుంచి ఇజ్రాయెల్.. చేస్తున్న దాడుల్లో గాజాలో 41 వేల మంది చనిపోయారు. ఇళ్లు నేలమట్టం కావడంతో లక్షలమంది ఒకచోట నుంచి ఒకచోటకు మారుతూ నిరాశ్రయులయ్యారు. వీరంతా శరణార్థి శిబిరాల్లోనే ఉన్నారు. ఇప్పటికిప్పుడు యుద్ధం ముగిసిందని భావించినా.. గాజా కోలుకోవడం కష్టమే అంటున్నారు. అసహనంలో ఇజ్రాయెల్ ప్రజలు.. హమాస్ కు చావుదెబ్బ ఏడాది నుంచి యుద్ధం జరుగుతుండడంతో ఇజ్రాయెల్ ప్రజలు తీవ్ర అసహనం, నైరాశ్యంలో ఉన్నారు. బందీలను విడిపించుకోలేకపోవడం, మరోవైపు హెజ్‌బొల్లాతో యుద్ధం మొదలవడం వారిని ఇబ్బందికి గురి చేస్తోంది. ఇక హెజ్‌బొల్లా, హూతీల నుంచి క్షిపణి దాడులతో చికాకు పడుతున్నారు. పైకి 61 శాతం మంది ఇజ్రాయెలీలు యుద్ధానికి మద్దతిస్తున్నా.. పర్యవసానాల పట్ల ఆందోళన చెందుతున్నారు. ప్రాంతీయ యుద్ధంగా.. మూసీ బాధితుల కోసం కమిటీ.. హమాస్-ఇజ్రాయెల్ యుద్ధంలో హెజ్బొల్లా, హూతీలు వీటికి మద్దతిచ్చే ఇరాన్ కూడా ప్రవేశించడంతో ఓ ప్రాంతీయ యుద్ధంగా మారింది. ఏడాది నుంచి హమాస్ కు ఇరాన్ మద్దతిస్తూనే ఉంది. నేరుగా యుద్ధంలోకి మాత్రం దిగలేదు. అయితే, తమ దేశంలోనే హమాస్ రాజకీయ విభాగం అధిపతి హనియెను హతమార్చడం, హెజ్‌బొల్లా అధినేత నస్రల్లానూ చంపడంతో ఇరాన్ యుద్ధం మొదలుపెట్టింది. ఇజ్రాయెల్ పైకి గత వారం క్షిపణులను ప్రయోగించింది. ఇది పూర్తి యుద్ధంగా మారుతుందేమోనన్న ఆందోళన ప్రపంచ దేశాలను భయపెడుతోంది. ఇక గాజాతో పాటు లెబనాన్ సరిహద్దు, ఎర్ర సముద్రం యుద్ధ క్షేత్రాలుగా మారాయి. ఇరాన్ దాడితో కూడా కలిపి చూస్తే యుద్ధం యెమెన్, ఇరాన్ ల దాకా పాకింది. ఇజ్రాయెల్ కు అమెరికా, బ్రిటన్ మద్దతు పలకగా.. ఇరాన్ కు చైనా, రష్యా అండగా ఉన్నాయి. ఇజ్రాయెల్ కు అమెరికా, ఇరాన్ కు రష్యా ఆయుధాలను సమకూరుస్తామని హామీ ఇచ్చాయి.

## ఎట్టకేలకు ఆ ఆరో తోడేలు హతం.. వెంబడించి మట్టుబెట్టిన గ్రామస్థులు



**న్యూఢిల్లీ-నవభూమి:** ఉత్తరప్రదేశ్‌లోని బహ్రాయిచ్ జిల్లాలో పలు గ్రామాల ప్రజలను వణికిస్తున్న ఆరో తోడేలును ఎట్టకేలకు గ్రామస్థులు మట్టుపెట్టారు. బహ్రాయిచ్ జిల్లాలోని తమాచ్‌పూర్ గ్రామంలో శనివారం ఈ ఘటన చోటుచేసుకుంది. మేకను వేటాడేందుకు వచ్చిన తోడేలును గ్రామస్థులు కొట్టి చంపినట్లు అధికారులు తెలిపారు. తోడేలు హతం వార్త తెలియడంతో గత కొన్నాళ్లుగా భయంతో వణికిపోయిన పలు గ్రామాల ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు.'చాలా రోజులుగా మా డిపార్ట్ బృందాలు చివరి తోడేలును పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఓ గ్రామంలో జంతువు కళేబరం పడి ఉందనే సమాచారం అందడంతో మా టీమ్ అక్కడికి వెళ్లింది. ఘటనా స్థలంలో మృతి చెందిన తోడేలు కనిపించింది. దాని శరీరంపై గాయాలున్నాయి. గ్రామస్థులే దాన్ని చంపి ఉంటారని మేం అనుమానిస్తున్నాం' అని అటవీశాఖ అధికారి వెల్లడించారు.మహసి ప్రాంతంలో ఈ ఏడాది మార్చి నుంచి తోడేళ్లు వరుసగా మనుషులపై దాడులు చేస్తున్నాయి. ఈ దాడుల్లో ఇప్పటివరకు తొమ్మిది మంది మృతి చెందగా.. 40 మందికిపైగా గాయపడ్డారు. మొత్తం ఆరు తోడేళ్ల గుంపు సంచరిస్తున్నట్లు అటవీశాఖ అధికారులు గుర్తించారు. దాంతో 'ఆపరేషన్ ఖేడియా'ను ప్రారంభించారు. ఉచ్చులు, బోన్లు ఏర్పాటు చేయడంతోపాటు డ్రోన్ల సాయంతో నిఘా వేశారు. అవి ఎప్పటికప్పుడు స్థావరాలను మార్చుకుంటూ వచ్చాయి.ఈ క్రమంలో ఉత్తర ప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ కీలక ఆదేశాలు జారీచేశారు. తోడేళ్లను పట్టుకోవడం అసాధ్యమైన తరుణంలో వాటిని కాల్చేయాలని ఆదేశించారు. కానీ అధికారులు త్వరలోనే నాలుగు తోడేళ్లను పట్టుకున్నారు. ఐదో తోడేలును గత నెల 10న పట్టుకున్నారు. చివరి తోడేలు కోసం గాలింపు కొనసాగుతున్నది. ఈ క్రమంలో ఆ తేడేలును గ్రామస్తులు కొట్టిచంపారు.

## చంద్రబాబు ఊసరవెల్లి రాజకీయాల్లో నెంబర్ వన్ : ఎంపీ విజయసాయి రెడ్డి



**హైదరాబాద్- నవభూమి::** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఊసరవెల్లి రాజకీయాల్లో నెంబర్ వన్ అని వైసీపీ సీనియర్ నాయకుడు, ఎంపీ విజయసాయిరెడ్డి విమర్శించారు. రాజకీయ పబ్బం గడుపుకోవడం కోసం బాబు తన అవసరాలకు తగినట్టుగా వేషాలు మారుస్తుంటారని ఆయన ఎద్దేవా చేశారు. చంద్రబాబు మనోగతం అంటూ ట్విటర్ వేదికగా ఆయన సెటైరికల్ కామెంట్స్ చేశారు.'ముఖ్యమంత్రి చంద్రబాబు మనోగతం..! పవిత్ర రంజాన్, మిలాది-ఉన్-నభి అయిపోయాయి. పవిత్ర దసరా అయిపోవస్తుంది. తదుపరి .. అర్జంట్‌గా బైబిల్ కావాలి ఎక్కడ, ఎక్కడ దొరుకుతుంది ఫ్రెండ్స్..?. పవిత్ర క్రిస్మస్ వస్తుందిగా వేషం మార్చాలి.. ఊసరవెల్లి రాజకీయాలు' అంటూ విమర్శలు చేశారు. ఈ ట్వీట్ ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

## మోదీ అలా చేస్తే.. బీజేపీకి ప్రచారం చేస్తా: అరవింద్ కేజ్రీవాల్



**న్యూఢిల్లీ-నవభూమి:** ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) చీఫ్, ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ప్రధాని మోదీకి సవాల్ విసిరారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీజేపీ పాలిత రాష్ట్రాల ప్రజలకు ఉచిత విద్యుత్ అందిస్తే బీజేపీ కోసం తాను ప్రచారం చేస్తానని అన్నారు. 'జనతాకీ అదాలత్' పేరుతో ఆదివారం నిర్వహించిన బహిరంగ సభలో కేజ్రీవాల్ మాట్లాడారు. 'ఫిబ్రవరిలో జరిగే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలోపు మొత్తం 22 బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఉచిత విద్యుత్ అందించాలని ప్రధాని మోడీకి నేను సవాల్ విసురుతున్నా. ఒకవేళ ఆయన అలా చేస్తే, నేను బీజేపీకి ప్రచారం చేస్తా' అని అన్నారు.కాగా, ఢిల్లీలో బస్ మార్షల్స్, డేటా ఎంట్రీ ఆపరేటర్లను తొలగించడంతోపాటు హోంగార్డుల జీతాలు నిలిపివేయడంపై కేజ్రీవాల్ మండిపడ్డారు. పేదలంటే బీజేపీకి వ్యతిరేకమని విమర్శించారు. ఢిల్లీలో ప్రజాస్వామ్యం లేదని, ఎల్జీ పాలనలో ఉందని ఆయన ఆరోపించారు.మరోవైపు బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లోని 'డబుల్ ఇంజిన్' ప్రభుత్వాలు విఫలమయ్యాయని అరవింద్ కేజ్రీవాల్ విమర్శించారు. 'డబుల్ ఇంజిన్' మోడల్‌ను డబుల్ లూట్, డబుల్ అవినీతి అని ఆరోపించారు.హర్యానా, జమ్ముకశ్మీర్‌లోని బీజేపీ డబుల్ ఇంజన్ ప్రభుత్వాలు త్వరలో కూలిపోతాయని ఎగ్జిట్ పోల్స్ చెబుతున్నాయని అన్నారు.

## అకాలీదళ్ నేతతో ఘర్షణ.. ఆప్ నాయకుడిపై కాల్పులు


**న్యూఢిల్లీ-నవభూమి:** శిరోమణి అకాలీదళ్ నేత, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) నాయకుడి మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. ఇది వారిద్దరి మధ్య ఘర్షణకు దారి తీసింది. ఈ నేపథ్యంలో ఆప్ నాయకుడిపై అకాలీదళ్ నేత కాల్పులు జరిపాడు. తీవ్రంగా గాయపడిన ఆప్ నేతను హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. పంజాబ్‌లోని ఫజిల్కా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. శిరోమణి అకాలీదళ్‌కు చెందిన మాజీ ఎంపీ జోరా సింగ్ మాన్ కుమారుడు వర్దేవ్ సింగ్ నోని మాన్ శనివారం తన అనుచరులతో కలిసి పాఠశాలకు సంబంధించిన ఫైల్ క్లియర్ చేయమని అడిగేందుకు బీడీపీవో కార్యాలయానికి వచ్చాడు. అయితే అధికారి నిరాకరించడంతో ఆగ్రహంతో బయటకు వెళ్లాడు.

## చీరలు పాయె... పైసలూ పాయె.. బతుకమ్మ కానుక ఏదీ రేవంతన్న..?



**హైదరాబాద్- నవభూమి:** తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ పండుగకు ఉన్న ప్రాధాన్యం అంతాఇంతా కాదు. ఏటా మహిళలంతా బతుకమ్మ పండుగ కోసం ఎదురుచూస్తుంటారు. తొమ్మిది రోజులపాటు అంతా ఒకదగ్గర చేరి ఆడిపాడుతుంటారు. ఇప్పటికే రాష్ట్రమంతటా బతుకమ్మ ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. మరో నాలుగు రోజుల్లో సద్దుల బతుకమ్మను కూడా జరుపుకోబోతున్నారు. ఈ క్రమంలో రేవంత్ సర్కార్‌పై మహిళల్లో ఒకింత చర్చ నడుస్తోంది. ఏటా బతుకమ్మ పండుగ వస్తోందంటే ప్రభుత్వం తరఫున రేషన్ కార్డులు కలిగిన మహిళలకు చీరలు పంపిణీ చేసేవారు. ఒక్కో మహిళకు ఒక్కో చీరను అందించేవారు. అలా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు నుంచి ఇస్తున్నారు. అంటే పదేళ్లుగా మహిళలకు చీరలు అందిస్తున్నారు. ఆడబిడ్డకు బతుకమ్మ కానుక అంటూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం చీరలను అందించింది. ఏటా బతుకమ్మ ఉత్సవాలు ప్రారంభంలోనే మహిళలకు చీరలు అందేలా చర్యలు తీసుకునేవారు. అయితే.. పదేళ్ల తరువాత రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరింది. వచ్చినప్పటి నుంచి ఆయా స్కీములను అమలు చేస్తున్నప్పటికీ బతుకమ్మ చీరలను పక్కన పెట్టేశారు. గత ప్రభుత్వం హయాంలో చీరల పథకంలో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చాలా సందర్భాల్లో ఆరోపించారు. వాటికి సంబంధించి విచారణ సైతం కొనసాగుతోందని చెప్పుకొచ్చారు. దాంతో ఈ ఏడాది నేతన్నలకు బతుకమ్మ చీరల కాంట్రాక్ట్ ఇవ్వలేదు. నేతన్నలు కూడా బతుకమ్మ చీరలను తయారుచేయలేదు. కట్ చేస్తే.. ఈ ఏడాది బతుకమ్మ చీరలకు బదులు ఒక్కో మహిళకు రూ.500 చొప్పున ప్రభుత్వం తరఫున ఇస్తారని ప్రచారం జరిగింది. రాష్ట్ర మహిళలు కూడా అలానే భావించారు. చీరలు ఇవ్వకపోయినప్పటికీ.. డబ్బులు ఇస్తున్నారని తెలియడంతో కాస్త సంతోష పడ్డారు. కానీ.. పండుగ ముగిసేందుకు సమయం దగ్గర పడుతున్నపటికీ ఇంతవరకు రేవంత్ సర్కార్ నుంచి బతుకమ్మ కానుక ప్రస్తావన రావడం లేదు. దీంతో ప్రభుత్వం నుంచి చీరలు లేకుండా.. పైసలు లేకుండా బతుకమ్మను జరుపుకోవాల్సి వస్తోందనే గుసగుసలు వినిపిస్తున్నాయి.

## ప్రధాని కంటే ఎక్కువ జీతం.. చీఫ్ ఆఫ్ స్టాఫ్ రాజీనామా



**లండన్-నవభూమి:** బ్రిటన్ ప్రధాని కార్యాలయంలో కీలక పరిణామం చోటుచేసు కుంది. ప్రధాని కార్యాలయ సిబ్బంది వ్యవహారాల అధిపతి తన పదవికి రాజీనామా చేశారు. పీఎంవోలో ఆమె పాత్ర చర్చనీయాంశమైన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.
ముఖ్యంగా ప్రధాని కంటే ఆమె ఎక్కువ జీతభత్యాలు పొందుతున్నారని మీడియాలో కథనాలు రావడం ఇందుకు కారణమైంది.
బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్‌కు సిబ్బంది వ్యవహారాల చీఫ్‌గా సీనియర్ అధికారి సూ గ్రే వ్యవహరిస్తున్నారు. అయితే, ఆమె వార్షిక వేతనం 1.70లక్షల పౌండ్లు (2.23లక్షల డాలర్లు)గా ఉందని, పీఎంకు చెల్లించే వేతనం కంటే మూడు వేల పౌండ్లు అధికమని ఇటీవల వార్తా కథనాలు వచ్చాయి. ఈ వ్యవహారం కాస్త ప్రధాని స్టార్మర్ చీఫ్ అడ్వైజర్ మార్గన్ మెక్‌స్వీనికి ఆమెకు మధ్య తీవ్ర చర్చ జరిగినట్లు తెలిసింది. తాజా పరిణామాలు ప్రభుత్వానికి ఇబ్బందికరంగా మారే అవకాశమున్న నేపథ్యంలో సూ గ్రే రాజీనామా చేశారు. దీంతో సూ గ్రేకు ఇతర బాధ్యతలు అప్పగించినట్లు ప్రభుత్వం వెల్లడించింది.
కరోనా సమయంలో బోరిస్ జాన్సన్ ప్రధానిగా ఉన్నప్పుడు.. ప్రధాని కార్యాలయంలో జరిగిన 'పార్టీగేట్' వ్యవహారం తీవ్ర చర్చనీయాంశమైన విషయం తెలిసిందే. సీనియర్ సివిల్ సర్వెంట్‌గా ఉన్న సూ గ్రే ఈ కేసు దర్యాప్తులో కీలకంగా వ్యవహరించారు. ఆమె వెల్లడించిన వివరాలే బోరిస్ జాన్సన్ రాజీనామాకు దారితీశాయి. అయితే, సివిల్ సర్వీసెస్ నుంచి గతేడాది వైదొలిగిన ఆమె లేబర్ పార్టీలో చేరారు. అనంతరం ప్రధాని స్టార్మర్ సిబ్బందికి చీఫ్‌గా నియమితులయ్యారు.

2 అంతస్థుల భవంతి అమ్మకం
హైదరాబాద్ మన్సూరాబాద్‌లో రెండు అంతస్థుల భవనం అమ్మకాని కలదు. ప్రస్తుతం 30వేల రూపాయల అద్దె ప్రతినెలా వస్తుంది. వాస్తుప్రకారం నిర్మాణం. ఈస్ట్ ఫేస్. ఆసక్తి ఉన్న వారు దిగువ సెల్ నెంబర్‌లో సంప్రదించండి.9246213493

## సికింద్రాబాద్ నుంచి గోవాకు కొత్త రైలు.. ప్రారంభించిన కేంద్ర మంత్రి



**హైదరాబాద్- నవభూమి:** హైదరాబాద్ మహానగరం నుంచి తరచూ గోవా టూర్‌కు వెళ్లే పర్యాటకుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే మరో కొత్త రైలును అందుబాటులోకి తెచ్చింది. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఈ రైలును జెండా ఊపి ప్రారంభించారు. ఈ రైలు రెగ్యులర్ సర్వీసులు సికింద్రాబాద్ నుంచి ఈ నెల 9న, వాస్కోడగామా నుంచి ఈ నెల 10న ప్రారంభమవుతాయి. సికింద్రాబాద్-వాస్కోడగామా (17039) రైలు ప్రతి బుధ, శుక్రవారాల్లో.. వాస్కోడగామా-సికింద్రాబాద్ (17040) రైలు ప్రతి గురు, శనివారాల్లో బయల్దేరుతాయి. ప్రస్తుతం సికింద్రాబాద్-వాస్కోడగామా మధ్య రెగ్యులర్ సర్వీసు (17603) అందుబాటులో ఉంది. అది, మంగళ, బుధ, శుక్ర వారాల్లో ఇది నడుస్తోంది. ప్రయాణికుల నుంచి తీవ్ర డిమాండ్ ఉండటంతో ఈ రైలు ఎప్పుడూ కిటకిటలాడుతుంది. హైదరాబాద్ నుంచి వాస్కోడగామాకు మరో రైలు (17021) ఉంది. కానీ ఈ రైలు వారంలో ఒక రోజు మాత్రమే నడుస్తుంది. ఈ రైలులో టికెట్లు దొరకడం చాలా కష్టం. ఈ నేపథ్యంలో కొత్త రైలు పర్యాటకుల ప్రయాణ అవకాశాల్ని పెంచనుంది. అదనంగా సీట్లు అందుబాటులోకి రానున్నాయి.

## హక్కుల చికిత్స

'వెనకబడిన ఎన్నో దేశాలకన్నా అధ్వాన పరిస్థితులు ఇక్కడ తాండవిస్తున్నాయి... జాతీయ సగటు కన్నా శిశు మరణాల రేటు అధికమిక్కడ!'- కాకినాడ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో నాసి సేవల్ని తూష్ణీకరిస్తూ తెలుగు రాష్ట్రాల ఉమ్మడి హైకోర్టు వెలిగక్కిన ధర్మాగ్రహమిది. ఆరోగ్య సంరక్షణ సేవలు, ముఖ్యంగా నవజాత శిశువుల పరిరక్షణలో నేలబారు ప్రమాణాల్ని, పసికందుల వరస చావుల్ని గర్హించిన న్యాయపాలిక- గర్భిణులు, పురిటికందులకై ఏమేమి వసతులు కల్పిస్తున్నారో వివరాలు పొందుపరచాల్సిందిగా ఉభయ తెలుగు రాష్ట్రాల్ని, కేంద్రాన్ని ఆదేశించింది. దేశంలో మహిళలు, శిశువుల సముద్ధరణకు 'జాతీయ ఆరోగ్య మిషన్' పేరిట ఎంతో చేస్తున్నామనడంలో ఔచిత్యమేమిటని అదనపు సొలిసిటర్ జనరల్ని ఉన్నత న్యాయస్థానం నిగ్గదీయడం సహేతుకమే. ఆ మిషన్‌తోపాటు విఫల చరిత్ర లో ఐసీడీఎస్ (సమీక ృత శిశు అభివ ృద్ధి పథకం) పాత్రా ఉంది. పోషకాహార లోపాలు, నెలలు నిండకముందే ప్రసవాలు, రక్తహీనత, కాన్పు సమయంలో అత్యవసర సేవల కొరత... ఎన్నో సర్కారీ దవాఖానాల్లో వేదనలకు రోదనలకు కలిసికట్టుగా పుణ్యం కట్టుకుం టున్నాయి. బిహార్, యూపీ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, ఝూర?ండ్, అసోమ్‌లకు చెందిన 115 జిల్లాల్లోనే 50 శాతం శిశు మరణాలు సంభవిస్తున్నట్లు కేంద్రం నిరుడు అధికారికంగా వెల్లడించింది. యూపీలోని గోరఖ్‌పూర్ ప్రభుత్వ వైద్యకళాశాల ఆస్పత్రిలో పోయిన ఏడాది అయిదురోజుల వ్యవధిలో 60మంది పిల్లలు అర్ధాంతరంగా ఆక్సిజన్ సరఫరా నిలిచిపోయి విగతజీవులైన ఉదంతం- దేశారోగ్య రంగం ఎంతటి పెనుసంక్షోభంలో కూరుకుపోయిందో లోకానికి చాటింది. టీకాలతో నియంత్రించగల వ్యాధులూ ఏటా అయిదు లక్షల మంది వరకు శిశువుల్ని కబళిస్తున్న దేశంలో, సుస్తీ చేసిన సర్కారీ వైద్య సేవల్ని తెప్పరిల్లజేసే జాతీయ స్థాయి విస్త ృత కార్యాచరణ ఎంత అత్యవసరమో హైకోర్టు ఘాటు స్పందన విశదపరుస్తోంది. భారత రాజ్యాంగంలోని ఇరవై ఒకటో అధికరణ ఈ గడ్డపై కన్ను తెరిచిన ప్రతి పౌరుడికీ జీవించే హక్కును దఖలుపరచింది. రోగులకు చికిత్స అందించడంలో పేద, ధనిక, లింగ, ప్రాంతీయ, కులమత వయోభేదాలకు తావన్నదే ఉండరాదంటూ జాతీయ మానవ హక్కుల సంఘం (ఎన్‌హెచ్ఆర్‌సీ) రూపొందించిన ముసాయిదా- అన్నింటా ఎల్లవేళలా సమానత్వ భావనకు ఎత్తుపీట వేస్తోంది. రోగిని ఛీత్కరించుకున్నా, చికిత్సలో దుర్విచక్షణ కనబరచినా అది అతడి హక్కులకు భంగం వాటిల్లజేయడంగానే పరిగణించాలని ఆ ముసాయిదా ప్రతిపాదిస్తోంది. ఏ రోగికైనా సురక్షిత నీరు, ఆహారం, పారిశుద్ధ్యం, ఇన్‌ఫెక్షన్ల నిరోధం తదితరాలతో కూడిన భద్రమైన చికిత్సను కోరుకునే హక్కు ఉందంటున్నా- దేశంలోని ఎన్ని సర్కారీ ఆస్పత్రుల్లో అటువంటి వాతావరణం నెలకొంది? ప్రపంచవ్యాప్తంగా సగటు జీవితకాలం (71.4 సంవత్సరాలు)తో పోలిస్తే భారతీయుల ఆయుర్దాయం మూడేళ్లు తక్కువ. అంతర్జాతీయంగా పౌరుల సొంత ఆరోగ్య వ్యయం సుమారు 18 శాతంబీ అదే భారత్‌లో 63 శాతం అంటే, ఆ విధంగానూ ప్రజల చేతితుప్పు వదులుతోంది. 70 శాతానికి పైగా వ్యాధుల చికిత్సకు ప్రైవేటు ఆస్పత్రులే శరణ్యమన్నది 2014లో జాతీయ నమూనా సర్వే అధికారిక నిర్ధారణ. కుటుంబ సభ్యులెవరైనా అనారోగ్యం పాలబడితే చికిత్స, మందుల ఖర్చులు భరించలేక దేశంలో ఏటా అయిదున్నర కోట్లమంది పేదరికం కోరల్లో చిక్కుకుంటున్నారన్నది 'బ్రిటిష్ మెడికల్ జర్నల్'లో ప్రచురితమైన అధ్యయన సారాంశం. ఇవన్నీ ఒకే సమస్యకు భిన్న పార్శ్వాలను ఆవిష్కరిస్తున్నాయి. ఏ అస్వస్థత దాపురించినా సత్వరం సజావుగా చికిత్స లభిస్తుందన్న భరోసా పౌరసమాజంలో కొరవడింది. స్థోమత కలిగినవారికి, అప్పో సప్పో చేసి మెరుగైన చికిత్స పొందగోరుతున్నవారికి సైతం- వైద్య రంగాన చొరబడిన క్షీణ ప్రమాణాలు చేదు అనుభవాలు మిగులుస్తున్నాయి. వెరసి, ఎటుచూసినా సేవాలోపాలు, ఘోరవైఫల్యాలు వెక్కిరిస్తున్నాయి!పండిత దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా ఈ నెలలో పట్టాలకు ఎక్కనున్న 'ప్రధానమంత్రి జన్‌ఆరోగ్య అభియాన్' పేదలందరికీ ఉచితవైద్యం ప్రసాదిస్తుందంటున్నా- క్షేత్రస్థాయి స్థితిగతులు స్థిమితపడనివ్వడం లేదు. ఇప్పటికీ ఏడున్నర లక్షలమందికి పైగా డాక్టర్ల కొరత దేశాన్ని పీడిస్తుండగా, ఉన్న వైద్యుల్లో 80 శాతం పట్టణ ప్రాంతాలకే పరిమితం కావడం- గ్రామీణ భారతాన్ని నిలువునా కుంగదీస్తోంది. దేశవ్యాప్తంగా 20 శాతానికి పైగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు, 30 శాతం దాకా సామాజిక ఆరోగ్య కేంద్రాలకు లోటున్నట్లు కేంద్ర మంత్రే అయిదు నెలల క్రితం లోక్‌సభాముఖంగా ప్రకటించారు.

# మార్పు మనలోనే రావాలి! సృష్టిలో కాదు!!



దినములు చెడ్డవి గనుక బహు జాగ్రత్తగా ఉండాలంటూ ఏనాడో చెప్పబడింది. అవును ప్రస్తుతం రోజులు చాలా గడ్డుగ, విపరీత ధోరణితో ఉంటున్నాయి. వినకూడని రీతుల్లో, చూడకూడని రీతుల్లో వాటిని వింటున్నాం. చూస్తున్నాం. ఒక్క ముక్కలో చెప్పాలంటే ఆర్ వి లివింగ్ అన్ ద ఎడ్జ్? చివరి రోజుల్లో ఉన్నామా? అనిపిస్తోంది. ఈ పోకడ ఏమాత్రం క్షేమకరం కాబోదు. అందుకే నేడు ప్రతి ఒక్కరు ఎవరికివారు ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైంది.

నేడు ఎప్పుడు ఏం జరుగుతుందో? ఎవరేం చేస్తారో? ఎవరు ఎట్లా ఉంటారో? చెప్పలేని పరిస్థితులు, విపరీత ధోరణులు. దీనికల్లా ఒకే కారణం క్రమశిక్షణా విలువలు లోపించడమే! ఇవి ఎవరినీ నమ్మని రోజులు, ఒకవేళ నమ్మితే నిండా మునిగే రోజులు. చెప్పేదొకటి చేసేదొకటి, పై మాటలు వేరు లోపల ఆలోచనలు మరో తీరు. మాటలకు, చేతలకు పొంతన లేని పరిస్థితులు. ఈ విధంగా ఊహించలేని రీతుల్లో ఆయా వ్యవహారాలు గమనించబడుతున్నాయి. ఇది చాలా విచారకరం. దురాశ, ఈర్ష్య, అసూయ, ద్వేషం, క్రోధం, కామం, మదం లాంటి దుర్గుణాలతో సమాజంలో ఎక్కువగా నిర్దాక్షిణ్యమైన మనుష్యులు, నిర్లక్ష్యతతో ఉండే వారితో క్రమంగా నిండిపోతుంది. పాతతరం వారి ఆలోచన విధానాలు, ఆచార సాంప్రదాయాలు, సంస్కారాలు క్రమంగా తెరమరుగవుతూ, ఏవో కొత్తవంటూ నేడు పుట్టుకొస్తున్నాయి. ఏమంటే ఇదో ఆధునిక కల్చర్ అంటూ ఒక ముక్తాయింపు. గతం లేనిదే, వర్తమానం లేదు కదా! చరిత్ర లేకుండా భవిష్యత్తు ఎలా ఉంటుంది చెప్పండి. సుగుణాలైన ఓర్పు, ఓదార్పు, దయ, తగ్గింపు ధోరణి, క్రమశిక్షణ లనేవి కనుమరుగవుతున్నాయి. ప్రతి దానిలో స్వార్థపూరిత ఆలోచనలు, క్రియలు గమనించబడుతున్నాయి.

నిజాయితీ, స్వచ్ఛత, జవాబుదారితనం, అంకితభావం, ఇమాందారీ లనేవి పగటిపూట నక్షత్రాల వలె కనబడున్నాయి. ఈ పోకడే కొనసాగితే ఇక మనుగడ కష్టమే! ఇకనైనా వాస్తవ పరిస్థితులను తెలుసుకుంటూ అందరు మసులుకోవాల్సి ఉంది. ఒకరి ప్రవర్తన ఇతరులకు ఆదర్శంగా ఉంటే అదే మంచి నడవడి అవుతుంది. ప్రతివారు తమ తమ జీవితాలను క్రమబద్ధీకరించుకోవడమే క్రమశిక్షణ. దానికి తనంత తాను వాస్తవ పరిస్థితులను తెలుసుకుంటూ స్వయంగా తర్ఫీదు పొందడమే ఏకైక పరిష్కారం మార్గం. అందుకే, మంచి నడవడి కలిగిన జీవితాన్ని



క్రమశిక్షణతో కూడినదై ఉండేటట్లు చేసుకోవటం ప్రతివారి బాధ్యత. ఇది తక్షణ కర్తవ్యం కూడా! అంటే వినయం, విధేయత, నిజాయితీ, న్యాయం, ధర్మం, సత్యంలతో ఇతరులను ఏదో రీతుల్లో ఉపయోగపడటమే! అందరూ మెచ్చుకునే పనులు చేయడం, పరోపకారం, సత్యంలతో జీవితాన్ని గడపడమే పరమార్ధంగా మారాలి. ఉండాలి.

మంచి నడవడి వలన గొప్పతనం వస్తుంది. ఈ గొప్పతనమే మనల్ని పది కాలాలపాటు గుర్తుండి పోయేలా చేస్తుంది. "మంచితనం" ఎక్కడైనా కచ్చితంగా గౌరవించబడుతుంది. అందుకే మంచి నడవడి వ్యక్తిత్వం గలవారు ఇతరులకు ఆదర్శంగా ఉంటూ పుణ్యపురుషులుగా గుర్తించబడుతుంటారు. మంచి నడవడి అనేది మనసుకు సంతృప్తినిస్తుంది. సమాజంలో గౌరవాన్ని ఇస్తుంది. ప్రముఖమైన వ్యక్తిత్వానికి ప్రతీకగా నిలుస్తుంది. గౌరవాన్ని ఇనుమడింప చేస్తుంది. మంచి నడవడితో ఎందరో మహానుభావులు చరిత్రలో నిలిచిపోయారు. మనకు ఆదర్శప్రాయులయ్యారు. అవును మంచి నడవడి గల వ్యక్తులు ఇతరులపై తమ ప్రభావాన్ని చూపిస్తుంటారు. స్ఫూర్తి, ప్రేరణను కలిగిస్తుంటారు. చిరంజీవులుగా జీవిస్తూనే ఉంటారు. మంచివాడు ఎప్పుడూ స్వార్థపరుడుగా ఉండడు. అందుకే పెద్దలంటారు ఎవరి మంచితనం వారిని తప్పక రక్షిస్తుందని! మంచితనం ను మంచిన సుగుణం మరోది లేదు. మంచివారు అందరికీ ఆదర్శప్రాయులుగా మారుతుంటారు.

అయితే, మంచి నడవడి కొంత కష్టనష్టాలకు గురిచేసినా...., మంచినడవడి అనే ఆదర్శానికి కట్టుబడిన ఎందరో కష్టాలను అనుభవించారు. నేనైతే స్వయంగా గమనించాను, అనుభవించాను కూడా! కొన్ని సార్లు మంచితనానికి ఫలితం వంచనేనా అనిపిస్తుంది. కానీ వాస్తవానికి మంచి వారిని దేవుడు తన విధిగా కాపాడుతాడు, ఘనంగా నిలబెడతాడు.

అందుకే, ఈ లోకంలో ఎలా ఉన్నా... దాని పోకడ మరోలా ఉన్నా... అంతః పరిశీలనతో ఎవరికి వారు మారడమే ప్రధానం. కాఠిన్యం, నిర్దాక్షిణ్యం చూపకుండా మనోభావాలను మార్చుకోవాలి. ఎవరికివారు పున:సమీక్షించుకుంటూ మార్పు కై ప్రయత్నించాలి,అప్పుడు నడవడి అనేది కచ్చితంగా అసాధారణంగా ఉంటుంది. ఎవరికివారు నేను మంచిగా మారాలనే దృఢ సంకల్పంతో స్థిర నిశ్చయంతో, నిజాయితీగా ప్రయత్నిస్తే మార్పు సంభవిస్తుంది. మార్పు మొదట మనతోనే, మనలోనే ప్రారంభమవ్వాలి. ప్రకృతి పట్ల, చుట్టుప్రక్కల విషయాల పట్ల, స్పందనతో ప్రవర్తిస్తే అంతర్గత సౌందర్య విలువలు పెంపొందించబడతాయి. సదరు సౌందర్య విలువల గుబాలింపులే సమాజంలో మార్పుకు నాంది అవుతుంది. క్రమ నియమబద్ధమైన జీవితాన్ని గడుపుతూ క్రమశిక్షణను పాటిస్తే క్రమంగా సునాయాసంగా లక్ష్యాన్ని చేరుకోవచ్చు. దీనికి విరుద్ధంగా ప్రవర్తిస్తే-అంటే క్రమశిక్షణ లేకుండా జీవిస్తే ...చుక్కాని లేని నావ వలె, దారం తెగిన గాలిపటం వలె, తాడు లేని బొంగరం వలే ఉంటుంది. సృష్టి ధర్మాలను ఒకసారి పరిశీలిస్తే..... క్రమశిక్షణ ఆవశ్యకత ఏమిటో అర్థమవుతుంది. క్రమశిక్షణ కొరవడడం తోనే అనేక ప్రమాదాలు, విపరీత ధోరణులు, కష్టాలు, నష్టాలు, అవినీతి, అనైతికతలు గమనించబడుతూ అభివృద్ధి అనేది ఆమడ దూరంలోనే ఉండిపోతుంది. క్రమశిక్షణతో ప్రవర్తిస్తే మూడు పూవులు ఆరు కాయలుగా అభివృద్ధి గమనించబడుతుంది. చివరగా కోట్లాది సంవత్సరాల నుండి ఈ అనంత విశ్వంలో, మన భూమి తనకు తాను గా భూభ్రమణం, పరిభ్రమణం, ఋతువులు, రాత్రింబవళ్లు మొదలైనవన్నీ క్రమశిక్షణతో జరిగిపోతుండగా, మనలో ఎందుకు క్రమశిక్షణ విలువలు లోపిస్తున్నాయనేది మిలియన్ డాలర్ల ప్రశ్న! దేవుని అద్భుత సృష్టి యావత్తు క్రమశిక్షణకు లోబడి ప్రవర్తిస్తుండగా... మరి మన సంగతి ఏంటో ఒకసారి ప్రతి వారు ఆలోచించాలి! మంచి రోజులు రావాలంటే ఎవరికి వారు వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకుంటూ బేరీజు వేస్తూ ఎవరికి వారే మారుతూ విజ్ఞతతో ప్రవర్తిస్తేనే మనుగడ. దయతో గమనించండి.

**డాక్టర్ ప్రభు దయాల్**
**మాజీ సెనెట్ సభ్యుడు - కాకతీయ యూనివర్సిటీ**
**జీవిత సభ్యుడు - ఐఏటీఈ**
**ఎంఈఓ - కొత్తగూడెం**

# దళితుల ఐక్యతను కోరిన జాషువ

కాలంతో పోటీ పడి జీవించే మహాకవి గుర్రం జాషువ. ప్రతినిత్యం ప్రజల నాలుకల మీద ప్రతిధ్వనించే జాషువ పద్యాలు ఎప్పుడు చదివినా తాజాగా ఉంటాయి. మానవ మనుగడకు అడ్డు వచ్చే విద్రోహాలను, జీవించే హక్కును కాలరాచే కుట్రలను వ్యతిరేకించి వాటిని ఎదుర్కొనే శక్తి యుక్తులను తన కవిత్వం ద్వారా జాషువ ప్రచారం చేశాడు. విశ్వనాథ, కృష్ణశాస్త్రి, శ్రీశ్రీ లాంటి ఉద్దండ కవి పండితులు ఏర్పరచిన సాహిత్య దృక్పథాలకు భిన్నంగా, ప్రత్యామ్నాయ కవితాతత్వాన్ని ఆవిష్కరించాడు. బుద్ధుడు, క్రీస్తు, మహాత్మాగాంధీ, డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ వంటి మహనీయులు అందించిన ఉమ్మడి భావజాల స్ఫూర్తికి జాషువా కవిత్వం అక్షర దర్పణంగా నిలుస్తుంది. 'అకలంకంబగు హేతువాదము', 'సత్యాన్వేషణాసక్తి', 'సాంఘిక కళ్యాణ పిపాస', దేశభక్తి, దళితుల సర్వతోముఖ ప్రగతి, మహిళాభ్యుదయ చింతన, తదితర అంశాలను ఆయన ఆర్ద్రంగా కవిత్వీకరించాడు. అందువల్ల జాషువ ఈనాటి అస్తిత్వ ఉద్యమాలకు మార్గదర్శిగా కనిపిస్తాడు. వర్తమాన చైతన్యానికి ఊతమిచ్చే ఎన్నో అంశాలను, సమకాలీన సమాజాభివృద్ధికి అవసరమైన సాంస్కృతిక విలువలను జాషువ ఆనాడే తన కవిత్వంలో పొందుపరచి నవయుగ కవి చక్రవర్తిగా విమర్శకుల నీరాజనాలందుకున్నాడు. జాషువ కవిత్వం వెన్నెల తుఫాన్. ఆ వెన్నెల్లో అంటరాని గబ్బిలాలు ఆవేదనతో భాషించాయి. ఆ తుఫాన్‌లో నాలుగు పడగల హైందవ నాగరాజులు ఉలిక్కి పడ్డాయి. ఈ కవికోకిల సాహిత్యం ఒక కన్నీటి సునామీ. అవిచ్ఛిన్నమైన ఆ సృజనవాహిని ఒక్క కుల సమస్య దగ్గరే ఆగిపోలేదు. మనిషిని పీడించే అనేకరకాల సామాజిక, ఆర్థిక, రాజకీయ సమస్యలను తడుముతూ నిమ్నోన్నతాలను సమం చేస్తూ జీవితపు సన్నని పార్శ్వాల్లోగుండా ప్రవహించింది. కులీన వర్గాల ఆధిపత్యం నిరాఘాటంగా కొనసాగుతున్న సాహిత్యంలో తక్షణం కవిగా నిలబడటానికి తొలిదశలో జాషువ పౌరాణిక నాటకాలు రాసినప్పటికీ ఆ ప్రభావం నుండి బయటపడి సామాజిక బాధ్యతతో విశిష్టమైన ఖండ కావ్యాలను, సందేశాత్మకమైన లఘు కావ్యాలను వెలువరించాడు. భారతీయ సమాజంలో వేళ్లూనుకున్న కులపీడనను తీవ్రంగా నిరసిస్తూ ఆయన రాసిన గబ్బిలం కావ్యం గత సహస్రాబ్దిలో వెలువడిన ఐదు గొప్ప పుస్తకాల్లో ఒకటిగా (ప్రముఖ ఆంగ్ల దినపత్రిక పయనీర్ సర్వే ప్రకారం) ప్రఖ్యాతిగాంచింది. గబ్బిలం స్వరూపం దేశారాధన.. స్వభావం దళిత వేదన. ఈ రకమైన అపూర్వ శిల్పవ్యూహంతో రచించడం వల్లనే ఈ కావ్యం సంప్రదాయ పండితులతో పాటు అధునాతన కవులకు కూడా ప్రీతిపాత్రమయిందితెలుగు సాహిత్యంలో ఘనత వహించిన చాలామంది కవులు, రచయితలు వీధిలో తిష్టవేసిన చెత్త గురించి మాట్లాడారు కానీ తమ ఇంటిని ఆవరించిన బూజు గురించి ఏమాత్రం పట్టించుకోలేదు. ఇందుకు భిన్నంగా జాషువ స్వీయ లోపమ్ములను అర్థం చేసుకొని, సాంఘిక దురన్యాయాలను



ఖండిస్తూ గొప్ప సాహిత్యాన్ని సృష్టించాడు. సామాజిక అసమానతలను ఎంత తీవ్రంగా ప్రశ్నించాడో అంతే పదునుగా దళితుల మధ్య రగులుతున్న అంతర్గత ఉప కుల భేదాలను కూడా విమర్శించాడు. 'ఇంటి గుట్టు', 'పంచముడు' వంటి ఖండికలతో పాటు గబ్బిలం తదితర కావ్యాలలో కూడా అనేక సందర్భాలలో ఈ వైరుధ్యాలను తీవ్రంగా వ్యతిరేకించాడు. మాల మాదిగల నడుమ బుసలు కొట్టే కుల, మత శాఖాపరమైన విభేదాలను, వివాదాలను కుండబద్దలు కొట్టినట్లు తన కవిత్వంలో తేటతెల్లం చేశాడు. నిచ్చెనమెట్ల కుల వ్యవస్థలో ఒకరు ఎక్కువ మరొకరు తక్కువ అనే భావనతో అనునిత్యం సంఘర్షణలు రగులుతూనే ఉంటాయి. అణగారినవర్గాలు కూడా దీనికి అతీతం కాదు. ''క ల ద వ ర్మ ( వ ణ వ ం ట ం ా ని త న మాకర్ణింపుమీయిండియాపొలమమందుంగల మాలమాదిగలకున్" అంటూ జాషువ సామాజికరోగాన్ని గూర్చి తెలియజేశాడు. ఇలాంటి పెను రోగంతోనే మాలమాదిగలు పరస్పరం దూషించుకుంటున్నారని, కృష్ణులు, క్రీస్తులు ఎంతమంది దేవుళ్ళు జన్మించినా ఈ రెండు జాతుల మధ్య ఐక్యతను సాధించలేరని జాషువ ఆవేదన చెందాడు. అంతఃకలహాలలో సతమతమవుతూ సమాజంలో తమకు జరుగుతున్న అన్యాయాలను వారు ఎదిరించలేక పోతున్నారని జాషువ మథన పడ్డాడు. "పంచముల లోన మాదిగవాడ నేను/ పంచమీయులలో మాలవాడతండు/ ఉభయులము క్రైస్తవ మతాన నొదిగినాము/ సోదరత గిట్టుబాటు కాలేదు మాకు" అని దళితుల మధ్య ఉన్న వైషమ్యాలను జాషువ నిరసించాడు. 'సిగ్గు విడిచి హెచ్చు తగ్గుల కోసమై తన్నుకొనుట మాకు తప్పు గాదు" అని వ్యంగ్యంగా నిందించాడు. 'బియేలె మేలు' విద్యాబిరుదుల్ సాధించామని గర్వపడే మాలలు, మాదిగలు కుల మహాలోభంతో, తగాదాలతో తెగలుగా విడిపోతున్నారని జాషువ ఆవేదన చెందాడు. 'కులకక్ష్యాభ్రష్ట దుర్జాతి' అని తన జాతి జనులను ఆయన తీవ్రంగా మందలించాడు. "మాల యేసుక్రీస్తు, మాదిగలకు గాడు / మాదిగేసుక్రీస్తు మాకూ గాడు" అంటూ కరుణామయునికి కూడా వర్ణ పంకిలము పులుముతున్నారని, 'కాకులందు మాలకాకి, మాదిగ కాకి' వారి విరోధములను బహిర్గతం చేస్తున్నాయని ఇరువర్గాలను చూసి ఆ కవిచక్రవర్తి విస్మయంతో బాధ పడ్డాడు. ప్రాబల్య వర్గాల, సవర్ణ హిందువుల ఆధిపత్యాన్ని అవహేళన చేస్తున్నారు కానీ దళితులు తమ తప్పులను తెలుసుకోవటం లేదని జాషువ హితవు చెప్పాడు. రోదసీలోకి కూడా సునాయాసంగా ప్రయాణం చేసే ప్రజ్ఞాశాలియైన మానవుడు 'పరస్పర విద్వేష విషాద చండశిఖ'ను ఆర్పలేక పోతున్నాడని వ్యాఖ్యానించాడు. "చండా లత్వంబొక పక్క/ గుండెలు తిని వేయుచుండ గొప్పల కొరకై/ యొండొరులుకలహమాడుచు/ నుండెదరా" అని జాషువ దళితుల దయనీయమైన పరిస్థితిని సూటిగా దూషించాడు. బహుజనుల మధ్య రగులుతున్న అంతర్గత వైషమ్యాలను కూడా జాషువ విమర్శించాడు. "మా చాకలి వారు మంగలియు జాతుల గొప్పదనాల కోసమై /బాకులు బట్టి నిల్చెదరు పంచమజాతియున్ రెండు ముక్కలై/ తాకదు ముట్టదని' దళితులతో పాటు బహుజనులకు ఆయన లెక్కలేని చివాట్లు పెట్టాడు. ఒక్కొక్క కులానికి ఒక్కొక్క పదవి కట్టబెట్టటం ద్వారా ఆ కుల చైతన్యాన్ని నీరుగార్చ వచ్చునని రాజకీయ నాయకులు భావిస్తారని, ఈ పదవుల వలలో చిక్కుకోవద్దని దళితులకు జాషువ సూచించాడు. "ఐకమత్య బలవద్ఘన రజ్జువు నుండి భిన్నమై తొలగిన నూలు పోగులకు తోరపు చిక్కులు రాకపోవునే" అని జాషువ హెచ్చరించాడు. జాషువ కవిత్వం వెన్నెల తుఫాన్. ఆ వెన్నెల్లో అంటరాని గబ్బిలాలు ఆవేదనతో భాషించాయి. ఆ తుఫాన్‌లో నాలుగు పడగల హైందవ నాగరాజులు ఉలిక్కిపడ్డాయి. ఈ కవికోకిల సాహిత్యం ఒక కన్నీటి సునామీ. అవిచ్ఛిన్నమైన ఆ సృజనవాహిని ఒక్క కుల సమస్య దగ్గరే ఆగిపోలేదు. మనిషిని పీడించే అనేకరకాల సామాజిక, ఆర్థిక, రాజకీయ సమస్యలను తడుముతూ నిమ్నోన్నతాలను సమం చేస్తూ జీవితపు సన్నని పార్శ్వాల్లోగుండా ప్రవహించింది.



# ఎందుకీ నిరీక్షణ

**భక్తి**

మానవ జీవితకాలమంతా కర్మయోగంతో ముడివడి ఉంటుంది. ప్రతి ఒక్కరూ కర్మఫలితాల్ని ఆశించడం సర్వసాధారణ విషయమైనా, అవి వెంటనే అందవు. కొన్ని పనులు దీర్ఘకాలంలో, మరికొన్ని స్వల్పకాలంలో ఫలితాలనిస్తుంటాయి. వాటి కోసం నిరీక్షణ మనిషికి తప్పనిసరి. దాన్ని 'ఎదురుచూపు'గా చెబుతారు. ఆధ్యాత్మిక జగత్తులో, భగవంతుడి అనుగ్రహ ప్రాప్తికి భక్తుల్లో ఎడతెగని నిరీక్షణ కనిపిస్తుంది. అది ఒక్కోసారి విసుగు పుట్టించేలా, వేదన కలిగించేలా ఉంటుంది. రామకృష్ణ పరమహంస 'భవతారిణి' అనుగ్రహం ప్రాప్తిస్తుందని ఎంతో ఆర్తిగా ఎదురుచూసేవారు. నిరీక్షణలో భాగంగా అనేక ఉపాసనలు, పద్ధతులను ఆయన అవలంబించేవారు. భగవంతుడి అనుగ్రహం సిద్ధించడమన్నది ఒకవిధంగా జీవితకాల నిరీక్షణ ఫలితమే! శ్రీరామ దర్శనం కోసం ఎంతోకాలం నిరీక్షించింది శబరి. ఆయన అరణ్యవాసం ఆమె పాలిట వరంగా మారింది. వనవాటికలో రాముడికి భక్తిపూర్వక ఆతిథ్యమిచ్చిన ఆమె ధన్యురాలైంది. కొన్ని అనాలోచిత, ఆవేశపూరిత నిర్ణయాలు సైతం ఇతరుల్ని భరింప శక్యంగాని నిరీక్షణకు గురిచేస్తాయి. స్వార్థపూరితమైన కైకేయి కోరిక, ఆమె తనయుడు భరతుణ్ని ఎంతో నిరీక్షింపజేసింది. ఆయన పద్నాలుగు సంవత్సరాలు తన అన్న శ్రీరామచంద్రుడి రాక కోసం ఎదురుచూసేలా చేసింది. లక్ష్మణుడి భార్య ఊర్మిళ, తన నిరీక్షణ కాలమంతా నిద్రలో వెళ్లబుచ్చాల్సి వచ్చింది. ఎవరి నిరీక్షణ కాలమైనా బాధ, అయోమయం, ఆందోళన, అస్థిరత్వాలకు కారణమవుతుంది. మనసును పలు విధాల కుంగదీస్తుంది. మనిషికి ఆత్మవిశ్వాసం, నమ్మకం అవసరం. కర్మాచరణల పట్ల అతడికి స్థిరచిత్తం ఉండాలి. అప్పుడు ఎంత నిరీక్షణ అయినా అంతగా బాధించదు. మనోభారాన్ని దరిచేర నివ్వదు. అందుకే- ప్రతి పనినీ హృదయపూర్వకంగా, ఆత్మీయంగా పూర్తిచేయాలంటారు ఆధ్యాత్మిక తత్వవేత్తలు. అర్థం లేని నిరీక్షణ-కాలాన్ని వ్యర్థపరుస్తుంది. ఆలోచనల భారాన్ని పెంచుతుంది. అదే నిరీక్షణ విపరీతమైతే, మనోవైకల్యం కలిగిస్తుంది. అందువల్ల నిరీక్షణ కాలాన్ని ఇతర వ్యాపకాల వైపు మళ్లించడం ఎంతో ఉత్తమం. మహాపురుషులు సమాజంలో చైతన్యవంతమైన మార్పును ఆశిస్తారు. అందుకు నిరంతరం శ్రమిస్తుంటారు.

## డ్రైఫ్రూట్స్ నానబెట్టాలా



ఎండుఫలాల్లో పోషకాలు సమృద్ధిగా ఉంటాయి.వీటిని తినడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనా లుసమకూరు తాయి. అయితే, కొన్ని డ్రైఫ్రూట్స్‌నుతినడానికి ముందు నీళ్లలో నానబెట్టడం మంచిది.ఇలాచేయడం వల్ల వాటిలో పోషక విలువ పెరుగుతుంది. తేలిగ్గా అరిగిపోతాయి. మరికొన్నిటినేమో నానబెట్టకుండానే తినేయాలి.

ఎండుద్రాక్ష..తియ్యదనానికి ప్రసిద్ధిచెందిన ఎండుద్రాక్షలు శక్తిప్రదాతలు. వీటిని నీళ్లలో నానబెట్టి తింటే జీర్ణవ్యవస్థ ఆరోగ్యానికి ఎంతో మంచిది. నీళ్లలో నానబెట్టడం వల్ల ఎండుద్రాక్షలు మళ్లీ హైడ్రేట్ అవుతాయి. దీంతో తేలిగ్గా అరిగిపోతాయి. మలబద్ధకం నివారణలో సాయపడతాయి. పైగా నానబెట్టిన ఎండుద్రాక్షలో ట్లగ్లైసిమిక్ ఇండెక్స్ కూడా తక్కువగా ఉంటుంది. కాబట్టి, రక్తంలో చక్కెర స్థాయులు కొంచెం అదుపులో ఉంటాయి.

బాదం..ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రొటీన్లు, అత్యవసరమైన విటమిన్లకు బాదం ప్రసిద్ధి. రాత్రిళ్లు బాదం పప్పును నీళ్లలో నానబెట్టడం మంచిది. ఇలాచేసి తింటే మన శరీరంలో అరుగుదలకు దోహదపడే ఎంజైమ్‌లు చురుకుదనం పొందుతాయి. ఇంకా విటమిన్ ఇ, మెగ్నీషియం లాంటి పోషకాలు శరీరానికి అందే పరిమాణం పెరుగుతుంది. బాదంపప్పును నీళ్లలో నానబెట్టడం వల్ల వాటిలో ఫైటిక్ ఆమ్లం మోతాదు తగ్గుతుంది. ఇది ఎక్కువగా ఉంటే మన శరీరం విటమిన్లను అరిగించుకునే సామర్థ్యం తగ్గుతుంది. కాబట్టి నానబెట్టిన బాదం తినాలి. ముఖ్యంగా జీర్ణ సమస్యలు ఉన్నవాళ్లు ఇలాచేస్తే మంచిది.

# వాళ్లకు ఆమే గ్రాండ్‌మాస్టర్




ఇద్దరు పిల్లలు గ్రాండ్‌మాస్టర్లు. వారి ఆటోగ్రాఫ్‌ల కోసం అభిమానులు ఎగబడుతుంటే ఆ తల్లి కళ్ల వెంట ఆనంద భాష్పాలు వస్తున్నాయి. న్యూస్ ఛానళ్లు పోటీ పడి ఇంటర్వ్యూలు తీసుకుంటుంటే ఆ తల్లి మనసు ఆనందంతో నిండిపోతోంది. అక్కాతమ్ముడు ఇద్దరూ గ్రాండ్‌మాస్టర్ హోదాలు పొందడం చరిత్రలో ఇదే మొదటిసారి. చెన్నైకు చెందిన ప్రజ్ఞానంద,వైశాలిల విజయం వెనక వారి తల్లి నాగలక్ష్మి కృషి ఎంతో ఉంది.

పిల్లలు ఆటల్లో రాణించాలంటే మంచి శిక్షణ ఒక్కటే సరిపోదు. పిల్లల కెరీర్‌ను తీర్చిదిద్దడంలో పేరెంట్స్ పాత్ర కీలకం. నిత్యం వారి వెంటే ఉంటూ వాళ్లకు కావలసినవన్నీ సమకూర్చి పెట్టాలి. ఆ బాధ్యతలను సక్రమంగా నెరవేర్చి పిల్లలిద్దరినీ ఉన్నత శిఖరాల్లోకి చేర్చింది నాగలక్ష్మి. బాల్యంలో ప్రజ్ఞానంద చేయిపట్టుకుని క్లాసులకు తీసుకువెళ్లేది. ఇప్పటికీ అంతర్జాతీయ మ్యాచుల కోసం విదేశాలకు వెళుతుంటే తోడుగా ఉంటోంది. ఒత్తిడి దరిచేరకుండా చూస్తూ విజయాలు సాధించేలా చేస్తోంది. ఎక్కడికి వెళ్లినా ఇంటి దగ్గర తయారుచేసిన ఆహారాన్ని మాత్రమే కుమారుడికి అందిస్తుంది.

ఇందుకోసం ఒక ఇండక్షన్ స్టవ్, రైస్‌కుక్కర్, కొన్ని మసాల పదార్థాలను తన వెంట తీసుకెళుతుంది. ఎక్కడ ఆడేందుకు వెళ్లినా ఇంటి భోజనం తప్పక అందేలా చూస్తుంది ఆ తల్లి. బయటి ఆహారం తింటే ఆరోగ్యం చెడిపోతుందనేది ఆమె భయం. "మంచి ఆహారం అందిస్తేనే మెదడు చురుకుగా పనిచేస్తుంది" అని అంటారామె. పిల్లలు సైతం అమ్మ చేతి వంటను మాత్రమే తినడానికి ఇష్టపడతారు. అందుకే కష్టం అనుకోకుండా సామగ్రిని తరలించి వంట చేసి పెడుతూ ఉంటుంది. "ప్రోటీన్ ఆహారం అందించడంపై ఎక్కువ దృష్టి పెడతాను. పిల్లలిద్దరూ వెజిటబుల్ సాంబార్‌ను బాగా ఇష్టపడతారు" అని చెబుతారు నాగలక్ష్మి.

**బాధ్యతంతా తనపైనే...**

నాగలక్ష్మి గృహిణి. ఆమె భర్త బ్యాంకు మేనేజర్‌గా పనిచేస్తున్నారు. ఆయన ఉద్యోగ బాధ్యతలతో బిజీగా ఉండేవారు. దాంతో పిల్లల బాధ్యతలను ఆమె తీసుకున్నారు. ఎక్కడ టోర్నమెంట్ జరిగినా పిల్లలను తీసుకుని వెళ్లిపోతారు. ఆమె కష్టం వృథా పోలేదు. పిల్లలిద్దరూ చదరంగంలో ఉన్నత శిఖరాలకు చేరుకున్నారు. వారిని చూసి దేశం మొత్తం గర్విస్తోంది. వైశాలి ముందుగా చదరంగం నేర్చుకునేందుకు ఆసక్తి చూపింది. ఆ తరువాత ప్రజ్ఞానంద సైతం చెస్‌పై ఆసక్తి పెంచుకున్నారు. ఇద్దరూ ఒకే ఆటను కెరీర్‌గా ఎంచుకోవడం పట్ల కుటుంబ సభ్యులు మొదట్లో అభ్యంతరం చెప్పారు. తరువాత వాళ్లే గొప్ప మద్దతును అందించి పిల్లల విజయంలో కీలక పాత్ర పోషించారు. "ప్రజ్ఞానందను శిక్షణ కోసం రోజూ తీసుకొచ్చే వారు. అతను ఆడుతున్నప్పుడు ఒక మూలన కూర్చుని ప్రార్థన చేస్తుండేవారు. కొడుకు ఆట పూర్తయ్యే వరకు ఆమె ప్రేయర్ చేసే వారు.

ప్రజ్ఞానంద ఆడటానికి కూర్చుంటే చాలు తను ప్రేయర్ చేసేది" అని చెన్నైకి చెందిన బ్లూమ్ చెస్ అకాడమీ కోచ్ త్యాగరాజన్ చెప్పుకొచ్చారు. త్యాగరాజన్ ప్రజ్ఞానందకు మొదటి కోచ్‌గా ఉన్నారు. ప్రజ్ఞానంద ప్రపంచ ప్రసిద్ధ చెస్ ఆటగాడు మాగ్నస్ కార్ల్‌సెన్‌తో ఫైనల్ మ్యాచ్ ఆడుతున్నప్పుడు ఆమె పక్కనే నిలుచుని ఉంది. ప్రతి పురుషుడి విజయం వెనక ఒక మహిళ ఉంటుంది అన్న నానుడిని నిజం చేస్తూ, ప్రజ్ఞానంద వెంట ఉండి ఎలాంటి ఒత్తిడి లేకుండా చేసి, విజయతీరాలకు చేరుకునేలా చేసింది. హంగేరీలో జరిగిన చెస్ ఒలింపియాడ్‌లో వైశాలి, ప్రజ్ఞానందలిద్దరూ బంగారు పతకాలు గెలుచుకున్న టీమ్‌లో భాగంగా ఉన్నారు. ఇది ఎంతో ఆనందాన్నిచ్చిందని అంటారు నాగలక్ష్మి. "పిల్లలిద్దరూ బంగారు పతకాలు గెల్చుకోవడం చాలా సంతోషంగా ఉంది. నా ఆనందాన్ని పంచుకోవడానికి మాటలు రావడం లేదు" అని మ్యాచ్ అనంతరం తన సంతోషాన్ని పంచుకున్నారు నాగలక్ష్మి.

అమేజింగ్ చెస్ మామ్

పిల్లలతో హంగేరీ వెళ్లిన నాగలక్ష్మి అక్కడ లెజెండరీ చెస్ ప్లేయర్ సుసాన్ పొల్గర్‌ను కలుసుకున్నారు. ఈ విషయాన్ని పొల్గర్ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా పంచుకున్నారు. "ఇద్దరు చెస్ సూపర్‌స్టార్‌ల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన 'అమేజింగ్ చెస్ మామ్'ని కలుసుకున్నాను" అని పొల్గర్ రాసుకొచ్చారు. పిల్లల కెరీర్ కోసం తన చిన్న చిన్న సంతోషాలను కూడా వదులుకున్నారు.

"ఇంట్లో పిల్లలు చెస్ ఆడుకుంటే డిస్టర్బ్ కాకూడదని టీవీ కూడా పెట్టే దాన్ని కాదు. ఇంట్లో పిన్ డ్రాప్ సైలెంట్ ఉండేలా చూసే దాన్ని.

ఇంటికి ఎవరైనా వస్తే పార్కింగ్ ప్రదేశానికి వెళ్లి మాట్లాడి పంపే దాన్ని. అలాంటి వాతావరణం వాళ్లకు కల్పించేదాన్ని. అప్పుడే ఏకాగ్రతతో ఆడేవారు" అని అంటారు నాగలక్ష్మి. ఎంతో మంది మహిళలకు స్ఫూర్తిగా నిలుస్తోన్న నాగలక్ష్మిని మనమూ అభినందిద్దామా!




# అధిక బరువు తగ్గాలంటే.. వీటిని తినాలి..!



అధిక బరువుతో నానా అవస్థలు పడుతూ రోజూ వ్యాయామం చేయడం, తిండి తగ్గించడం వంటి పద్ధతులను చాలా మంది ఫాలో అవుతున్నారు. ఈ క్రమంలో ఒక్కోసారి ఆహారం విషయంలో కఠిన నియమాలను పాటిస్తున్నారు. అయితే దీనికితోడు కింద ఇచ్చిన పలు ఆహార పదార్థాలను కూడా నిత్యం తింటుంటే దాంతో ఒంట్లో ఉన్న కొవ్వు కరిగిపోతుంది. తద్వారా అధిక బరువు తగ్గుతారు. పొట్ట కూడా కరిగిపోతుంది. మరి ఆ ఆహార పదార్థాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందామా..!

**1. బాదం పప్పు**

బాదం పప్పులో మన శరీరానికి కావల్సిన కీలక పోషకాలు ఉంటాయి. ముఖ్యంగా వీటిలో ఉండే విటమిన్ ఇ అధిక బరువును తగ్గించేందుకు పనికొస్తుంది. నిత్యం గుప్పెడు బాదం పప్పును నీటిలో నానబెట్టి తింటే ఫలితం ఉంటుంది.

**2. చిరుధాన్యాలు**

శరీరంలో ఉన్న కొవ్వును వేగవంతంగా కరిగించడంలో చిరుధాన్యాలు ప్రముఖ పాత్ర వహిస్తాయి. కాబట్టి వీటిని ఆహారంలో భాగం చేసుకోవాలి. రాగులు, సజ్జలు, జొన్నలు వంటివి ఈ కోవకు చెందుతాయి.

**3. కొబ్బరి నూనె**

కొబ్బరి నూనె శరీర బరువును తగ్గించడంలో శక్తివంతంగా పని చేస్తుంది. దీంట్లో ఉండే పోషకాలు శరీర జీవక్రియను పెంచుతాయి. శక్తి వినియోగాన్ని రెట్టింపు చేస్తాయి. కాబట్టి బరువు తగ్గించుకోవాలనుకునే వారు తినే ఆహార పదార్థాల తయారీలో కొబ్బరి నూనె వాడడం చాలా మంచిది.

**4. మిరియాలు**

మన శరీరంలో ఉండే కొవ్వు పదార్థాలను కరిగించే సామర్థ్యం మిరియాలకు ఉంది. మిరియాలలో ఉండే క్యాప్సైసిన్ అనే సమ్మేళనం ఆక్సిడేషన్ అనే ప్రక్రియ ద్వారా శరీరంలో ఉండే కొవ్వు పదార్థాలను కరిగిస్తుంది. అంతేకాకుండా, జీవక్రియను పెంచటం ద్వారా క్యాలరీలు ఖర్చు అయ్యేలా చేస్తుంది. దీంతో అధిక బరువు తగ్గుతారు.

**5. ద్రాక్ష పండ్లు**

కొవ్వు కరిగించే అద్భుత ఆహార పదార్థంగా ద్రాక్షపండ్లని చెప్పవచ్చు. ఇవి జీవక్రియను పెంచి శరీరంలో అదనంగా ఉండే కొవ్వు పదార్థాలను కరిగేలా చేస్తాయి. అంతేకాకుండా, ఈ పండ్లు ఫైబర్ (పీచు)ను కలిగి ఉండి, రక్తంలోని గ్లూకోజ్ స్థాయిలను ఆరోగ్యకర స్థాయిలో ఉండేలా చేస్తాయి. వ్యాయామం చేయడంతో పాటు వీటిని తింటుంటే త్వరగా బరువు తగ్గుతారు.

## సోషల్ లైఫ్‌లో డాక్టరేట్ పొందాలంటే?



డ్యూయల్ సిమ్ ఫోన్లే కాదు.. డబుల్.. ట్రిబుల్ సోషల్ మీడియా అకౌంట్‌లు.. వాడేస్తున్నారు. టైమ్ దొరికితే చాలు స్వైప్ చేస్తూనే ఉంటారు.. లైక్‌లు కొడుతూనే ఉంటారు.. కామెంట్‌ల కంపోజింగ్ చూస్తే కళ్లు తిరగాల్సిందే.. అట్లుంటది మనోళ్ల సోషల్ మీడియా వాడకం. కానీ, ఎప్పుడో.. ఎక్కడినుంచో.. సింపుల్‌గా '..' అంటూ ఓ మెసేజ్ వస్తుంది. దానికి మీరు రిట్కప్లై ఇస్తారు. అది మొదలు.. వర్చువల్ వరల్డ్‌లో ఓ యూటర్న్ వస్తుంది. అక్కడ ఆగిపోకుండా.. ముందుకు వెళ్లారంటే ఊహించని ట్విస్టులు ఎదురవుతాయి. వాటి పర్యవసానాలు ఎలా ఉంటాయంటే..

తెలియని వ్యక్తి నుంచి వచ్చిన సందేశాన్ని.. సందేహించకుండా, స్పందిస్తే

అప్పటి వరకూ కష్టపడి కూడబెట్టుకున్న సంపాదన హరించుకుపోవచ్చు.

సిన్సియర్‌గా నిలబెట్టుకున్న మీ క్యారెక్టర్‌పై మచ్చ పడొచ్చు.

రాత్రి పగలు చదివి తెచ్చుకున్న ఉద్యోగం ఊడిపోవచ్చు.

ప్రాణంగా ప్రేమించే భార్య మిమ్మల్ని వదిలిపెట్టొచ్చు.

బెస్ట్ ఫ్రెండ్ శత్రువుగా మారొచ్చు.

'.. ఏంటి? ఇంతలా భయపెట్టేస్తున్నారు!!' అని సందేహించొద్దు. ఇవే కాదు.. ఎంతో క్లిష్టమైన సమస్యలు సోషల్ లైఫ్‌లో చాలామందికి ఎదురవుతున్నాయి. తెలిసీ, తెలియక చేసిన చిన్నచిన్న తప్పిదాలు.. ఎన్నో సమస్యల్ని మోసుకొస్తున్నాయి. అందుకే%ౌ% సోషల్ మీడియాలో ఠీవిగా, స్మార్ట్‌గా ముందుకు సాగాలంటే? ఇవిగో ఈ చిట్కాల్ని ఫాలో అయిపోండి. అప్పుడు మీరు సోషల్

**లైఫ్‌లో డాక్టరేట్ సాధించినట్టే!**

ఆన్‌లైన్ ఎఫైర్స్‌ని మేనేజ్ చేయడానికి కొన్ని పరిధుల్ని నిర్ణయించుకోవాలి. ఎన్ని సమస్యలు వచ్చినా.. అయినవారితో పంచుకోవాలే తప్ప ఆన్‌లైన్ పరిచయస్తులతో షేర్ చేయొద్దు. రియల్ లైఫ్‌లో ఫ్రెండ్ చెప్పే హాయ్.. వర్చువల్‌గా వచ్చిన ఫ్రెండ్ రిక్వెస్ట్ ఒకటి కాదని గుర్తుంచుకోండి.

ట్రోల్స్ పొంచి ఉన్నాయ్..

రియల్ కాదుగా.. వర్చువల్ లైఫే కదా అని ఏది కనిపిస్తే దానికి వెంటనే స్పందించొద్దు. వెనకా ముందు ఆలోచించాలి. కనిపించిన కంటెంట్‌కి సంబంధించిన పూర్వాపరాల్ని పరిశీలించాలి. ఒకవేళ ఏదైనా సున్నితమైన అంశంగా అనిపిస్తే.. అంతే సెన్సిటివ్‌గా స్పందించాలి. సోషల్ మీడియాలో అభిప్రాయాల్ని చెప్పడం ఓ ఆర్ట్‌గా భావించాలి. అంతేకాదు.. ఎవరైనా ఏదైనా పోస్ట్ పెడితే దానిపై స్పందించడం వరకూ ఒకేగానీ.. చర్చ జరపడం మానుకోవాలి. నలుగురూ నాలుగు రకాలుగా మాట్లాడేందుకు మీరు ఊతంగా మారొద్దు.

సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన కంటెంట్‌ని వ్యక్తిగతంగా స్వీకరించడం మానుకోవాలి. అప్పుడే నెగెటివ్ ఆలోచనలు రాకుండా ఉంటాయి. కంటెంట్ ఏదైనా మంచి తీసుకుని చెడును పక్కకు పెట్టాలి. నోరు జారితే ఎలా వెనక్కి తీసుకోలేమో.. సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన కంటెంట్ కూడా అంతే! ఒక్కసారి పోస్ట్ చేశాక.. మన చేయి దాటి వెళ్లిపోతుంది. అందుకే రాసే భాషపైనే కాదు.. ఫొటోలు.. వీడియోలనూ నిశితంగా పరిశీలించి పోస్ట్ చేయండి. అప్పుడే మీరు ట్రోలర్స్ బారిన పడకుండా ఉంటారు.

**ఎక్కడ తగ్గాలో తెలియాలి**

అభిప్రాయాల్ని పంచుకోవడానికే సోషల్ వీడియా వేదికల్ని ఎంచుకుంటాం. పలు అంశాలపై అభిప్రాయాలను పంచుకుంటాం. ఈ క్రమంలో కొన్నిసార్లు అర్థవంతమైన చర్చలు జరగొచ్చు. ఇంకొన్ని సార్లు గాలివాటంగా మారొచ్చు. అలాంటి సందర్భాల్లో చర్చ నుంచి తెలివిగా పక్కకు జరగడం మంచిది. మన వ్యూ పాయింట్స్‌ని బలం చెప్పాలి. మరో విషయం ఏంటంటే.. ఏదైనా అంశంపై అందరూ రెస్పాండ్ అవుతున్నారని మీరూ స్పందించొద్దు. మీకు తెలిస్తేనే దానిపై మాట్లాడండి. గుర్తుంచుకోండి.. మీ స్పందన మరో నలుగురిని ఆలోచింపజేసేలా ఉండాలి. అప్పుడే మీ ప్రొఫైల్‌కి ఫాలోవర్స్, ఫ్యాన్స్ పెరుగుతారు. ఇంకో విషయం ఏంటంటే.. మూడ్ బాగోకపోతే సోషల్ మీడియా వైపు వెళ్లకండి. డిప్రెషన్‌లో ఉన్నప్పుడు మీరు చేసే పోస్టులు భవిష్యత్తులో చిక్కులు తేవచ్చు.ఆన్‌లైన్ ఎఫైర్స్‌తో జాగ్రత్త

ఇంట్లో ఫ్యామిలీ సభ్యుల్ని దాటుకుని సోషల్ మీడియా సభ్యుల్ని కూడగట్టుకుంటున్నాం. పేరు, ఫొటో, ప్రొఫైల్ తప్ప మరే ఇతర ప్రూఫ్‌లు లేకుండానే ఫ్రెండ్స్‌ను నెట్‌వర్క్‌గా పెట్టుకుంటున్నాం. రోజంతా ఎన్నో విషయాల్ని పోస్ట్ చేస్తూ పంచుకుంటున్నాం. ఈ క్రమంలోనే కొన్నిసార్లు వ్యక్తిగతమైనవి కూడా షేర్ చేసుకుంటుంటారు. వాటిని ఆసరాగా చేసుకుని జరుగుతున్న మోసాలు ఎన్నో. అందుకే ఈ ఆన్‌లైన్ ఎఫైర్స్‌ని మేనేజ్ చేయడానికి కొన్ని పరిధుల్ని నిర్ణయించుకోవాలి. ఎన్ని సమస్యలు వచ్చినా.. అయినవారితో పంచుకోవాలే తప్ప ఆన్‌లైన్ పరిచయస్తులతో షేర్ చేసుకోవద్దు. రియల్ లైఫ్‌లో ఫ్రెండ్ చెప్పే హాయ్.. వర్చువల్‌గా వచ్చిన ఫ్రెండ్ రిక్వెస్ట్ ఒకటి కాదని గుర్తుంచుకోండి. ఒంటరిగా అనిపిస్తే సోషల్ మీడియా వైపు చూడొద్దు.. ఫ్యామిలీ, ఫ్రెండ్స్ దగ్గరికి వెళ్లండి. ఎందుకంటే.. ఒంటరిగా ఉన్నప్పుడు తప్పులు దొర్లే అవకాశం ఉంటుంది. ఈ పరిస్థితుల్లో చేసే వీడియో చాట్‌లు, పోస్టు చేసే ఫొటోలు, మాట్లాడే కాల్స్.. మీతోపాటు మీ కుటుంబానికీ ఇబ్బందులు తెచ్చిపెట్టొచ్చు.

**కుటుంబమే కరెక్ట్**

మనకు ఏ కష్టం వచ్చినా.. కళ్లు కుటుంబం వైపే చూడాలి. వారి నుంచే బలం పొందాలి. ఒకవేళ ఇప్పటికే ఆన్‌లైన్ ఎఫైర్స్‌తో సతమతం అవుతున్నట్లయితే.. ఫ్యామిలీ సపోర్ట్ తీసుకోండి. నిపుణుల్ని సంప్రదించి సలహాలు, సూచనల్ని పాటించండి. సోషల్ మీడియా అనేది మనలోని కళాత్మక ఆలోచనలు పంచుకునే వేదిక మాత్రమే! అంతేకానీ కంట్రోల్ లేని లైఫ్‌ని లీడ్ చేయడానికి అవకాశంగా దాన్ని ఎంచుకోవద్దు. ప్రొఫైల్‌ని క్రియేట్ చేసుకున్నప్పుడే పరిధుల్ని రాసుకోవాలి. జీవిత లక్ష్యాన్ని చేరుకునే క్రమంలో సోషల్ మీడియాని ఓ సోర్స్‌గా వాడుకోవాలి. విలువైన కంటెంట్‌ని క్రియేట్ చేయాలి. 'పవర్ ఆఫ్ డేటా' అనే ఫార్ములా మర్చిపోకుండా సోషల్ లైఫ్‌లో సక్సెస్‌ఫుల్‌గా ముందుకు సాగిపోవాలి.

# మెడలో మందిరం






దేవుడికి మెడలోనూ గుడి కడుతున్నారు డిజైనర్లు. 'టెంపుల్ లాకెట్లు' నగల డిజైన్లలో కొత్త ట్రెండ్ ఇప్పుడు. దేవుడి ప్రతిమ ఏదైనా.. దాని చుట్టూ ముచ్చటైన మందిరాన్ని పోలిన నిర్మాణం ఉండటం వీటి ప్రత్యేకత. శిల్ప కళకు దీటుగా నగిషీలు చెక్కుతున్నారు. అందమైన స్తంభాలు, ముచ్చటైన గోపురాలను ఆభరణాల్లో ఆవిష్కరిస్తున్నారు. లక్ష్మి, గణపతి, కృష్ణుడు, శివుడు, వేంకటేశ్వరుడు.. ఇలా రకరకాల దేవతా ప్రతిమలు ఉంటున్నాయి ఇందులో. ముఖ్యంగా లక్ష్మీదేవికి సంబంధించి బోలెడు డిజైన్లు వస్తున్నాయి. మందిరం ఆకృతుల్లో అయితే లెక్కకు మిక్కిలి వెరైటీలు దొరుకుతున్నాయి. యాంటిక్ ఫినిష్‌తో చోకర్లు, హారాలు, నెక్లెస్‌లు.. ఇలా అన్నిటిలోనూ వస్తున్నాయి. పచ్చలు, కెంపులు, వజ్రాలు, ముత్యాలు పొదిగినవే కాదు.. నగకు ప్రత్యేక లుక్ తీసుకు వచ్చేలా బీడ్స్ తరహాలోనూ టెంపుల్ లాకెట్లు రూపొందుతున్నాయి. కొన్ని మందిరాలు త్రీడీ తరహాలో ఉంటే, కొన్ని అచ్చమైన మండపంలా చదరంగా ఉంటున్నాయి.

# త్వరలో పెరగనున్న సిమెంట్ ధరలు!




**న్యూఢిల్లీ- నవభూమి:** సిమెంట్ ధరలు భగ్గుమనే అవకాశాలనున్నాయి. గత కొన్ని రోజులుగా నిలకడ స్థాయిలో ఉన్న ధరలు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడు, నాలుగో త్రైమాసికాల్లో వీటి ధరలు పెంచేందుకు కంపెనీలు సిద్ధమవుతున్నాయని సెంట్రమ్ నివేదిక వెల్లడించింది.తొలి ఆరు నెలల్లో అత్యధికంగా వర్షాలు కురియడంతో డిమాండ్ భారీగా పడిపోయిందని, రెండో అర్ధభాగం నాటికి డిమాండ్ 5 శాతంగా ఉంటుందని, దీంతో కంపెనీలు సిమెంట్ ధరలను పెంచేందుకు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలిపింది.సార్వత్రిక ఎన్నికల తర్వాత కొత్తగా ఏర్పడిన ప్రభుత్వ వ్యయాలు ఆలస్యం కావడం, రుతుపవనాల ప్రభావంతో ఈ ఏడాది అత్యధికంగా వర్షాలు కురియడం డిమాండ్‌పై పిడుగు పడినట్లు అయింది. దక్షిణాదితోపాటు ఉత్తర, సెంట్రల్ ప్రాంతాల్లో సిమెంట్‌కు డిమాండ్ లేకపోవడంతో ఏడాది ప్రాతిపదికన డిమాండ్ 20 శాతం వరకు పడిపోయిందని తెలిపింది. ఇదే సమయంలో భవిష్యత్తులో డిమాండ్ ఉంటుందన్న అంచనాతో కంపెనీలు తమ ప్లాంట్ల సామర్థ్యాన్ని భారీగా పెంచుకున్నాయి కూడా.





## ఆర్ఎస్ బ్రదర్స్ దసరా ఆఫర్లు

R.S. Brothers™

**హైదరాబాద్- నవభూమి:**కస్టమర్లకు పెద్దపీట వేయటంలో ఎప్పుడూ ముందుండే ఆర్ఎస్ బ్రదర్స్..దసరా పండుగను పురస్కరించుకొని పలు ఆఫర్లను అందుబాటులోకి తీసుకొచ్చింది.స్త్రీలకు, పురుషులకు, చిన్నారులకు సంబంధించిన పలు రకాల వస్త్రాలను తగ్గిం పు ధరతో విక్రయిస్తున్నట్లు, అలాగే హెచ్‌డీఎఫ్‌సీ క్రెడిట్, డెబిట్ కార్డుతో కొనుగోళ్లు జరిపి ఈఎంఐ చెల్లింపులు జరిపేవారికి రూ.10 వేల వరకు ఇన్‌స్టంట్ డిస్కౌంట్ ఇస్తున్నది.దసరా సందర్భంగా నయా కలెక్షన్లతో పట్టుచీరలు, మెన్స్‌వేర్, కిడ్స్ వేర్ దుస్తులు విక్రయిస్తున్నట్లు, ఈ సదావకాశాన్ని కొనుగోలుదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## సౌత్ ఇండియాలో ప్రత్యేక డిస్కౌంట్లు

SOUTH INDIA shopping mall

**హైదరాబాద్-నవభూమి:** పట్టు చీరలు, మెన్స్‌వేర్, కిడ్స్‌వేర్‌పై సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ దసరా పండుగకు భారీ ఆఫర్లను ఇస్తున్నట్టు సంస్థ యాజమాన్యం తెలిపింది. 'నంబర్‌వన్ షాపింగ్ నంబర్ వన్ సేవింగ్', షరతు లేని ఆఫర్లు, అధికమైన సేవింగ్స్‌తో కస్టమర్లకు హృదయ పూర్వక స్వాగతం తెలుపుతున్నట్టు పేర్కొంది.కస్టమర్ల కోసం శారీస్‌వేర్, మెన్స్‌వేర్, లేడిస్ వెస్ట్రన్ వేర్, కిడ్స్ వేర్, చూడీదార్స్, లెహంగాస్, లెగ్గింగ్స్, గౌన్లు, బ్రాండెడ్ లేడీస్ వేర్‌లో లేటెస్ట్ ట్రెండ్‌కు అనుగుణంగా దసరా, దీపావళి సందర్భంగా ప్రతిరోజూ అద్భుతమైన కలెక్షన్లను అతి తక్కువ ధరకే అందిస్తున్నామని తెలిపారు. హెడీఎఫ్‌సీ బ్యాంక్ డెబిట్ కార్డు, క్రెడిట్ కార్డు ఈఎంఐపై, రూ. పదివేల వరకు ఇన్‌స్టంట్ డిస్కౌంట్ ఇస్తున్నట్టు సంస్థ యాజమాన్యం వెల్లడించింది.


# కమిషన్ కొట్టు సబ్సిడీ పట్టు.. ఆర్థిక శాఖలో దళారుల దాదాగిరి!




**హైదరాబాద్-నవభూమి:** రాష్ట్రంలో నూతన పరిశ్రమను ఏర్పాటుకు సంబంధించి మీకు రావాల్సిన సబ్సిడీలు పెండింగులో ఉన్నాయా..! అయితే చింతించాల్సిన అవసరం లేదు. సబ్సిడీ ఎప్పటి నుంచైనా ఉండని.. మీరు అమ్యామ్యాలు ముట్టచెప్పితే సరిపోతుంది.. మీకన్నా ముందు సబ్సిడీ అందుకోవాల్సిన వారు ఎంత మందైనా ఉండని ముందు మీ బ్యాంక్ ఖాతాలో సబ్సిడీలు జమవుతాయి. అయితే ఇందుకోసం మీరు ఆర్థిక మంత్రిత్వ శాఖలో పలుకుబడి ఉన్న దళారులకు 7 శాతం నుంచి 8 శాతం వరకు ముట్టజెప్పాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఈ విషయం పరిశ్రమ వర్గాల్లో హాట్‌టాపిక్‌గా మారింది. సబ్సిడీ పొందాలంటే కమీషన్ ఇచ్చుకోవాల్సిందేనని వారు అల్టిమేటం జారీ చేస్తున్నారు. లేకపోతే మీ నంబర్ రావడానికి ఎన్ని రోజులైనా వేచి చూడకతప్పని పరిస్థితి.లంచాలు ఇచ్చుకోలేని చిన్న, చితక సంస్థల యజమానులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. అసలే ఆర్థిక కష్టాలతో నత్తనడకన సాగుతున్న వ్యాపారాలకు సబ్సిడీ చెల్లించకపోకపోవడంతో కొన్ని పరిశ్రమలు మూతపడ్డాయి కూడా. అసలే సబ్సిడీ అంతంత మాత్రంగానే ఉండగా..ఆపై కమీషన్ల రూపంలో మరో 8 శాతం వరకు చెల్లిస్తే తమకు మిగిలేది ఏమీ ఉండదని వారు వాపోతున్నారు. ఇందుకు సంబంధించి కొన్ని వివరాలు..నగర శివార్లలోని ఓ పారిశ్రామికవేత్తకు రావాల్సిన రూ. 30 లక్షల సబ్సిడీ రెండేండ్లుగా పెండింగ్‌లో ఉంది. ఈ సబ్సిడీ వస్తదని ముందుగానే ఊరంతా అప్పులు చేశారు. చివరకు ఇటు సబ్సిడీ రాలేదు..మరోవైపు అప్పులపై వడ్డీలు భారీగా పెరిగాయి. చివరకు చేసేదేమి లేకపోవడంతో మధ్య దళారీని కలుసుకొని 7 శాతం కమీషన్ ఇస్తానని మాట్లాడుకున్నారు. ఒప్పందం ప్రకారం సదరు దళారీకి ముందే చెక్కులు ఇచ్చాడు. పక్షం రోజుల్లో తనకు రావాల్సిన సబ్సిడీ తన ఖాతాలో జమైంది. ఆ వెంటనే దళారీకి నగదు ఇచ్చి తన చెక్కులు వాపస్ తీసుకున్నాడు.నగరానికి కూతవేటు దూరంలో ఉన్న ఓ పారిశ్రామికవాడలో యూనిట్ ఏర్పాటుచేసుకున్న మరో పారిశ్రామికవేత్తకు రూ. 20 లక్షల సబ్సిడీ మూడేండ్లుగా పెండింగ్‌లో ఉంది. సదరు వ్యాపారవేత్త దళారితో మాట్లాడుకొని 8 శాతం కమీషన్ ఇచ్చేందుకు ఒప్పుకున్నాడు. అడ్వాన్స్‌గా రూ. 50 వేలు సమర్పించుకున్నాడు. పది రోజుల్లో సబ్సిడీ విడుదలైంది. అనంతరం మిగిలిన మొత్తాన్ని కూడా ఇచ్చాడు.ఇవి మచ్చుకి కొన్ని మాత్రమే. 'నాకు తెలిసిన ఐదుగురు పారిశ్రామికవేత్తలకు గత మూడు-నాలుగేళ్లుగా పెండింగ్‌లో ఉన్న సబ్సిడీ ఇటీవలే విడుదలయ్యాయి. దళారీలతో ఎంతో సులభంగా, వేగవంతంగా సబ్సిడీలు అందుకోవచ్చును. రావాల్సిన సబ్సిడీ అధికంగా ఉంటే ఎక్కువ మొత్తం చెల్లించాల్సి ఉంటుందని' అని ఓ పారిశ్రామికవేత్త పేర్కొన్నాడు. టీఎస్ ఐపాస్ చట్టంలో భాగంగా టీ-ఐడియా, టీ-ప్రైడ్ స్కీమ్‌లకు సంబంధించి కొంతకాలంగా సుమారు రూ. 3,500 కోట్ల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయి. బకాయిలన్నీ విడుదల చేస్తామని సీఎం సహా మంత్రులు వివిధ సందర్భాల్లో ప్రకటించినప్పటికీ అది సాకారం కాలేదు. ఈ నేపథ్యంలో దొంగచాటుగా సబ్సిడీ బకాయిలు విడుదల చేసుకోవచ్చునని పరిశ్రమ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతున్నది. ఆర్థిక శాఖకు చెందిన ప్రముఖులతో సంబంధాలున్న కొందరు దళారులు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. అయితే, ఇందులో ఆరోపణలకు తావులేకుండా ఉండేందుకు తెలంగాణ ఇండస్ట్రియల్ హెల్త్ క్లీనిక్ లిమిటెడ్(టీఐహెచ్‌సీఎల్)ను పావుగా వాడుకుంటున్నట్లు సమాచారం.నష్టాల్లో కూరుకుపోయి న యూనిట్లను అధ్యయనం చేసి వాటిని కొనసాగించే విధంగా తగిన సూచనలు, సలహాలు ఇచ్చేందుకు టీఐహెచ్‌సీఎల్‌ను గతంలో ఏర్పాటు చేశారు. కాగా, సబ్సిడీ బకాయిలు విడుదల చేసేందుకుగాను ముందుగా టీఐహెచ్‌సీఎల్ నుంచి నష్టాల్లో ఉన్నట్లు ధృవపత్రం పొంది, దాని ఆధారం చేసుకొని సబ్సిడీలు విడుదల చేస్తున్నట్లు తెలిసింది. సహజంగా రాయితీలు సీనియారిటీ ఆధారంగా విడుదల చేస్తారు. దీని ప్రకారం ముందుగా పరిశ్రమ పెట్టుకున్నవారికి ముందుగా సబ్సిడీ విడుదల చేయాల్సి ఉంటుంది.అయితే, ఈ దళారుల దందాలో సీనియారిటీతో పనిలేకుండానే సబ్సిడీలు విడుదలవుతుండటం విశేషం. ఎంతోమంది మూడు-నాలుగేళ్లుగా పెండింగ్‌లో ఉన్నవారిని కాదని, ఇటీవలే పరిశ్రమ ఏర్పాటు చేసుకున్నవారికి కూడా సబ్సిడీలు అందుతుండటం విశేషం. బకాయిల వివరాలను ఇదివరకే పరిశ్రమల శాఖ ప్రభుత్వానికి పంపింది. పరిశ్రమల శాఖలోని కొందరు అధికారులు కూడా దళారులతో కుమ్మక్కై సబ్సిడీల విడుదలలో కీలకపాత్ర పోషిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**రాయితీలు ఇలా..**

రాష్ట్రంలో పరిశ్రమలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో గత కేసీఆర్ ప్రభుత్వం పెద్ద ఎత్తున రాయితీలు ఇచ్చింది. టీ-ఐడియా కింద జనరల్ కేటగిరికి, టీ-ప్రైడ్ కింద ఎస్సీ, ఎస్టీ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు సబ్సిడీ ఇవ్వనున్నట్లు గత ప్రభుత్వం ప్రకటించింది. టీ-ఐడియా కింద భూమిని కొనుగోలు చేసినవారికి 100 శాతం స్టాంప్ డ్యూటీ రీయింబర్స్‌మెంట్‌తోపాటు భూమి విలువలో 25 శాతం(గరిష్ఠంగా రూ.10 లక్షలు) రాయితీ, సొంత భూమిలో యూనిట్ పెట్టుకునేవారికి కన్వర్షన్ చార్జీల్లో 25 శాతం(గరిష్ఠంగా రూ.10 లక్షలు) రాయితీ ఇచ్చేవారు. దీంతోపాటు ఐదేండ్లపాటు రూపాయికే విద్యుత్ సరఫరా, దీనికి సంబంధించి చెల్లింపులు జరిపిన వారికి రీయింబర్స్‌మెంట్ కింద 15 శాతం పెట్టుబడి రాయితీ(గరిష్ఠంగా రూ.20 లక్షలు), ఐదేండ్లపాటు వ్యాట్, ఎస్‌జీఎస్టీ మాఫీ చేయనున్నారు. అలాగే ఐదేండ్లపాటు పావలావడ్డీ పథకం కింద చెల్లించిన వారికి రీయింబర్స్‌మెంట్ చేసుకునే అవకాశం కూడా కల్పించింది. ఎస్సీ, ఎస్టీల కోసం ప్రవేశపెట్టిన టీ-ప్రైడ్ కింద కూడా పెట్టుబడి రాయితీ 35 శాతం (గరిష్ఠంగా రూ.75లక్షలు) రాయితీ ఉంది. దీంతోపాటు మహిళలకు మరో ఐదు శాతం అదనంగా రాయితీలు లభించనున్నాయి.

## పశ్చిమ 'బేర్'.. టాప్-9 సంస్థల ఎం-క్యాప్ రూ.4.7 లక్షల కోట్లు హారీ.. రిలయన్స్, హెచ్డీఎఫ్సీ బ్యాంకులకు భారీ నష్టం..!




**న్యూఢిల్లీ- నవభూమి:**మధ్యప్రాచ్యంలో ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య నెలకొన్న భౌగోళిక ఉద్రిక్తతలతో గతవారం దేశీయ స్టాక్ మార్కెట్లలో ట్రేడింగ్ ముగిసిన తర్వాత టాప్-10 సంస్థల్లో తొమ్మిది సంస్థలు తమ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.4,74, 906.18 కోట్లు కోల్పోయాయి. స్టాక్ మార్కెట్ల లీడర్ రిలయన్స్ ఇండస్ట్రీస్ తోపాటు హెచ్డీఎఫ్సీ బ్యాంకు మార్కెట్ క్యాపిటలైజేషన్ భారీగా నష్టపోయాయి. ఈ నెల రెండో తేదీన గాంధీ జయంతి సందర్భంగా స్టాక్ మార్కెట్లకు సెలవు. దీంతో ఈ వారంలో బీఎస్ఈ బెంచ్ మార్క్ సెన్సెక్స్ 3,883.4 పాయింట్లు (4.53 శాతం) నష్టంతో ముగిసింది.

రిలయన్స్ ఇండస్ట్రీస్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.1,88,479.36 నష్టపోయి రూ.18,76,718.24 లక్షల కోట్లకు చేరుకుంది. హెచ్డీఎఫ్సీ బ్యాంక్ ఎం-క్యాప్ రూ.72,919.58 కోట్లు కోల్పోయి రూ.12,64,267.35 కోట్లకు పరిమితమైంది. భారతీయ ఎయిర్ టెల్ ఎం-క్యాప్ రూ.53,800.31 కోట్లు నష్టపోయి రూ.9,34,104.32 కోట్లకు చేరుకోగా, ఐసీఐసీఐ బ్యాంక్ ఎం-క్యాప్ రూ.47,461.13 కోట్ల పతనంతో రూ.8,73,059.59 కోట్లకు పరిమితమైంది.భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.33,490.86 కోట్ల పతనంతో రూ.6,14,125.65 కోట్ల వద్ద స్థిర పడింది. హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్) ఎం-క్యాప్ రూ. 27,525.46 కోట్లు నష్టంతో రూ. 6,69,363.31 కోట్లకు పరిమితమైంది. ఐటీసీ ఎం-క్యాప్ రూ.24,139.66 కోట్లు పతనమై రూ. 6,29,695.06 కోట్ల వద్ద ముగిసింది. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) ఎం-క్యాప్ రూ. 21,690.43 కోట్ల నుంచి రూ.15,37,361.57 కోట్లకు పడిపోయింది. భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ) మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.5,399.39 కోట్లు కోల్పోయి రూ.7,10,934.59 కోట్ల వద్ద ముగిసింది. ఇన్ఫోసిస్ ఎం-క్యాప్ రూ.4,629.64 కోట్ల నుంచి రూ. 7,96,527.08 కోట్లకు పెరిగింది. గతవారం ట్రేడింగ్ ముగిసిన తర్వాత అత్యంత విలువ గల కంపెనీగా రిలయన్స్ ఇండస్ట్రీస్ నిలవగా, తర్వాతీ స్థానాల్లో టీసీఎస్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్, భారతీ ఎయిర్ టెల్, ఐసీఐసీఐ బ్యాంకు, ఇన్ఫోసిస్, భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ), హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్), ఐటీసీ, ఎల్ఐసీ నిలిచాయి.

## బంగారం ధరలకు కళ్లెం.. ఇవాళ ఎంత పలుకుతోందంటే



**న్యూఢిల్లీ- నవభూమి:**గత కొంత కాలంగా హెచ్చుతగ్గులకు లోనవుతున్న బంగారం ధరలకు కళ్లెం పడింది. నిన్నటిలాగే ఆదివారం కూడా బంగారం ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయి. రానున్న రోజుల్లో పెళ్లిళ్ల సీజన్. బంగారం, వెండి ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని బులియన్ మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. దేశీయంగా 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.71,200, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.77,670గా ఉంది. దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం.

హైదరాబాద్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.71,200 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.77,670 పలుకుతోంది.

విజయవాడలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.71,200 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.77,670 ఉంది.

ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.71,350 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.77,820 ఉంది.

చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.71,200 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.77,670 పలుకుతోంది.

ముంబయిలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.71,200 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.77,670 వద్ద కొనసాగుతోంది.

బెంగళూరులో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.71,200 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.77,670 పలుకుతోంది.

కోల్‌కతాలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.71,200 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.77,670 ఉంది.

కేరళలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.71,200 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.77,670 ఉంది.

**స్థిరంగా వెండి ధరలు..**

బంగారంతోపాటు వెండి ధరలూ స్థిరంగా కొనసాగుతున్నాయి. ఆదివారం కిలో వెండి ధర రూ.97,000 వద్ద ఉంది. శనివారం కిలో వెండి ధర రూ.94,900 ఉంటే ఇప్పుడు రూ.97 వేలకు చేరుకుంది.

## సిట్రోన్ అండ్ జీప్ ఇండియా.. ఫెస్టివ్ ఆఫర్లు.. ఇవీ ప్రత్యేకతలు..!



**న్యూఢిల్లీ- నవభూమి:** ప్రముఖ కార్ల తయారీ కంపెనీలు సిట్రోన్ జీప్ దసరా పండుగ సందర్భంగా కస్టమర్లకు స్పెషల్ ఆఫర్లు ప్రకటించాయి. ఈ నెల ఒకటో తేదీ నుంచి 31 వరకూ ఫెస్టివ్ క్యాంపెయిన్ ఆఫర్లు అందుబాటులో ఉంటాయి. ఈ ఆఫర్లలో స్పెషల్ సర్వీసులు, డిస్కౌంట్లు, సేల్స్ తర్వాత సర్వీసులపై ఎక్స్ క్లూజివ్ డిస్కౌంట్లు ఉన్నాయి.సిట్రోన్ ఇండియా ఫ్రీ ఫెస్టివ్ చెకప్స్ ఆఫర్ చేసింది. ఫెస్టివ్ కేర్ కార్నివాల్‌లో భాగంగా కార్ కేర్ ట్రీట్ మెంట్‌పై లేబర్ చార్జీల్లో 15 శాతం రాయితీ, సెలెక్టెడ్ యాక్సెసరీలపై 50 శాతం, సెలెక్టెడ్ మర్చండైజ్ పై 30 శాతం వరకూ రాయితీ అందిస్తుంది. నాలుగు టైర్ల రీప్లేస్ మెంట్ తోపాటు ప్రతి కొనుగోలుపై రూ.1000 మర్చండైజ్ యాక్సెసరీస్ కూపన్ అందిస్తోంది.జీప్ ఇండియా సైతం ఫెస్టివ్ సీజన్ లో భాగంగా ఫ్రీ ఫెస్టివ్ చెకప్ ఆఫర్లు అందిస్తున్నది. సెలెక్టెడ్ విడి భాగాలు, లేబర్ చార్జీలపై 10 శాతం రాయితీ ఆఫర్ చేసింది. అలాగే కార్ కేర్ ట్రీట్ మెంట్ పై15 శాతం చార్జీలు, సెలెక్టెడ్ యాక్సెసరీలపై 30 శాతం డిస్కౌంట్, సెలెక్టెడ్ మర్చండైజ్ మీద 50 శాతం రాయితీ ఆఫర్ చేస్తోంది. కొత్త కస్టమర్లు రూ.2000 విలువైన మర్చండైజ్ కూపన్ అందిస్తుంది.

## మీకు పీఎం కిసాన్ యోజన 18వ విడత డబ్బులు రాలేదా.. అయితే ఇలా చేయండి

**న్యూఢిల్లీ- నవభూమి:**దేశవ్యాప్తంగా రైతుల నిరీక్షణ ఎట్టకేలకు ముగిసింది. ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన18వ విడత డబ్బులు శనివారం (అక్టోబర్ 5, 2024న) విడుదలయ్యాయి. ఈ పథకం కింద ఒక్కో రైతు ఖాతాలో రూ.2 వేలు పంపిణీ చేశారు. ఈ విడతలో మొత్తం దాదాపు రూ.20 వేల కోట్లు బదిలీ అయ్యాయి. ఈసారి 9 కోట్ల మందికిపైగా రైతుల ఖాతాలకు నగదు బదిలీ అయింది. అదే సమయంలో ఈ డబ్బును ఇంకా అందుకోని కొంతమంది రైతులు కూడా ఉన్నారు. అయితే వారు కొన్ని పనులను చేయడం ద్వారా మళ్లీ మనీ పొందే ఛాన్స్ ఉంటుంది. అందుకోసం ఏం చేయాలనే విషయాలను ఇక్కడ తెలుసుకుందాం.మీరు ఈ పథకం ప్రయోజనాలను పొందేందుకు దరఖాస్తు చేసి, ఇన్‌స్టాల్‌మెంట్‌ను అందుకోకపోతే, భయపడాల్సిన అవసరం లేదు. దీని కోసం మీరు కిసాన్ యోజన హెల్ప్‌లైన్ నంబర్‌ను సంప్రదించవచ్చు. పథకానికి సంబంధించిన ప్రతి సమస్యకు మీరు పరిష్కారం పొందుతారు. మీ పరిస్థితిని తెలియజేస్తూ లేదా pmkisan-funds@gov.inకి మెయిల్ పంపండి. ప్రతినిధితో నేరుగా మాట్లాడేందుకు మీరు హెల్ప్‌లైన్ నంబర్ 011-24300606 లేదా 155261కి కాల్ చేయవచ్చు. టోల్ ఫ్రీ ఎంపిక కోసం కిసాన్ బృందంతో కనెక్ట్ కావడానికి 1800-115-526కు డయల్ చేయండి.

## భారత్ మార్కెట్లో 2024-బీఎండబ్ల్యూ ఎం4 సీఎస్ ఆవిష్కరణ.. ఇవీ స్పెషిఫికేషన్స్..!




**న్యూఢిల్లీ- నవభూమి:** ప్రముఖ లగ్జరీ కార్ల తయారీ సంస్థ బీఎండబ్ల్యూ ఇండియా.. దేశీయ మార్కెట్లో ఆల్ న్యూ ఎం4 సీఎస్ కారు ఆవిష్కరించింది. దీనిధర రూ.1.89 కోట్లు (ఎక్స్ షోరూమ్) పలుకుతుంది. ఇది కంప్లీట్‌లీ బిల్ట్ అప్ (సీబీయూ) మోడల్‌గా లభిస్తుంది. ఆసక్తి గల వారు బీఎండబ్ల్యూ డీలర్ల వద్దకు వెళ్లి ఈ కారు బుక్ చేసుకోవచ్చు. జీటీ రేస్ కార్స్ గుర్తుకు వచ్చేలా ఎల్లో డే టైం రన్నింగ్ లైట్ ఐకాన్స్ తోపాటు రీ డిజైన్డ్ ఎల్ఈడీ హెడ్ ల్యాంప్స్, కిడ్నీ గ్రిల్లె, గర్నీ స్టైల్ స్పాయిలర్, సీఎఫ్ఆర్పీ డిఫ్యూజర్, టైటానియం ఎగ్జాస్ట్ సిస్టమ్ విత్ ఫోర్ టెయిల్ పైప్స్, ప్రామాణికంగా ప్రీసియస్ సీఎస్ఎల్ స్టైల్ లేజర్ టెయిల్ లైట్స్, ఫ్రంట్‌లో 19 అంగుళాల యాక్సిల్, రేర్‌లో 20 అంగుళాల వీల్స్ ఉంటాయి.

బీఎండబ్ల్యూ ఎం4 సీఎస్ మోడల్ కారులో రెడ్ కలర్ పెయింట్ గల కాలిపర్స్ తోపాటు ఎం-కాంపౌండ్ బ్రేక్స్ ప్రామాణికంగా ఉంటుంది. ఎం కార్బన్ సిరామిక్ బ్రేక్స్ ఆప్షనల్‌గా అందిస్తుంది. ఈ కారు ఫోర్ వీల్ డ్రైవ్ ఎం ఎక్స్ డ్రైవ్ తోపాటు ఎంట్విన్ పవర్ టర్బో టెక్నాలజీతో కూడిన 4.0 లీటర్ల సిక్స్ సిలిండర్ ఇన్ లైన్ ఇంజిన్ విత్ ఎం-ట్విన్ పవర్ లభిస్తుంది. ఈ ఇంజిన్ గరిష్టంగా 550 హెచ్పీ విద్యుత్, 650 ఎన్ఎం టార్క్ వెలువరిస్తుంది. కేవలం 3.4 సెకన్లలో 100 కి.మీ వేగంతో దూసుకెళ్తుందీ కారు. ఎం డ్రైవర్ ప్యాకేజీలో వస్తున్న స్పెషల్ ఎడిషన్ కారు గంటకు 302 కి.మీ వేగంతో ప్రయాణిస్తుంది. 8-స్పీడ్ స్టెప్ట్రోనిక్ సస్పెన్షన్ (ఆఫర్ గా అడాప్టివ్ సస్పెన్షన్) ఉంటాయి.

బీఎండబ్ల్యూ ఎం4 సీఎస్ కారు బీఎండబ్ల్యూ లైవ్ కాక్ పట్ ప్రొఫెషనల్ తోపాటు బీఎండబ్ల్యూ హెడ్ అప్ డిస్ ప్లే ఇన్ కన్‌జంక్షన్, రీ డిజైన్డ్ ఎంట్రీ స్క్రీన్ ఆఫర్ చేస్తున్న అడ్వాన్స్‌డ్ డిస్ ప్లే అండ్ ఆపరేటింగ్ సిస్టమ్, హెడ్ అప్ డిస్ ప్లే, స్మార్ట్ ఫోన్ ఇంటిగ్రేషన్, ఫ్రంట్ అండ్ రేర్‌లో సెన్సర్లతోపాటు పార్క్ డిస్టెన్స్ కంట్రోల్ యాక్టివ్ ప్రొటెక్షన్ , పార్క్ అసిస్టెంట్, హార్మాన్ కార్డోన్ సరౌండ్ సౌండ్ సిస్టమ్ తదితర ఫీచర్లు ఉంటాయి.

## అప్ గ్రేడెడ్ కేటీఎం 200 డ్యూక్ ఆవిష్కరణ.. రూ.2.03 లక్షల నుంచి షురూ..!

**న్యూఢిల్లీ- నవభూమి:** ప్రముఖ ప్రీమియం టూ వీలర్స్ తయారీ సంస్థ కేటీఎం.. తన పాపులర్ కేటీఎం200 డ్యూక్ అప్ గ్రేడెడ్ మోటారు సైకిల్ భారత్ మార్కెట్లో ఆవిష్కరించింది. కొత్తగా 5-అంగుళాల కలర్డ్ టీఎఫ్‌టీ డిస్ ప్లేతో వస్తున్న ఈ మోటారు సైకిల్ ధర రూ.2,03,412 (ఎక్స్ షోరూమ్) పలుకుతుంది. కేటీఎం200 డ్యూక్ అప్ గ్రేడెడ్ మోటారు సైకిల్ లో వాడిన టీఎఫ్‌టీ డిస్ ప్లేను థర్డ్ జనరేషన్ కేటీఎం 390 డ్యూక్ నుంచి తీసుకొచ్చారు. స్మార్ట్ ఫోన్ కనెక్టివిటీతోపాటు అన్ని రకాల బైక్ ఫంక్షన్స్ కోసం న్యూ స్విచ్ క్యూబ్ అండ్ ఫోర్ వే మెనూ స్విచ్చెస్‌తో కూడిన బాండెడ్ గ్లాస్ డిస్ ప్లే ఉంటుంది. బ్లూటూత్ ద్వారా కేటీఎం మై రైడ్ యాప్ యూజ్ చేస్తూ ప్లే మ్యూజిక్, ఇన్ కమింగ్ ఫోన్ కాల్స్ స్వీకరణ, యూజ్ టర్న్ బై టర్న్ నేవిగేషన్ తదితర కనెక్టివిటీ ఫంక్షన్లను వినియోగించుకోవచ్చు.సూపర్ మోటో ఏబీఎస్ మోడ్‌లో వస్తోంది కేటీఎం 200 డ్యూక్ మోటారు సైకిల్. రైడర్లు లెఫ్ట్ హ్యాండిల్ బార్ మౌంటెడ్ మెనూ స్విచ్ వినియోగించి ఆర్పీఎం షిఫ్ట్/ లిమిట్ నియంత్రించవచ్చు. డార్క్ థీమ్డ్ , ఆరంజ్ థీమ్డ్ డిస్ ప్లే మధ్య 5-అంగుళాల కలర్డ్ టీఎఫ్టీ డిస్ ప్లే పరివర్తన చెందుతుంది.

## సేవల రంగం కుదేలు

**న్యూఢిల్లీ- నవభూమి:** దేశీయ సేవా రంగ కార్యకలాపాలు గత నెలలో దారుణంగా పడిపోయాయి. సెప్టెంబర్‌లో 10 నెలల కనిష్ఠానికి దిగజారినట్టు శుక్రవారం విడుదలైన హెచ్ఎస్‌బీసీ ఇండియా సర్వీసెస్ బిజినెస్ యాక్టివిటీ ఇండెక్స్ నెలవారీ సర్వేలో తేలింది. ఆగస్టులో ఈ సూచీ 60.9గా ఉంటే.. సెప్టెంబర్‌లో 57.7కే పరిమితమైంది. గత ఏడాది నవంబర్ తర్వాత ఈ స్థాయిలో గణాంకాలు పతనం కావడం ఇదే తొలిసారి.నీరసించిన వ్యాపారం, అమ్మకాలు: గత నెల కొత్తగా జరిగే వ్యాపార కార్యకలాపాలు బాగా తగ్గుముఖం పట్టాయని, అంతర్జాతీయ అమ్మకాలు సైతం పడిపోయాయని, ఉత్పాదకత కూడా క్షీణించిందని ఈ పర్చేజింగ్ మేనేజర్స్ ఇండెక్స్ (పీఎంఐ)లో స్పష్టమైంది. అందుకే ఈ ఏడాదిలో మొదటిసారి 60 కంటే తక్కువకు స్కోర్ దిగజారినట్టు హెచ్ఎస్‌బీసీ ఇండియా ప్రధాన ఆర్థికవేత్త ప్రంజుల్ భండారి చెప్పారు. కాగా, మార్కెట్‌లో తీవ్రమైన పోటీ, ధరల ఒత్తిళ్లు, వినియోగదారుల ప్రాధాన్యతలో మార్పులు వంటివి ఇండెక్స్ వృద్ధిలో పతనానికి కారణమైనట్టు ఈ సందర్భంగా ఆయన అభిప్రాయపడ్డారు.



## స్నానానికి వెళ్లి నదిలో మునిగిపోయిన ఐదుగురు చిన్నారులు మృతి



**న్యూఢిల్లీ– నవభూమి:** ఆదివారం ఉదయం ఏడుగురు పిల్లలు స్నానం కోసం నీటిలో దిగారని, వారంతా లోతు ప్రాంతంలోకి వెళ్లడంతో ఒక్కసారిగా మునిగిపోయారని చెబుతున్నారు. విషయం తెలిసిన స్థానికులు గాలింపు చర్యలు చేపట్టి ఐదు మృతదేహాలను వెలికితీశారు. స్నానానికి వెళ్లి నదిలో మునిగిపోయిన ఐదుగురు చిన్నారులు మృతి పాట్నా: బీహార్ లోని రోహ్‌టాస్ జిల్లా తుంబ గ్రామంలో ఘోర విషాదం చోటుచేసుకుంది. సోనె నదిలో స్నానం చేస్తుండగా ఏడుగురు విద్యార్థులు నీటిలో మునిగిపోయారు. వీరిలో ఐదుగురు మృత్యువాత పడ్డారు. తక్కిన ఇద్దరు చిన్నారుల కోసం గాలిస్తున్నారు. ఈ పిల్లలందరూ ఒకే కుటుంబానికి చెందిన వారని అధికారులు తెలిపారు. ఆదివారం ఉదయం ఏడుగురు పిల్లలు స్నానం కోసం నీటిలో దిగారని, వారంతా లోతు ప్రాంతంలోకి వెళ్లడంతో ఒక్కసారిగా మునిగిపోయారని చెబుతున్నారు. విషయం తెలిసిన స్థానికులు గాలింపు చర్యలు చేపట్టి ఐదు మృతదేహాలను వెలికితీశారు. మరో ఇద్దరి కోసం గాలిస్తున్నారు. కాగా, తామంతా స్నానానికి దిగినప్పుడు ఒక పిల్లవాడు మునిగిపోతుంటే అతన్ని కాపాడేందుకు తాము నీటిలోకి దిగామని, అయితే తాము కూడా నీటిలోకి జారిపోవడంతో ఏదోవిధంగా తప్పించుకుని బయటకు వచ్చామని గోలు కుమార్ అనే ప్రత్యక్ష సాక్షి తెలిపాడు. ఐదుగురు పిల్లలను ప్రాణాలతో కాపాడలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశాడు.

## వ్యాపారి జాడ గల్లంతు.. బ్రిడ్జిపై డ్యామేజీ అయిన కారు





**మంగళూరు–నవభూమి:** కర్ణాటకలోని ప్రముఖ వ్యాపారవేత్త బీఎం ముంతాజ్ అలీ ఆదివారం ఉదయం నుంచి కనిపించకుండా పోవడం, ఆయన బీఎండబ్ల్యూ కారు ఒక బ్రిడ్జి వద్ద బాగా డ్యామేజ్ అయి కనిపించడం కలకలం సృష్టించింది. దీనిపై మంగళూరు పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

మంగళూరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మెయిదీన్ బవ సోదరుడైన ముంతాజ్ అలీ ఆదివారం తెల్లవారుజామున 3 గంటలలో తన ఇంటి నుంచి కారులో బయలుదేరాడని, 5 గంటల సమయానికి కులూర్ వంతెన వద్ద ఆగారని చెబుతున్నారు. ఆయన బీఎండబ్లూ కారు డ్యామేజ్ అయినట్టు కనిపిస్తోందని మంగళూరు పోలీస్ కమిషనర్ అనుపమ్ అగర్వాల్ తెలిపారు. ఆయన వంతెన పైనుంచి పక్కనే ఉన్న నదిలోకి దూకేసి ఉండవచ్చనే అనుమానంతో స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్, కోస్ట్ గార్డ్ బృందాలు రంగంలోకి దిగినట్టు చెప్పారు."కులూరు వంతెన వద్ద వ్యాపారవేత్త ముంతాజ్ అలీ కారు కనిపించినట్టు తెల్లవారుజామున మాకు సమాచారం వచ్చింది. ఆయన బ్రిడ్జి నుంచి దూకేసి ఉండవచ్చు. స్థానిక పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని దర్యాప్తు జరుపుతున్నారు" అని అనుపమ్ అగర్వాల్ తెలిపారు. కారు ప్రమాదానికి గురైనట్టు అనుమానిస్తున్నామని అన్నారు. తన తండ్రి కనిపించడం లేదని అలీ కుమార్తె తెల్లవారుజామున పోలీసులకు సమాచారం ఇచ్చిందన్నారు. దర్యాప్తు తరువాత మరిన్ని వివరాలు తెలియజేస్తామని చెప్పారు.

## విషాదం.. శ్రీ రాముడి ప్రదర్శన ఇస్తుండగా హార్ట్ ఎటాక్



**న్యూఢిల్లీ–నవభూమి:** దేశరాజధాని ఢిల్లీ(లోని రామలీలాలో ప్రదర్శన ఇస్తుండగా ఓ వ్యక్తి గుండెపోటుతో మృతి చెందాడు. తూర్పు ఢిల్లీ నివాసి సుశీల్ కౌశిక్ (45) శ్రీరాముడి పాత్రలో నటిస్తుండగా గుండెపోటుకు గురయ్యాడు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డయ్యాయి. రాముడి వేషధారణలో ఉన్న కౌశిక్ ప్రదర్శన ఇస్తుండగా ఛాతిలో నొప్పితో బాధపడ్డాడు. అనంతరం ఒక్కసారిగా కుడి మోకాలిపై కూర్చున్నాడు. తిరిగి లేచి ప్రదర్శన కొనసాగించాలని చూసినా.. అది సాధ్యపడలేదు. ఛాతిపై నొప్పి తీవ్రత పెరగడంతో కంగారు పడుతూ తెరవెనక్కి పరిగెత్తాడు. అక్కడే కుప్పకూలి అపస్మారక స్థితికి చేరుకున్నాడు. తోటి కళాకారులు గుర్తించి ఆనంద్ విహార్‌లోని కైలాష్ దీపక్ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయాడు. ఆయన మృతితో కౌశిక్ కుటుంబంలో తీవ్ర విషాదం నిండింది. మృతదేహాన్ని చూసి కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. ఆయన ప్రాపర్టీ డీలర్‌గా పని చేస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అకస్మాత్తుగా వచ్చే ఈ గుండెపోటుతోక్షణాల్లో ప్రాణాలు గాల్లో కలిసి పోతున్నాయి. హార్ట్ ఎటాక్ రాకముందే గుండె లయల్లో మార్పులు కనిపిస్తాయని.. వాటిని గమనించి అప్రమత్తమైతే ప్రాణాపాయం తప్పుతుందని డాక్టర్లు అంటున్నారు. పరిశోధన ప్రకారం .. ఏడాదికి దాదాపు 45 శాతం మంది ప్రజలు గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారు. కొందరిలో కొన్ని వారాలపాటు గుండె లయల్లో మార్పులు సంభవించినట్లు పరిశోధనలు వెల్లడించాయి. గుండెపోటు రావడానికి సుమారు 4 నుంచి 6 రోజుల ముందు వరకు ఛాతీ నొప్పి, శ్వాస ఆడకపోవడం, అలసట వంటి లక్షణాలను ఎదుర్కొంటున్నారు. 50 శాతం కంటే ఎక్కువ మంది రోగులు గుండెపోటు సంభవించే కనీసం 48 గంటల ముందు ఛాతీ నొప్పి రూపంలో ప్రోడ్రోమల్ లక్షణాలను కలిగి ఉంటున్నారు. మహిళల్లో ఛాతి నొప్పి ఉండకపోవచ్చు. బదులుగా గుండెపోటు సంభవించే రోజుల్లో వికారం, అజీర్ణం, వెన్నునొప్పి వంటి లక్షణాలను అనుభవించవచ్చు. ఈ సంకేతాలను గమనించడం ముఖ్యమని యశోద ఆసుపత్రి వైద్యులు చెప్పారు. "గుండెపోటు సంభవించే ముందు లక్షణాలను గుర్తిస్తే సకాలంలో వైద్య సహాయం అందించవచ్చు. ఇది ప్రమాద తీవ్రతను తగ్గించడానికి ఉపయోగపడుతుంది. గుండె జబ్బులపై ప్రజల్లో అవగాహన కల్పించడం, అప్రమత్తతతో సకాలంలో వైద్యం అందిస్తే గుండెపోటు మరణాలను తగ్గించవచ్చు" అని వివరించారు. పై లక్షణాల్లో ఏవి కనిపించినా.. డాక్టర్ ని సంప్రదించాలని సూచిస్తున్నారు.

## అనవసర ఆరోపణలకు నేనెందుకు రాజీనామా చేయాలి?

**రాయచూరు(బెంగళూరు)–నవభూమి:** ఎస్సీ వర్గీకరణ అమలుకు సంబంధించి రాష్ట్ర మంత్రివర్గంలో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య స్పష్టం చేశారు. రెండు రోజుల జిల్లా పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి సిద్ధరామయ్య శనివారం నగరంలో విలేకరులతో మాట్లాడారు. మూడా (మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ) ఆరోపణలకు సంబంధించి తాను రాజీనామా చేయాల్సిన అవసరమే లేదని సీఎం తేల్చి చెప్పారు. తప్పుడు ఆరోపణలపై రాజీనామా చేయాల్సిన అవసరమేముందని ప్రశ్నించారు. అదే సమయంలో ఆర్.అశోక్ తాను రాజీనామా చేస్తానని ముఖ్యమంత్రి చేయాలని చేసిన సవాలును ప్రస్తావిస్తు ఆయనపై ఇప్పటికే ఎఫ్ఐఆర్ నమోదైందని అవినీతి ఆరోపణలకు సంబందించి ప్రాథమిక ఆధారాలున్నాయని వెల్లడైనందున తొలుత ఆయన తన పదవి నుంచి తప్పుకోవాలన్నారు. అదే సమయంలో జేడీఎస–బీజేపీ నాయకులు ప్రభుత్వంపైన చేస్తున్న దుష్ప్రచారాన్ని ముఖ్యమంత్రి తీవ్రంగా ఖండించారు. ఇచ్చిన హామీలన్నింటిని సమర్థవంతంగా అమలు చేస్తున్న ప్రభుత్వం పై అక్కసుతోనే ప్రతిపక్షాలు తప్పుడు ఆరోపణలు చేస్తున్నాయన్నారు.

# తగ్గేదేలే అంటున్న నాగార్జున.. వెనకుండి నడిపిస్తున్నదెవరు..?





**న్యూఢిల్లీ–నవభూమి:** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మంత్రి కొండా సురేఖ, సినీనటుడు నాగార్జున మధ్య నెలకొన్న వివాదం చర్చకు దారితీసిన విషయం తెలిసిందే. అటు రాజకీయపరంగానూ ప్రకంపనలు సృష్టించింది. ఇక.. సురేఖ వ్యాఖ్యలను ఖండిస్తూ సినీలోకం అంతా ఏకమైంది. ఎక్కడికక్కడ వాళ్లు వీళ్లు అనే తేడా లేకుండా అందరూ ముక్తకంఠంతో తప్పుబట్టారు. ఈ విషయంలో కింగ్ నాగార్జున, ఆయన ఫ్యామిలీ కూడా అంతే సీరియస్‌గా ఉంది. నాగార్జున కూడా ఎక్కడా తగ్గడం లేదు. సురేఖపై ఇంకా ఆయన అదే ఆగ్రహంతో ఉన్నట్లు తెలుస్తోంది. సురేఖ క్షమాపణలు కోరినప్పటికీ.. పీసీసీ చీఫ్ అప్పీల్ చేసినప్పటికీ వాటిని లెక్క చేయడం లేదని సమాచారం. సురేఖ నాగచైతన్య–సమంతల విడాకులపై చేసిన వ్యాఖ్యలను వారి మనోభావాలను దెబ్బతీశాయి. దాంతో ఇప్పటికే నాగార్జున సురేఖ పై క్రిమినల్ కేసు పెట్టడమే కాకుండా పరువునష్టం దావా కూడా వేశారు. అయితే.. నాగార్జున ఇంత కోపం వెనుక 'ఎన్' కన్వెన్షన్ కూల్చివేత కూడా ఉన్నట్లుగా తెలుస్తోంది. అందుకే.. ఆయన ఈ ఇష్యూని ఇంత సీరియస్‌గా తీసుకున్నారని టాక్ నడుస్తోంది. ఏకపక్షంగా వ్యవహరించి తన ఎన్ కన్వెన్షన్ కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చివేసిందన్న కోపం నాగార్జునలో మొదటి నుంచి ఉంది. తాను ఆక్రమించి నిర్మించలేదని చెప్పినప్పటికీ ప్రభుత్వం వినకుండా నేలమట్టం చేసిందని ఆయన వాదన. దాంతో.. ప్రభుత్వంలో ఉన్న మంత్రి ఒక్కసారిగా ఆయన గురించి తీవ్ర వ్యాఖ్యలు చేయడంతో దొరికిందే చాన్స్ అన్నట్లుగా నాగార్జున వ్యవహరిస్తున్నారని ప్రచారం జరుగుతోంది. ఎన్ కన్వెన్షన్ ద్వారా జరిగిన నష్టాన్ని.. సురేఖ వ్యాఖ్యలతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని టార్గెట్ చేయాలనే దృఢ నిశ్చయంతో ఉన్నారట. నాగార్జున ఎవరు చెప్పిన కూడా వినడం లేదని ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే సురేఖ పదే పదే క్షమాపణలు చెప్పినప్పటికీ ఆయన ప్రభుత్వాన్ని వదలకూడదనే నిర్ణయానికి వచ్చారని తెలుస్తోంది. దానికితోడు అమల కూడా కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంక గాంధీతో ఇదే విషయమై చర్చించినట్లు సమాచారం. మరోవైపు.. ఇప్పటికే కొండా సురేఖ మంత్రి పదవికి రాజీనామా చేయాలన్న వాదన కూడా వినిపిస్తోంది. వీటన్నింటి నేపథ్యంలో ఈ గొడవకు చెక్ పెట్టేందుకు అధిష్టానం కూడా సురేఖను రాజీనామా చేయాల్సిందిగా కోరినట్లు ప్రచారం జరుగుతోంది. సురేఖ వ్యాఖ్యలను ఆయుధంగా చేసుకొని రేవంత్ రెడ్డి కక్షసాధింపు చర్య చేపట్టాలని నాగార్జున అనుకుంటున్నప్పటికీ.. దాని వెనుక ఎవరెవరు ఉన్నారనే చర్చ పొలిటికల్ సర్కిల్‌లో నడుస్తోంది.

# అమెరికాలో వచ్చే నెల అధ్యక్ష ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో తీవ్ర ఉత్కంఠత



**న్యూఢిల్లీ– నవభూమి:** నెలకొని ఉంది. అయితే కథ జులైలో జరిగిన పెన్సిల్వేనియా ప్రచార సభలో అమెరికా మాజీ అధ్యక్షుడు ట్రంప్ పై కాల్పులు జరిగిన విషయం అందరికీ తెలిసిందే. అయితే తాజాగా ఆయన ఎక్కడైతే కాల్పులు జరిగాయో అదే ప్రాంతంలో మరొకసారి తన ప్రచార సభ నిర్వహించారు. ఈ విషయాన్ని ఆయన ఎక్స్ ఖాతాలో ప్రకటించినప్పుడు ఎలాన్ మస్క్ ఆ పోస్టుకు మద్దతు తెలపడే కాకుండా తాను కూడా వస్తాను అని సమాధానం ఇచ్చారు. 'సిట్' పర్యవేక్షణాధికారి గురించి తెలుసా? గత జులైలో పెన్సిల్వేనియాలోని బట్లర్లో ట్రంప్ ప్రచార సభ నిర్వహిస్తున్న సమయంలో థామస్ మాథ్యూ క్రూక్స్ అనే వ్యక్తి ఆయనపై విచక్షణ రహితంగా కాల్పులు జరిపాడు. ఈ కాల్పులలో బుల్లెట్ ట్రంప్ కుడి చెవి పైభాగం నుంచి దూసుకు వెళ్ళింది. అమెరికన్ సీక్రెట్ సర్వీస్ సిబ్బంది వెంటనే స్పందించడంతో ట్రంప్ ను కాపాడగలిగారు. చెప్పినట్లుగానే తాజాగా జరిగిన ప్రచార సభలు ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ పాల్గొన్నారు. సభలో గతంలో కాల్పుల సమయంలో మృతి చెందిన వ్యక్తిని గుర్తు చేసుకుని ట్రంప్ తన సంతాపాన్ని తెలియజేశారు.'మా ఉద్యమాన్ని ఆపడం ఎవరి వల్ల కాదు..'అని తనపై కాల్పులు జరిపిన నిందితుడిని ఉద్దేశిస్తూ ప్రసంగాన్ని ప్రారంభించారు. ఒకరికి నలుగురు సీఎంలు ఈ కార్యక్రమానికి పాల్గొనడానికి వచ్చిన అందరూ ట్రంప్ కు మద్దతుగా టోపీలు ధరించారు. ఈసారి జరగబోయే ఎన్నికల్లో ఎలాన్ మస్క్ తన మద్దతును ట్రంప్ అందిస్తున్నట్లుగా ప్రకటించారు. అయితే ఆయన ట్రంప్ నిర్వహిస్తున్న ప్రచార కార్యక్రమాలలో తొలిసారి పాల్గొన్నారు. అంతేకాదు అమెరికాలో ఉన్న ప్రజాస్వామ్యం పరిరక్షింపబడాలి అంటే కచ్చితంగా ఈసారి ట్రంప్ గెలవాలి అని పిలుపునిచ్చారు. అమెరికాలో వచ్చేనెల జరగబోయే ఎన్నికలు ఎంతో ముఖ్యమైనవని.. ఇందులో ట్రంప్ విజయం సాధించకపోతే డెమోక్రట్లు చట్టవ్యతిరేకమైన చర్యలు అమలు చేస్తారంటూ పేర్కొన్నారు. కాలిఫోర్నియాలో ఉన్నట్లుగా అమెరికాలో కూడా ఒకే ఒక పార్టీ రాజ్యమేలుతోంది అని మస్క్ విమర్శించారు.

## 50 శాతం రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేయాలి: రాహుల్



**న్యూఢిల్లీ– నవభూమి:** రాజ్యాంగ పరిరక్షణకు రిజర్వేషన్లపై ఉన్న 50 శాతం పరిమితిని తొలగించాలని కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ అన్నారు. ఇందు కోసం పార్లమెంటులో చట్టాల ఆమోదానికి కాంగ్రెస్ సారథ్యంలోని ఇండియా కూటమి కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. కొల్హాపూర్‌లో జరిగిన 'సంవిధాన్ సమ్మాన్ సమ్మేళన్' కార్యక్రమంలో రాహుల్ మాట్లాడుతూ, దేశంలో కులగణ చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇందువల్ల ప్రతి కులంలో ఎంతమంది జనాభా ఉన్నారనేది తెలియడమే కాకుండా, దేశ ఆర్థిక వ్యవస్థపై వారికి ఏమేరకు నియంత్రణ ఉందనేది తెలుస్తుందని అన్నారు.

"దేశ జనాభాలో 90 శాతం మందికి అవకాశాల తలుపులు మూసేశారు. జనాభాలోని ఒక చిన్నపాటి వర్గమే కీలకమైన విధాన నిర్ణయాలపై ఆధిపత్యం చెలాయిస్తోంది. దేశ జనాభాలో కనీసం 50 శాతం మంది ఓబీసీలు ఉన్నారు. 90 మంది టాప్ ఐఏఎస్ అధికారుల్లో ఈ వర్గం నుంచి కేవలం ముగ్గురే ఉన్నారు. అదేవిధంగా దళితులు, ఆదివాసీలు కలిసి జనాభాలో 23 శాతం ఉన్నారు. కీలక పదవుల్లో వారి ప్రాతినిధ్యం చాలా తక్కువగా ఉంది. దళితులు ముగ్గురు, ఆదివాసీలు ఒకరు ఉన్నారు. ఈ వాస్తవాన్ని మరుగుపరచేందుకే జనగణనను బీజేపీ, ఆర్ఎస్ఎస్ వ్యతిరేకిస్తున్నాయని ఆరోపించారు. ఈ వర్గాలను అణగదొక్కేందుకే దళితులు, వెనుకబడిన తరగతులకు చెందిన చరిత్రను పాఠ్యాంశాలలోంచి కనుమరుగు చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడాన్ని 'డి రిజర్వేషన్'తో రాహుల్ పోల్చారు. ఏళ్ల తరబడి రిజర్వేషన్లను బీజేపీ, ఆర్ఎస్ఎస్ అణగదొక్కుతున్నాయని విమర్శలు గుప్పించారు.

# పాత ప్రసంగాలతో ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చలేరు... మోదీపై ఖర్గే విమర్శలు



**న్యూఢిల్లీ–నవభూమి:** దేశ ఆర్థిక పరిస్థితికి సంబంధించి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆదివారంనాడు తీవ్ర విమర్శలు గుప్పించారు. మోదీ పదే పదే పాత ప్రసంగాలే పునరావృతం చేసినా దేశ ఆర్థిక వ్యవస్థలో బీజేపీ ప్రభుత్వ వైఫల్యాలని కప్పిపుచ్చలేరని అన్నారు. 'మేకిన్ ఇండియా' ఘోరంగా విఫలమైందని తప్పు పట్టారు. ప్రజలపై గృహ రుణాల భారం పెరిగిందని, ధరలు పెరిగాయని, తయారీ రంగం కడగండ్ల పాలైందని అన్నారు."పదే పదే పాతబడిన ప్రసంగాలతో ఆర్థిక వ్యవస్థలో బీజేపీ ప్రభుత్వ వైఫల్యాలను మీరు (ప్రధాని) కప్పిపుచ్చలేరు. 2013-14 నుంచి 1022-23 వరకూ గృహ సంబంధిత ఖర్చులు 241 శాతం పెరిగాయి. గృహ రుణం జీడీపీలో 40 శాతం ఆల్‌టైమ్ రికార్డుకు పెరిగింది. హౌస్‌హోల్డ్ సేవింగ్స్ 50 ఏళ్ల కనిష్ఠ స్థాయికి పడిపోయాయి. భారతీయ కుటుంబాల ఆదాయం కంటే వినియోగం పెరిగింది. గత ఏడాదితో పోల్చుకుంటే హోమ్ కుక్డ్ వెజ్ తాలీ ధర సెప్టెంబర్‌లో 11 శాతం పెరిగింది. ధరలు పెంచేసి అసంఘటిత రంగం దెబ్బతినడానికి బీజేపీనే కారణం. కాంగ్రెస్–యూపీఏ హయాంలో పెరిగిన ఇండియా ఎగుమతుల లాభాలను మీ విధానాలతో విస్మరించారు. దీంతో 10 ఏళ్లలో మేక్ ఇన్ ఇండియా ఘోరంగా విఫలమైంది" అని ఖర్గే సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో విమర్శలు గుప్పించారు.

డైమండ్ వర్కర్ల ఆత్మహత్యలు

సూరత్‌లోని డైమండ్ వర్కర్లు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, వారి వేతనం 30 శాతానికి తగ్గిపోయిందని, ప్రధానమైన డైమెండ్ యూనిట్లు అతికష్టంగా వారంలో నాలుగు రోజులే పని చేస్తున్నాయని ఖర్గే చెప్పారు. గత ఆరు నెలల్లో 60 మందికి పైగా డైమండ్ వర్కర్లు ఆత్మహత్య చేసుకున్నారని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం డిమాండ్‌ను కృత్రిమంగా తగ్గించి ఆ పేరుతో వేతనాలు జాప్యం చేస్తోందని, విపక్ష పాలిత రాష్ట్రాలకు నిధులివ్వవడంలోనూ జాప్యం చోటుచేసుకుంటోందని విమర్శించారు.

## ఆయన వచ్చాక బీజేపీలో నేరస్తులకే చోటు..



**చెన్నై– నవభూమి:** బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా అన్నామలై వచ్చాక నేరస్తులకే ఆ పార్టీలో చోటు లభిస్తోందని, అందుకే తాను ఇకపై ఆ పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నానని ప్రముఖ సీనియర్ సినీ నటుడు ఎస్వీ శేఖర్ ప్రకటించారు. ఆయన చెన్నైలో విలేకరులతో మాట్లాడుతూ... ఇటీవల తన పేరుతో కొన్ని ప్రైవేటు విద్యాసంస్థలకు బాంబు బెదిరింపులు వెళ్తున్నాయని, దీనిపై సమగ్ర విచారణ జరిపి నేరస్తులపై చర్యలు చేపట్టాలని పోలీసులను కోరారు. సనాతన వ్యవహారంలో తమిళనాడు ఉపముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్‌పై ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పరోక్షంగా విమర్శించిన విషయంపై మీడియా అడిగిన ప్రశ్నకు బదులిస్తూ.. సనాతన ధర్మంలో అందరి అభిప్రాయం ఒకటిగా ఉండదని, హిందూ సనాతనంపై పవన్ కల్యాణ్ ఎక్కువ ప్రేమ చూపుతున్నారని, అది ఆయన అభీష్టమన్నారు. సనాతనాన్ని ఎవ్వరూ నాశనం చేయలేరని, నాశనం చేస్తామని ప్రగల్భాలు పలికేవారు అడ్రస్ లేకుండా పోతారన్నారు. కల్తీ నెయ్యితో తయారు చేసిన లడ్డూలను దేవుడికి నైవేద్యంగా పెట్టడం తప్పు అని, అదే విధంగా ప్రసాదాలను తినాల్సిందేనని బలవంతం చేయడం కూడా సరి కాదన్నారు. తాను ఇకపై బీజేపీ దరి చేరబోనని, ఒకవేళ ప్రధానమంత్రి నరేంద్రమోదీ కోరితే అప్పుడు ఆలోచిస్తానని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. రెండు నెలలుగా అన్నామలై ఇక్కడ లేనందున, అలాంటివారెవ్వరూ చేరలేదన్నారు. అన్నామలై మళ్లీ చెన్నై వచ్చాక పాత విధానమే కొనసాగుతుందని విమర్శించారు.

# రైల్వే ట్రాక్‌పై కదలుతున్న కారు.. లోకో పైలట్ ఏం చేశాడంటే..?




**న్యూఢిల్లీ–నవభూమి:** దేశవ్యాప్తంగా ఇటీవల వివిధ ప్రాంతాల్లో రైలు ప్రమాదాలు భారీగా చోటు చేసుకుంటున్నాయి. ఈ ప్రమాదాలు నివారించేందుకు రైల్వే బోర్డు తీవ్రంగా కసరత్తు చేస్తుంది. మరోవైపు రైల్వే ట్రాక్‌లపై గ్యాస్ బండలు, సిమెంట్ దిమ్మలు, ఐరన్ రాడ్లు వేస్తూ.. కొన్ని అసాంఘిక శక్తులు రైలు ప్రమాదాలకు కారణమవుతున్నాయి. దీంతో సిబ్బందిని రైల్వే బోర్డు అప్రమత్తం చేసింది. అలాంటి వేళ ఉత్తరప్రదేశ్‌లోని గొండ– లక్నో రైల్వే సెక్షన్ పరిధిలో రైల్వే ట్రాక్‌పై కారు కదులుతుంది. అదే సమయంలో గోరఖ్‌పూర్ నుంచి లక్నో వెళ్లే ఇంటర్ సిటీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు అదే ట్రాక్‌పైకి వేగంగా దూసుకు వస్తుంది. అయితే ట్రాక్‌పై కారు వెళ్తున్న దృశ్యాన్ని రైలులోని లోకో పైలట్ గమనించాడు. అంతే అత్యవసర బ్రేకులు వేసి ఆ రైలును నిలిపివేశాడు. దీంతో పెను ప్రమాదం తప్పినట్లు అయింది. ఈ ఘటనపై రైల్వే అధికారులకు లోకో పైలట్ సమాచారం అందించాడు. వారు వెంటనే ఘటన స్థలానికి చేరుకున్నారు. కారు రైలు పట్టాలపైకి ఎలా వచ్చిందనే అంశంపై వారు దర్యాప్తు చేపట్టారు. అందులోభాగంగా కారు డ్రైవర్‌ను రైల్వే అధికారులు అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. ఆ క్రమంలో కారు లక్నో నుంచి వస్తోందని, రైల్వే క్రాసింగ్ వద్దకు రాగానే ఇన్‌కమింగ్ ట్రైన్ కోసం గేట్లు మూసివేశారని డ్రైవర్ గమనించారు. గేట్లు మళ్లీ తెరుచుకునే వరకు వేచి ఉండకుండా ఉండటానికి, డ్రైవర్ ట్రాక్‌లను దాటాలనే ఉద్దేశ్యంతో కారును వేగంగా నడుపుతూ.. ముందుకు వెళ్లినట్లు రైల్వే అధికారుల దర్యాప్తుతో డ్రైవర్ వెల్లడించారు. ఈ నేపథ్యంలో కారు డ్రైవర్ అజయ్ సింగ్‌పై రైల్వే అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దీని వెనుక ఏమైనా కుట్ర దాగి ఉందా? అనే కోణంలో రైల్వే అధికారులు దర్యాప్తు చేపట్టారు. మరోవైపు ఈ ఘటన చోటు చేసుకున్న నేపథ్యంలో ఈ ట్రాక్‌పై నడిచే అన్ని రైళ్లను కొద్ది సేపు నిలిపి వేశారు. అనంతరం కారును భారీ క్రేన్ల సహాయంతో రైల్వే ట్రాక్‌పై నుంచి తొలగించారు. ఆ తర్వాత సదరు ట్రాక్‌పై రైల్వే సర్వీసులను పునరుద్ధరించారు. ఇప్పటికే ఉత్తరప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాల్లో పలు రైలు ప్రమాదాలు చోటు చేసుకున్న సంగతి తెలిసిందే.

## జైళ్లో ఖైదీలకు మటన్ బిర్యానీ, బసంతీ పులావ్



**న్యూఢిల్లీ–నవభూమి:** పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ కీలక నిర్ణయం తీసుకున్నారు. జైలులో ఉన్న ఖైదీలకు సర్కార్ దసరా సందర్భంగా శుభవార్త చెప్పారు. కుటుంబానికి దూరమైన దాదాపు 28 వేల మంది ఖైదీలకు ఈ దసరాకు పసందైన వంటకాలతో భోజనం అందించనున్నట్లు తెలిపారు.

ఇందులో భాగంగానే చికెన్, మటన్, చేపలు సహా అన్ని రకాల వెజ్, నాన్ వెజ్ వంటకాలను లంచ్, డిన్నర్ మెనూలో చేర్చనున్నట్లు వెల్లడించారు. ఖైదీల్లో సత్ప్రవర్తన తీసుకువచ్చేందుకు దుర్గా పూజల వేళ ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
8 | హైదరాబాద్ | సోమవారం | 07 | అక్టోబర్ | 2024





## చైతన్యలో ఆ లక్షణాలున్నాయా శోభిత?

కాబోయే వాడు విషయంలో అమ్మాయిలంతా కొన్ని క్వాలిటీలు కోరుకుంటారు. జీవిత భాగస్వామి ఇలా ఉంటే? బాగుంటుందనే ఐడియాతో సరైన భాగస్వామి కోసం వెతుకుతుంటారు. అలాంటి వారు తారస పడినప్పుడు? నో చెప్పకుండా ముందుకెళ్తుంటారు. మరి నాగచైతన్యను పెళ్లి చేసుకుంటోన్న తెలుగు నటి శోభిత దూళిపాళ అబ్బాయి విషయంలో ఎలాంటి లక్షణాలు కోరుకుంది? అంటే ఆమె మాటల్లోనే... ఎంత ఎత్తుకు ఎదిగినా ఒదిగి ఉండాలి. ఇతరుల పట్ల, దయ, కరుణ ఉండాలి. ఈ జీవితం చాలా చిన్నది అనే విషయాన్ని గుర్తించి ప్రతీ క్షణాన్ని ఆస్వాదించే లక్షణాలున్న అబ్బాయిని పెళ్లి చేసుకోవాలనుకున్నా. చైతన్య విషయానికి వస్తే తను చాలా మర్యాదస్తుడు. ఎంతో హుందాగా ప్రవర్తిస్తాడు. ఎప్పుడూ ప్రశాంతంగా, కూల్ గా ఉంటాడు. అతనిలో ఈ క్వాలిటీస్ బాగా నచ్చుతాయి అన్నారు. అక్కినేని వారసుడు నాగచైతన్య-నటి శోభిత ధూళిపాళ ప్రేమ వివాహం చేసుకుంటోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ఎంగేజ్ మెంట్ తంతు కూడా ముగిసింది. పెళ్లికి మంచి ముహూర్తం వెతికే పనిలో రెండు కుటుంబాలున్నాయి. ఇప్పుడా తేది ఎప్పుడొస్తుందా? అని అభిమానులంతా ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో నాగచైతన్య-శోభిత విశేషాలు నెటి జనుల్ని ఆకట్టుకుంటున్నాయి. ప్రొఫెషనల్ గా ఇద్దరు బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. శోభిత బాలీవుడ్, హాలీవుడ్ లో సైతం నటించింది. తెనాలికి చెందిన శోభిత వైజాగ్‌లో చదువుకుంది. సినిమాలంటే ఆసక్తితో మోడలింగ్ రంగంలోకి ఎంట్రీ ఇచ్చింది.





దీపికా పదుకుణె

## 1000 కోట్ల హీరోయిన్.. అస్సలు తగ్గట్లే..

బాలీవుడ్ నెంబర్ వన్ హీరోయిన్ దీపికా పదుకునే రీసెంట్ గా పండంటి ఆడపిల్లకి జన్మనిచ్చింది. ప్రస్తుతం ఆమె కూతురు ఆలనా పాలనా చూసుకోవడంలో బిజీగా ఉంది. ఇప్పట్లో ఆమె సినిమాలకి టైం కేటాయించే అవకాశం లేదు. మరో ఏడాది వరకు కంప్లీట్ గా విశ్రాంతి తీసుకోబోతోంది. తరువాత మరల పెండింగ్ ప్రాజెక్ట్స్ పైన దృష్టి పెట్టనుంది. వీటిలో మేజర్ మూవీగా 'కల్కి పార్ట్ 2' ఉంది. ఈ సినిమా షూటింగ్ వచ్చే ఏడాది ఆఖరులో మొదలయ్యే అవకాశాలు ఉన్నాయని ఇండస్ట్రీ వర్గాలలో వినిపిస్తోంది. - స్టార్ హీరోయిన్ ట్రిపుల్ రోల్ 'కల్కి 2898ఏడీ' దీపికా పదుకునే ఫస్ట్ తెలుగు మూవీ కావడం విశేషం. ఈ సినిమాలో ఆమె కల్కికి జన్మనివ్వబోయే సుమతి పాత్రలో నటించింది. ఆమె నటనకి విమర్శకుల ప్రశంసలు లభించాయి. వరల్డ్ వైడ్ గా ఈ మూవీ 1150 కోట్లకి పైగా కలెక్షన్స్ అందుకుంది. ఇదిలా ఉంటే ఈ ఏడాది దీపికా పదుకునే ఫైటర్, కల్కి 2898ఏడీ సినిమాలతో ప్రేక్షకుల ముందుకొచ్చింది. డిసెంబర్ లో ఆమె నటించిన సింగం అగైన్ చిత్రం రిలీజ్ కానుంది. ఈ సినిమాలో అజయ్ దేవగన్, రణవీర్ సింగ్, దీపికా పదుకునే మెయిన్ లీడ్ గా చేశారు. వర్మ ఈ సింగం అగైన్ సినిమాతో దీపికా పదుకునే రేర్ ఫీట్ అందుకోబోతోంది. ఈ ఏడాది ఈ మూడు సినిమాలతో ఇండియన్ లో 1000 కోట్ల కలెక్షన్స్ వసూళ్లు చేసిన చిత్రాలలో నటించిన కథానాయికగా మారబోతోంది. గత ఏడాది పఠాన్, జవాన్ సినిమాలతో 1000 కోట్ల క్లబ్ లో దీపికా ఇప్పటికే ఒకసారి చేరింది. మరల ఈ ఏడాది రిలీజ్ అయిన హృతిక్ రోషన్ ఫైటర్ మూవీ 205 కోట్ల కలెక్షన్స్ ని ఇండియాలో అందుకుంది. అయితే ఈ సినిమా కమర్షియల్ డిజాస్టర్ గా నిలిచింది.యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ కల్కి 2898ఏడీ మూవీ 650 కోట్ల కలెక్షన్స్ ని ఇండియాలో వసూళ్లు చేసింది. ఈ రెండు సినిమాలు మొత్తం కలెక్షన్స్ 805 కోట్లుగా ఉన్నాయి. డిసెంబర్ లో రిలీజ్ కానున్న సింగం అగైన్ మూవీ ఇండియాలో కనీసం 300o కోట్లకి పైగా కలెక్ట్ చేస్తుందని ట్రేడ్ పండితులు అంచనా వేస్తున్నారు. ఈ లెక్కన చూసుకుంటే ఇండియన్ లో 1000 కోట్లు కలెక్షన్స్ లో రెండో సారి భాగమైన హీరోయిన్ గా దీపికా పదుకునే నిలుస్తుంది. ఇప్పటి వరకు ఇలా రెండు సార్లు 1000 కోట్లకి వసూళ్లు అందుకున్న హీరోయిన్స్ ఇండియాలో ఎవరు లేరు. అందుకే దీపికా పదుకునేకి 2023, 2024 సంవత్సరాలు చాలా స్పెషల్ అని చెప్పొచ్చు. మరల కల్కి పార్ట్ 2 మూవీ 2026 లేదా 2027లో రిలీజ్ అయ్యే అవకాశం ఉంది. కల్కితో మరోసారి దీపికా పదుకునే 1000 కోట్ల కలెక్షన్స్ హీరోయిన్ గా మారే అవకాశం ఉంటుందని ట్రేడ్ పండితులు చెబుతున్నారు.

## బ్యాక్ టు బ్యాక్ ట్రీట్స్.. సూర్య టీం కంగువ ప్రమోషనల్ స్ట్రాటజీ అదిరింది..!



కోలీవుడ్ స్టార్ హీరో సూర్య కాంపౌండ్ నుంచి వరుస సినిమాలు వస్తున్నాయని తెలిసిందే. వీటిలో ఒకటి పీరియాడిక్ యాక్షన్ డ్రామా నేపథ్యంలో వస్తున్న కంగువ సూర్య 42వ ప్రాజెక్ట్‌గా తెరకెక్కుతున్న ఈ మూవీకి శివ దర్శకత్వం వహిస్తున్నాడు. బాలీవుడ్ భామ దిశాపటానీ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోండగా.. బాబీ డియోల్ ఉధిరన్ పాత్రలో నటిస్తున్నాడు. కాగా విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో బ్యాక్ టు బ్యాక్ ప్రమోషనల్ స్ట్రాటజీతో ముందుకెళ్తోంది సూర్య టీం. తాజా సమాచారం ప్రకారం ఈ వారం కంగువ సెకండ్ సింగిల్ రాబోతుంది. ఆడియో లాంచ్ ఈవెంట్ అక్టోబర్ 20న నిర్వహించనున్నారట. అంతేకాదు అక్టోబర్ చివరలో వరల్డ్ వైడ్ ప్రోమోను లాంచ్ చేయనుండగా.. నవంబర్ తొలి వారంలో ట్రైలర్‌ను లాంచ్ చేయనున్నారని ఇన్‌సైడ్ టాక్. ఈ మూవీని స్టూడియో గ్రీన్-యూవీ క్రియేషన్స్ సంయుక్తంగా తెరకెక్కిస్తుండగా.. రాక్ స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. కంగువను నైజాం ఏరియాలో పాపులర్ టాలీవుడ్ ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ విడుదల చేయనుంది.కంగువ రెండు పార్టులుగా వస్తుండగా.. పార్టు 1 నవంబర్ 14న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ముందుగా అక్టోబర్ 10న రావాల్సిన ఈ చిత్రాన్ని వెట్టైయాన్‌తో పోటీ ఉండొద్దని భావించిన మేకర్స్ కొత్త విడుదల తేదీని నిర్ణయించారని తెలిసిందే.

## 'మిరపకాయ్' బ్యూటీ ఎలా మారిందో చూడండి



టాలీవుడ్‌లో హీరోయిన్‌గా రానాతో కలిసి లీడర్ సినిమాతో 2010లో పరిచయం అయిన ముద్దుగుమ్మ రిచా గంగోపాధ్యాయ. ఈ అమ్మడు కెరీర్ ఆరంభంలోనే వరుసగా సినిమా ఆఫర్లు సొంతం చేసుకుంది. రవితేజతో ఈమె కలిసి నటించిన మిరపకాయ్ సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకోవడం ద్వారా వరుసగా ఆఫర్లు వచ్చాయి. అయితే ఈమె మాత్రం చాలా అరుదుగా సినిమాలు చేస్తూ వచ్చింది. ప్రభాస్‌తో ఈమె కలిసి నటించిన మిర్చి సినిమా సైతం భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. అయితే రిచా గంగోపాధ్యాయ వరుసగా ఆఫర్లు వస్తున్న సమయంలోనే చదువు కోసం విదేశాలకు వెళ్తున్నట్లుగా ప్రకటించింది. విదేశాల్లో ఉన్నత చదువులు చదివిన తర్వాత తిరిగి ఇండియాకు వచ్చి సినిమాల్లో నటిస్తుందని అంతా భావించారు. కానీ రిచా గంగోపాధ్యాయ తిరిగి రాలేదు. అక్కడే పెళ్లి చేసుకుని గృహిణిగా స్థిరపడింది. అక్కడే ప్రస్తుతం ఫ్యామిలీతో జీవితాన్ని చాలా సంతోషంగా గడుపుతున్నట్లుగా ఆమె సోషల్ మీడియా ద్వారా షేర్ చేసిన ఫోటోలను, వీడియోలను చూస్తే అర్థం అవుతుంది. సినిమాల్లో నటించే సమయంలో చాలా సన్నగా నాజూకుగా కనిపించిన రిచా గంగోపాధ్యాయ ఇప్పుడు మాత్రం చాలా లావు గా కనిపిస్తోంది. పెళ్లి పిల్లల కారణంగా ఆమె లుక్ పూర్తిగా మారిందని అభిమానులు సోషల్ మీడియాలో మాట్లాడుకుంటున్నారు. ఇన్‌స్టాగ్రామ్ లో దాదాపు 80 వేల మంది ఫాలోవర్స్ ఉన్న ఈ అమ్మడు రెగ్యులర్ గా తన ఫ్యామిలీ ఫోటోలను షేర్ చేయడం మనం చూస్తూ ఉంటాం. తాజాగా మరోసారి తన అందమైన ఫ్యామిలీ ఫోటోలను షేర్ చేయడం ద్వారా వార్తల్లో నిలిచింది. అంతే కాకుండా రిచా లుక్ గురించి సైతం చర్చ మొదలు అయింది. ఇంత బరువు పెరిగారు ఏంటి అంటూ కొందరు కామెంట్స్ చేస్తే, మీరు బరువు పెరిగినా అందంగా ఉన్నారని కామెంట్స్ చేస్తున్నారు. మీ క్యూట్ ఫోటోలను చూస్తూ ఉంటే మళ్లీ మీరు ఎప్పుడు సినిమాల్లో నటిస్తారా అంటూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నామని కామెంట్స్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో ప్రస్తుతం రిచా గంగోపాధ్యాయ ఫోటోలు వైరల్ అవుతున్నాయి. ముందు ముందు సెకండ్ ఇన్నింగ్స్ కి ఈమె ప్లాన్ చేస్తున్నట్లుగా ఆ మధ్య వార్తలు వచ్చాయి. కానీ తాజా సమాచారం ప్రకారం, ఆమె లుక్ ను చూస్తూ ఉంటే మాత్రం కచ్చితంగా రిచా గంగోపాధ్యాయ రీ ఎంట్రీ ఇచ్చేందుకు ఆసక్తిగా లేదేమో అనిపిస్తుంది. ఒక వేళ ఆమె రీ ఎంట్రీ ఇస్తే మాత్రం అద్భుతం అన్నట్లుగా కామెంట్స్ వస్తున్నాయి. సోషల్ మీడియాలో ఆమెకు సంబంధించిన పాత వీడియోలు, ఫోటోలు షేర్ చేస్తూ తిరిగి ఇలాంటి రిచా మాకు కావాలి అంటున్నారు. రిచా తో పాటు ఎంట్రీ ఇచ్చిన చాలా మంది హీరోయిన్స్ ఇంకా సినిమాలు చేస్తున్నారు. కనుక ఈమె చేస్తే బాగుండు అనేది కొందరు ఫ్యాన్స్ అభిప్రాయం.

## ప్రభాస్ సినిమాలో విలన్‌గా చేస్తా : గోపిచంద్



పాన్ ఇండియా నటుడు ప్రభాస్, నటుడు గోపిచంద్‌ల ఫ్రెండ్‌షిప్ గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. వర్షం సినిమా టైంలో మొదలైన వీరిద్దరి స్నేహం ఇప్పుడు ఇంకా బలంగా మారింది. అప్పుడప్పుడు గోపిచంద్ సినిమాలకు వచ్చి తనను సపోర్ట్ చేస్తుంటాడు ప్రభాస్. అయితే వర్షం తర్వాత ఈ ఇద్దరి కాంబినేషనల్‌లో మళ్లీ సినిమా రాలేదు. ఈ ప్రభాస్, గోపిచంద్‌ల కాంబోలో సినిమా వస్తే చూద్దామని అటు రెబల్ అభిమానులతో పాటు ఇటు గోపిచంద్ ఫ్యాన్స్ కూడా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే ఈ విషయంపై తాజాగా స్పందించాడు గోపిచంద్.గోపిచంద్ కథానాయకుడిగా వస్తున్న తాజా చిత్రం విశ్వం. ఈ సినిమాకు శ్రీను వైట్ల దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రం అక్టోబర్ 11న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా గోపిచంద్ మళ్లీ విలన్‌గా నటిస్తారా అని రిపోర్టర్ అడుగగా.. విలన్ రోల్ చేయాలని లేదు. కానీ ప్రభాస్ సినిమాలో అయితే విలన్ రోల్ అయితే తప్పకుండా చేస్తాను అంటూ గోపిచంద్ చెప్పుకొచ్చాడు. దీంతో వీరిద్దరి కాంబో ఎప్పుడు వస్తుందా అని వెయిట్ చేస్తున్నామని అభిమానులు కామెంట్లు పెడుతున్నారు.

## చెలరేగిన భారత బౌలర్లు.. స్వల్ప స్కోర్‌కే పరిమితమైన పాకిస్థాన్



**న్యూఢిల్లీ-నవభూమి:** మహిళల టీ20 వరల్డ్ కప్ రెండో మ్యాచ్‌లో భారత బౌలర్లు చెలరేగారు. చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌ను తక్కువ స్కోర్‌కే కట్టడి చేశారు. రేణుకా సింగ్ తొలి ఓవర్లోనే వికెట్ తీసి దాయాదిని ఒత్తిడిలో పడేసింది. ఆతర్వాత అరుంధతీ రెడ్డి(3/19), శ్రేయాంక పాటిల్(2/12)లు చెలరేగి పాక్ బ్యాటర్లకు కళ్లెం వేశారు. పవర్ ప్లేలోనే మూడు వికెట్లు కోల్పోయిన పాక్ ఓ దశలో 80 కొట్టడమే కష్టం అనిపించింది. అయితే.. మాజీ కెప్టెన్ నిదా దార్(28), సైయద అరూబ్ షా(14 నాటౌట్)ల అద్భుత పోరాటంతో 100 పరుగులతో గౌరవ ప్రదమైన స్కోర్ చేయగలిగింది. స్వల్ప లక్ష్యాన్ని తక్కువ ఓవర్లలో ఛేదించి రన్ రేటు మెరుగుపరుచుకోవాలని టీమిండియా భావిస్తోంది.

టాస్ గెలిచి బ్యాటింగ్ తీసుకున్న పాక్‌కు మొదటి ఓవర్లోనే రేణుకా సింగ్ షాక్ ఇచ్చింది. ఓపెనర్ గుల్ ఫిరోజ్ (0)ను బౌల్డ్ చేసి ప్రత్యర్థిని వణికించింది. ఆ తర్వాత అరుంధతీ రెడ్డి(3/19), దీప్తి శర్మ కూడా వికెట్ల వేట కొనసాగించడంతో పవర్ ప్లేలోనే పాక్ టాపార్డర్ కుప్పకూలింది. 33 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయింది. ఓవైపు వికెట్లు పడుతున్నా మునీబా(17) ధాటిగా ఆడే ప్రయత్నం చేసింది. కానీ.. శ్రేయాంక పాటిల్ తన మొదటి ఓవర్లోనే డేంజరస్ మునీబాను బోల్తా కొట్టించి పాక్‌ను మరింత కష్టాల్లోకి నెట్టింది.


## తొలి ఓవర్లోనే వికెట్.. కుప్పకూలిన పాక్ టాపార్డర్.. 10 ఓవర్లకు స్కోర్..?



**న్యూఢిల్లీ-నవభూమి:** మహిళల టీ20 వరల్డ్ కప్ రెండో మ్యాచ్‌లో భారత బౌలర్లు పంజా విసురుతున్నారు. చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్ బ్యాటర్లను వణికిస్తున్నారు. తొలి ఓవర్లోనే పేసర్ రేణుకా సింగ్ ఓపెనర్ గుల్ ఫిరోజ్ (0)ను బౌల్డ్ చేసింది. ఆ తర్వాత అరుంధతీ రెడ్డి, దీప్తి శర్మ కూడా వికెట్ల వేట కొనసాగించడంతో పవర్ ప్లేలోనే పాక్ టాపార్డర్ కుప్పకూలింది. 33 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయిన పాక్‌ను మిడిలార్డర్ ఆదుకునే ప్రత్నం చేసింది. కానీ, శ్రేయాంక పాటిల్ తన మొదటి ఓవర్లోనే డేంజరస్ మునీబా అలీ(17)ని బోల్తా కొట్టించి పాక్‌ను మరింత కష్టాల్లోకి నెట్టింది. ప్రస్తుతం మాజీ కెప్టెన్ నిదా దార్(6), అలియా రియాజ్(0)లు ఆడుతున్నారు. 10 ఓవర్లకు స్కోర్.. 41/4.



## పంత్ బుర్ర అమోఘం.. అతడి వల్లే వరల్డ్ కప్ గెలిచాం



**న్యూఢిల్లీ-నవభూమి:** వెస్టిండీస్ గడ్డ మీద టీ20 వరల్డ్ కప్ ట్రోఫీ అందుకున్న క్షణం భారత క్రీడా చరిత్రలో చిరస్మరణీయం. పదిహేడేండ్ల పొట్టి ట్రోఫీ నిరీక్షణకు తెరపడిన రోజును అభిమానులు మర్చిపోలేరు. బార్బడోస్‌లో దక్షిణాఫ్రికాతో జరిగిన ఫైనల్లో ఓటమి అంచున నిలిచిన టీమిండియా అనూహ్యంగా విజయం సాధించింది. అయితే.. వరల్డ్ కప్ ట్రోఫీ సాధించడంలో వికెట్ కీపర్ రిషభ్ పంత్ పాత్ర ఎంతో ఉందని కెప్టెన్ రోహిత్ శర్మ తాజాగా వెల్లడించాడు. ఇంతకు అతడు ఏం చెప్పాడంటే.. వరల్డ్ కప్ ఆసాంతం దుమ్మురేపిన భారత జట్టు ఫైనల్లో తడబడింది. బార్బడోస్‌లో టీమిండియా నిర్దేశించిన 177 పరుగుల ఛేదనలో హెన్రిచ్ క్లాసెన్ విధ్వంసక బ్యాటింగ్‌తో భయపెట్టాడు. అక్షర్ పటేల్ వేసిన ఓవర్లో సిక్సర్ల మోతతో జట్టును గెలుపు వాకిట నిలిపాడు. ఆ దశలో పంత్ తన బుర్రకు పదును పెట్టి మ్యాచ్‌ను మలుపు తిప్పాడు అని రోహిత్ చెప్పాడు. 'ది గ్రేట్ ఇండియన్ కపిల్ శర్మ షో'లో పాల్గొన్న భారత కెప్టెన్ జూన్ 30 బార్బడోస్‌లో పంత్ ఏం చేశాడో వివరించాడిలా..'ఫైనల్లో ఒక దశలో దక్షిణాఫ్రికా విజయానికి 4 ఓవర్లలో 26 పరుగులు కావాలి. సరిగ్గా అప్పుడే పంత్ తెలివిగా ఆలోచించి ఫిజియోను పిలిపించాడు. అతడితో మోకాలి ప్యాడ్స్ వేయించుకున్నాడు. ఆతర్వాత దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్ నెమ్మదించింది. పంత్ తీసుకున్న ఆ బ్రేక్ కారణంగా అప్పటికే జోరుమీదున్న క్లాసెన్, మిల్లర్‌ల ఫోకస్ తగ్గింది. ఆ క్షణం మ్యాచ్‌ను మలుపు తిప్పింది.

Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**